09-05Pg1exHMNWJQEBPRCKLT.qxd:09-05Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 5:54 AM Page 1





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

9-5-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 98 పేజీలు: 16 వెల: 6.50







9-5Pg3exHMNWJQE.qxdo/p:9-5Pg3exHMNWJQE.qxd 1/1/02 7:30 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

9-5-2026 శనివారం సంపుటి: 32 సంచిక: 98 పేజీలు: 16 వెల: 6.50



హాంటా వైరస్.. చాలా సీరియస్!
కట్టుబాట్లను కాదని అక్కా తమ్ముళ్ల వివాహం
12లో


# అదే సస్పెన్స్!



## ఇంకా 2సీట్ల దూరంలోనే..

- అర్ధరాత్రి దాటేదాకా కొనసాగిన హైడ్రామా • విజయ్ ప్రమాణ స్వీకారానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సాయంత్రం సమాచారం
- అంతలోనే ఇవ్వలేదంటూ వార్తలు • మెజారిటీ మార్కుకు సంఖ్య చేరలేదని వెల్లడి • ప్రమాణ స్వీకార కార్యక్రమం లేదని అర్ధరాత్రి ప్రకటన
- తాము మద్దతు ఇవ్వడంలేదన్న ఐయుఎంఎల్ • డిప్యూటీ సిఎం పదవి కావాలన్న విసికె
- గంటగంటకు మారిన రాజకీయంతో ఎడతెగని ఉత్కంఠ



శుక్రవారం సాయంత్రం చెన్నైలోని లోక్‌భవన్‌లో గవర్నర్ అర్లేకర్‌తో భేటీ అయిన టివికె చీఫ్ విజయ్, ఎమ్మెల్యేలు

**చెన్నై, మే 8:** తమిళనాట రాజకీయాలు గంటగంటకు మారిపోతున్నాయి. విజయ్‌కు మద్దతిస్తామని ప్రకటించిన చిన్నపార్టీలు ఇపుడు ముఖం చాటేస్తున్నాయి. మూడు పర్యాయాలు గవర్నర్‌ను కలిసిన విజయ్ తనకు మెజార్టీ ఉందని లేఖలు ఇచ్చినప్పటికీ గవర్నర్ సంతృప్తి ప్రకటించలేదు. మరో ఇద్దరు తక్కువగా ఉన్నారని, 118 మార్కు వచ్చిన తర్వాత మాత్రమే ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానిస్తామని లోక్‌భవన్ కార్యాలయం స్పష్టంచేయడంతో విజయ్ ప్రమాణస్వీకారం శనివారం దాదాపుగా లేనట్లేనని తెలిపోయింది. ముందుగా సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతిస్తామని ప్రకటిం చాయి. విజయ్‌నేరుగా ఆ పార్టీల కార్యాలయాలకు వెళ్లి వారిని కలిసారు. తాము బయటినుంచి మద్దతిస్తామని మతశక్తులు రంగప్రవేశం చేయనీయకుండా ఉండేందుకే టివికెకు మద్దతిస్తామని ఈ రెండుపార్టీలుప్రకటించాయి. అయితే తాము డిఎంకె కూటమిలోనే ఉంటామని చెప్పిన వామపక్షాలు టివికెకు బయటినుంచి మద్దతిస్తామని స్పష్టంచేసాయి. అలాగే మరో రెండుస్థానాలున్న విసికె కూడా మద్దతిస్తున్నట్లు ముందుప్రకటించి తర్వాత ముఖం చాటేసింది. అదేవిధంగా రెండుస్థానాలు గెలిచిన ఐయుఎంఎల్ కూడా తాము టివికెకు మద్దతివ్వడం లేదని ప్రకటించడంతో తమిళనాడు రాజకీయ స్వరూపం ఒక్కసారిగా మారిపోయింది. విసికె, ఐయుఎంఎల్‌పార్టీలు తమ >>2

# ఇక పాలన సరళం

## విధానాల్లో సాంకేతికతతో పాటు మానవీయ దృక్పథం అవసరమే

## డిసెంబరు నాటికి అన్ని ప్రభుత్వ సేవలు వాట్సప్‌లోనే

## 'తల్లికి వందనం' కింద 10వేల కోట్ల భారీ సాయం

## ఇక ప్రతి శుక్రవారం గ్రీవెన్స్‌డే

## కలెక్టర్ల రెండోరోజు సదస్సులో సిఎం చంద్రబాబు




శుక్రవారం కలెక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు. చిత్రంలో సిఎస్ సాయి ప్రసాద్, డిజిపి హరీష్ గుప్తా, మంత్రులు లోకేష్, అనగాని

**విజయవాడ,మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాలనలో సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించడంతో పాటు మానవ ప్రమేయం కుడా నిబద్ధతతో కొనసాగాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.డిసెంబరు నాటికి అన్ని ప్రభుత్వ సేవల్ని వాట్సప్‌లో అందించాలని చంద్రబాబు కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఉంటే ఎంత సమయం వృథా అవుతుందో ఆలోచించి నిబంధనలు, ప్రొసీజర్స్ సులభతరం చేయాలని సూచించారు. రెండో రోజు కలెక్టర్ల సద స్సులో అవేర్, వాట్సప్ గవర్నెన్స్, మనమిత్ర ద్వారా పౌరసేవలు వంటి 8 విభాగాలపై ముఖ్య మంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. డీప్ టెక్, సూపర్ సిక్స్, సంక్షేమంపై చంద్రబాబు సమీక్ష జరుపుతున్నారు. రెవెన్యూ, ఆదాయార్జన, విద్య, నైపుణ్యాభివృద్ధిపై చర్చించారు. కలెక్టర్ల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ు. అను కున్న పనులు సకాలంలో జరగాల్సిందేనని సీఎం సూచించారు. తమ ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధిని సీఎంకు కలెక్టర్లు వివరించారు. ఆయ అంశాలపై సీఎం సమీక్షించారు. అవేర్ సహా వాట్సప్ గవర్నెన్స్ వినియోగంపై కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందిస్తూ ఆన్ లైన్ సేవలను పూర్తిగా అందుబాటులోకి తెస్తే సమయం వృథా కాదు అన్నారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ జరిగితే పాలన సులభతరం అవుతుందన్నారు. వాట్సప్ గవర్నెన్స్ మనమిత్ర ద్వారా పౌరసేవలపై ప్రజలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. అవేర్ 2.0 నుంచి వచ్చే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకుంటూ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. పరిపాలనలో భాగంగా వేర్వే రు వెబ్ సైట్లు, డ్యాష్ బోర్డులు కాకుండా >>2

# సత్యసాయిబాబాకు మాటిచ్చా!

## సత్యసాయి స్కీముల మెయింటెనెన్స్‌కు నిధులు ఇవ్వాల్సిందే

## సీనియర్ ఐఎఎస్ అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

## జిల్లా కలెక్టర్ ఆనంద్ లేవనెత్తిన సమస్యపై స్పందించిన సిఎం

5లో



## పుదుచ్చేరి పీఠంపై మళ్లీ రంగస్వామి

ఎన్‌డిఎ శాసనసభాపక్ష నేతగా ఎన్నిక 12



# బెంగాల్ సిఎంగా సువేందు

## నేడు కోల్‌కతాలో ప్రమాణం

హాజరు కానున్న ప్రధాని, కేంద్రమంత్రులు

**కోల్‌కతా, మే 8:** అన్ని ఊహాగానాలకు తెరదించుతూ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా సువేందు అధికారిని భారతీయ జనతా పార్టీ ఎంపిక చేసింది. శుక్రవారం కోల్‌కతాలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన బిజెపి శాసనసభా పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో పశ్చిమబెంగాల్ బిజెపి శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. 'కాబోయే సిఎం'గా సువేందును అభివర్ణించారు. సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, >>2

# ఖరీఫ్ రైతుకు సర్కార్ అండ

## సమృద్ధిగా విత్తనాలు, ఎరువులు, సాగునీరు

## 15 నుంచే దశలవారీగా సాగునీటి విడుదల: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ, మే 8, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఖరీఫ్-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు వ్యవసాయశాఖ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు సమయానికి అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. 2026-27 సంవత్సరానికి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా రూ.294 కోట్ల బడ్జెట్‌తో 7.46 లక్షల క్వింటాళ్ల విత్తనాలను రైతులకు రాయితీపై సరఫరా చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఖరీఫ్-2026 సీజన్‌కు అవసరమైన 93 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువు విత్తనాలను గత సంవత్సరాల మాదిరిగానే 50 శాతం రాయితీపై సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే 30 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను సేకరించి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. మిగిలిన అవసరాల కోసం టీజీఎస్ డీసీ, హెచ్‌ఐఎల్, ఎన్ఎస్ సీ, ఆంగ్రూ సంస్థల ద్వారా అదనపు విత్తనాల సేకరణ చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది 2.20 లక్షల క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను 40 శాతం రాయితీపై పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేరుశనగ విత్తనాల సేకరణకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా మే 20 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే 1.62 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలను మే 15 నుంచి రాయితీపై రైతులకు అందజేయనున్నట్లు వెల్లడించారు. చిరుధాన్యాలు, అపరాలు తదితర ఇతర విత్తనాలను జూన్ 15 నుంచి రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఏపీ సీడ్స్ ద్వారా సరఫరా చేసే ప్రతి విత్తనాన్ని సంబంధిత ప్రయోగశాలల్లో నాణ్యతా పరీక్షలు నిర్వహించిన తరువాత మాత్రమే రైతు సేవా కేంద్రాలకు పంపిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలే అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2025-26 సం వత్సరం నుంచి గ్రామీణ విత్తనోత్పత్తి పథకానికి ప్రత్యామ్నాయంగా కొత్త విత్తన రకాల పెంపొం దించడానికి తోడ్పాటు అనే సవరించిన సమగ్ర పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథ కం ద్వారా ఇప్పటివరకు 1,03,901 క్వింటాళ్ల విత్తనోత్పత్తి జరిగిందని, 202627 సంవత్స రానికి 1,20,678 క్వింటాళ్ల విత్తనోత్పత్తి లక్ష్యం గా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. గత ప్రభుత్వం 2019-20 నుంచి 2023-24 వరకు రాయితీ విత్తనాలు సరఫరా చేసిన సంస్థలకు రూ.476.94కోట్ల బకాయిలు ఉంచిందని మంత్రి విమర్శించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధిం చిన పూర్తి చెల్లింపులు ఇప్పటికే విడుదల >>2

# ఇ ఫైళ్ల క్లియరెన్స్‌లో అచ్చెన్నాయుడు భేష్



మంత్రిని ప్రశంసించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ మే 8, ప్రభాతవార్తప్రతినిధి:** ఇఫైళ్ల క్లియరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసా ధారణ వేగం ప్రదర్శిస్తూ పరిపాలనలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యం తో ఆయన తీసుకుంటున్న చర్యలు ప్రభు త్వ యంత్రాంగంలో చురుకుదనాన్ని పెం చుతున్నాయి. గతంలో ఇఫైళ్ల క్లియరెన్స్‌కు సుమారు 5గంటల సమయం తీసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు, ప్రస్తుతం భారీ స్థాయిలో ఫైళ్లు వచ్చినప్పటికీ సరాసరి కేవ లం 2గంటల 49నిమిషాల వ్యవధిలోనే ఫైళ్లను డిస్పోజ్ చేస్తుండటంపరిపాలనా సామర్థ్యానికి నిదర్శనమని అధికారు లు వెల్లడించారు. ఇఫైళ్ల క్లియరెన్స్ >>2

# రాష్ట్రంలో కొత్తగా 12 ఉచిత డయాలసిస్ కేంద్రాలు



## వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్

**విజయవాడ,మే 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కూటమి ప్రభుత్వం ఒక తీపిక బురు అందించింది. పేద రోగుల ఆర్థిక భారం తగ్గించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్, కార్పొ రేట్ ఆసుపత్రుల్లో వేలాది రూపాయలు ఖర్చు చేయలేక అవస్థలు పడుతున్న బాధితులకు అండగా నిలుస్తూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 12 ఉచిత డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు వరంలా మారనున్న ఈ కొత్త కేంద్రాల పూర్తి వివరాలు తెలుసుకుందాం. కిడ్నీ వైఫల్యంతో బాధపడే రోగులు ప్రాణాలు నిలుపుకోవాలంటే క్రమం తప్పకుండా డయాలసిస్ (రక్తశుద్ధి) చేయించుకోవాలి. ఒక రోగి నెలకు కనీసం నాలుగు నుంచి ఐదు సార్లు రక్తశుద్ధి చేయించుకోవాల్సి న పరిస్థితి ఉంటుంది. దీనికోసం ప్రైవేట్ లేదా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్తే ఒక్కో సెషన్‌కు రూ. 3,000 నుంచి రూ. 4,000 వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. దీంతో నెలకు పది నుంచి ఇరవై వేల రూపాయలు ఖర్చు చేయలేక పేద రోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ కష్టాలను పూర్తిగా తొలగించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా డయాలసిస్ సేవలను మరింత విస్తరించాలని ప్రస్తుతం ప్రైమ్ మినిస్టర్ నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాంకి కింద రాష్ట్రంలో 61 కేంద్రాలు చురుకుగా పని చేస్తున్నాయి. వీటికి అదనంగా ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన 12 కేంద్రాలు తోడవుతాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత డయాలసిస్ కేంద్రాల సంఖ్య 73కు చేరుకుంటుందని మంత్రి సత్యకుమార్ వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఈ కొత్త కేంద్రాలను వ్యూహాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ 12 కేంద్రాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు ఇవే. భీమవరం, పీలేరు, జమ్మలమడుగు, మైదుకూరు, వెంకటగిరి, అద్దంకి, కొండేపి, సున్నిపెంట, రైల్వేకోడూరు, కోవూరు, నందిగామ, వినుకొండ.రూ. 30 కోట్ల నిధులు, : ప్రభుత్వం ఈ కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ బాధ్యతలను పారదర్శకంగా టెండర్ విధానం ద్వారా ఒక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించింది. ఈ ఏజెన్సీ వచ్చే మూడు నెలల్లోగా ఈ కేంద్రాల నిర్వహణ బాధ్యతలను పూర్తిగా చేపట్టనుంది. రానున్న ఐదేళ్ల కాలానికి గానూ కూటమి ప్రభుత్వం ఈ ఉచిత సేవల ప్రాజెక్టు కోసం ఏకంగా రూ. 30 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రతి కేంద్రంలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన 5 రక్తశుద్ధి యంత్రాలను ఏర్పాటు చేస్తారు. ఒక్కో కేంద్రంలో ఈ యంత్రాల విలువే సుమారు రూ. 85 లక్షలు ఉంటుందని మంత్రి తెలిపారుగత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న చిత్తశుద్ధిని మంత్రి సత్యకుమార్ ఈ సందర్భంగా పోల్చి >>2

# ఈ సెట్ ఫలితాలు

## మొత్తం 29,750 మందికి అర్హత

**విజయవాడ,మే8, ప్రభాతవార్తప్రతినిధి:** పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తయిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈసెట్ -2026 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా విడుదల చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 23నరాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు మొత్తం 32,434 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 29,750 మంది అర్హత సాధించారు. ఈసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. పాలిటెక్నిక్, డిప్లొమా కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా బీటెక్, బీఈ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు (లేటరల్ ఎంట్రీ) ఈసెట్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. దీని ద్వారా విద్యార్థులు ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకునే అవకాశం >>2

# నేడు కోల్‌కతాకు సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే 8,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు శనివారం పశ్చిమ బెంగాల్ పర్యటనకు వెళ్లనున్నారు. పశ్చిమబెంగాల్ నూతన సీఎం ప్రమాణస్వీకారంలో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. పశ్చిమ బెంగాల్ లో బిజెపి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపడుతుంది. ఏపీ సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్ళుతున్నారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో సీఎం ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరగనుంది.

# కొత్త వాహనాలకు 24 గంటల్లో రిజిస్ట్రేషన్



## రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ.,మే8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.గతంలో వాహనాలకు శాశ్వత రిజిస్ట్రేషన్ కావాలంటే రోజులు తరబడి ఎదురు చూడాల్సి వచ్చేది.ఇప్పుడు ఈ ప్రక్రియ 24 గంటల్లోనే పూర్తికానుంది. అమలు ఉన్న విధానాన్ని అనుసరించి వాహనానికి డీలర్ తాత్కాలిక రిజిస్ట్రేషన్ చూసిన తర్వాత దానికి రవాణా శాఖ అధికారులు తెలిపి, శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది.ఇది తీవ్రమైన సమస్యగానే ఉంది. ఈ క్రమంలో ఈ వ్యవహారం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్ళింది.ఇటీవల రవాణాశాఖపై సమీక్షలో సీఎం ఈ అంశానికి తక్షణ పరిష్కారం తీసుకోవాలని ఆదేశించారు.ఈ క్రమంలో రవాణాశాఖ ఇప్పుడు కొత్త విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చేందుకు తగిన చర్యలను చేపట్టింది. కొత్త >>2

# కల్తీ'పెద్దలు' తేలుతారా!



## త్రిసభ్యకమిటీ ఏం తేలుస్తుందోనని అందరిలో ఉత్కంఠ

## కీలక సూత్రధారులపై విభిన్న అంచనాలు

## రూ.300 కోట్లపైనే ఆర్థికలావాదేవీలు జరిగినట్లు స్పష్టం

**తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలస్వామి లడ్డూలకు రసాయనాలు కలిపిన కల్తీనెయ్యి సరఫరా, వినియోగించిన పాపంలో చిట్టచివరగా 'పెద్దల' పాత్రను తేల్చేందుకు ప్రభుత్వం నియమించిన 'త్రిసభ్య'కమిటీ తిరుమలకు రాకముందే ఉత్కంఠనెలకొంది. ఈ కేసులో తదుపరి ఎవరి పేర్లు బయటకు వస్తాయి, వారిని అరెస్టులు చేస్తారా తదుపరి పరిణామాలెలా ఉండబోతాయనేది తిరుమల,తిరుపతిలో సంచలనంగా మారింది. ఇప్పటికే 70లక్షల విలువైన కల్తీనెయ్యి తిరుమల లడ్డూలకు వాడారనే ఉదంతంపై సిబిఐ సిట్ అధికారులు, విశ్రాంత ఐఎఎస్,విశ్రాంత సిఎస్ దినేశ్ కుమార్ ఏకసభ్యకమిటీ సమగ్రంగా నివేదికలు అందించింది. ఈ ఇరుశాఖల నివేదికల్లో టిటిడి పెద్దలు, అధికారుల తప్పిదాలు, అక్రమాలు అవినీతి ఉందనేది దాదాపుగా తేల్చేసింది. అయితే 2019-24 మధ్యకాలంలో తొలినుండి ఈ అక్రమాలకు సూత్రధారులు ఎవరనేది మాత్రం తేల్చలేదు. ఇప్పుడు ఇందుకోసం ప్రభుత్వం ఆ నివేదికల ఆధారంగా పెద్దల పాత్ర నిగ్గుతేల్చి, వారిని శ్రీవారి భక్తుల ముందు దోషులుగా నిలబెట్టాలనే దృఢ నిశ్చయంతో ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ,పోలీస్ బాస్ డిజిపి, న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్నతస్థాయి త్రిసభ్య కమిటీని నియమించింది.ఈ కమిటీ శనివారం (నేడు), రేపు ఆదివారం తిరుమలకు రావచ్చని సమాచారం. ఈ కమిటీ సభ్యులు తిరుమల,తిరుపతికి చేరుకుంటే జరగబోయే తదుపరి విచారణ, దర్యాప్తు పరిణామాలు మాత్రం తీవ్రంగా ఉంటాయనే టిటిడి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉన్నతస్థాయి త్రిసభ్య కమిటీ తేల్చే నివేదికలతో చిట్టచివరగా "కల్తీ"నెయ్యి జిడ్డు >>2

వార్త

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.

న- ఫ్రాంక్లిన్

# 'కడగండ్ల సాగు'

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, ఇతర రంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి? తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు మంచినీటి కోసం ఎదురుచూస్తూ ఎండవేడిమిని తట్టుకోలేకదేశ వ్యాప్తంగా ఎందరో ప్రజలు పరలోకానికి పయనం కడుతుంటే మరొకపక్క అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా తయారవుతున్నది. కొన్ని జిల్లాల్లో ఏకంగా నలభైఆరు డిగ్రీలు దాటినట్టు వార్తలు అందుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఎలా ఉంటుందోనని వాతావరణ శాస్త్రజ్ఞులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇలాంటి ఉపద్రవాలు సంభవించినప్పుడు వ్యవసాయరంగానికి అపార నష్టం జరుగుతున్నది. ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాల వల్ల తెలంగాణలో ఆరుగురు అన్నదాతలు మృతిచెందినట్లు సమాచారం. అర్థరాత్రి ఆకస్మికంగా ఉరుములు, మెరుపులతో, ఈదురుగాలులతో కురిసిన వర్షానికి మంచిర్యాల జిల్లా లక్సెటిపేట మండలం గంపలపల్లి గ్రామానికి చెందిన తండ్రీకొడుకులు నాగయ్య, అభిరాంలు ధాన్యం కుప్పపై టార్పలేన్ కప్పేందుకు వెళ్లి అసువులు బాశారు. మరో రైతు ధాన్యం కుప్పల వద్దనే కాలం చేశాడు. ఈ అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేస్తున్నాయి. ప్రస్తుతం యాసంగి వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న ఈ సమయంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయి. కిలో మీటర్ల కొద్దీ రోడ్లపక్కనే పోసి కొనేవారి కోసం ఎదురు చూస్తున్నారు. ఎందుకోఏమో కానీ రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి పిచ్చిబట్టి పంతం పూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. ఈసారి జనవరి, ఫిబ్రవరి నుండే ఈ అకాలవర్షాల దాడిఆరంభమైందనే చెప్పొచ్చు. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు రైతులపై విరుచుకుపడుతున్నాయి. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులను బట్టి కాలాలు, వాటి అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలను రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు, పథకాలు వీటికి తగి నట్లుగానే తయారు చేస్తారు. రైతులు తమ అనుభవాలను బట్టి ఏయే పంటలు ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళిక వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతువులను బట్టి రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాల మీదనే ఆధారపడి ఉంది. ఇప్పటికీ భారతదేశంలో అరవై శాతం మందికిపైగా రైతులు ఈ రుతువులపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫానులు ఏర్పడడం కొత్తకాదు. వాటి వల్ల వర్షాలు కురవడం, జనజీవనాన్ని అతలాకు తలం చేయడంవంటివి రైతులకు తెలియని కావు. ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే జరుగుతుండ డం సర్వసాధారణం. అలాగే రబీసీజన్‌కు సంబంధించి కూడా వేసవిలో మే చివరి వారంలో రోహిణికార్తె ముందో వెనుకో వడగండ్ల వానలు, గాలిదుమారాలు వచ్చి పంటలను నష్టం చేయడం విన్నాం, కన్నాం. అందుకే పంటలు మే రెండు వారానికి ఇంటికి చేర్చుకునే విధంగా రైతులు ప్రణాళికలను తయారు చేసుకుంటారు. ఇటు వ్యవసాయశాఖ కానీ, అటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగానే కార్యాచరణ రూపొందిస్తాయి. కానీ ఇప్పుడు అకాల వర్షాలు ఎప్పుడుపడితే అప్పుడు రావడంతో వారికి కూడా అంతుపట్టకుండాపోతున్నది. ఈ అకాల వర్షాలు ఒక్క తెలంగాణ జిల్లాలోనే కాదు, అటు ఆంధ్రప్రదేశ్ ఆ మాట కొస్తే దేశవ్యాప్తంగా కూడా విరుచుకుపడుతున్నాయి. ఇందుకు పాలకులు కూడా సమర్థ ప్రణాళికతో రైతులను ఆదుకునేందుకు అడుగులు వేయడం లేదేమోననిపిస్తున్నది. ముఖ్యంగా కొనుగోళ్ల విషయంలో పాలకులు చేస్తున్న నిర్లక్ష్యం రైతులకు మరింత కడగండ్లు వస్తున్నాయి. తెలం గాణలో వరిసాగు ఎంత జరిగిందో, ఎన్ని లక్షల టన్నుల దిగుబడి వస్తుందో అధికారవర్గాలకు తెలియంది కాదు. కానీ కొనుగోలుకు అందుకు తగినట్టుగా ప్రణాళికలు చేసుకోకపోవడం వల్లనే పరిస్థితి మరింత క్లిష్టంగా మారి రైతుల వ్యథ అరణ్యరోదనంగా మారిపోతున్నది. వరి పంటే కాదు, మొక్కజొన్న రైతుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. రోడ్లపైనే ఎండబోసుకొని, ఎప్పుడు కొంటారా అని కొనేవారి కోసం ఎదురుచూడాల్సిన దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. రాత్రిపగలు కాపలా ఉండాల్సి వస్తున్నది. ఈ బాధలు భరించలేక ప్రైవేట్ వ్యాపారులో ఏదో ఒక ధరకు తెగనమ్ముకుంటున్నారని వెళ్లిపోతున్నారు. ఇక మామిడి తోటల రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కరోనా ప్రభావంతో లాక్‌డౌన్ ప్రకటించడంతో దాదాపు రెండేళ్లపాటు మామిడి పంటలను అమ్ముకోలేక రోడ్లపై పారబోయాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఈ అకాల వర్షాలు, వడగండ్లు కోలు కోకుండా చేశాయి. ఇప్పటికే కొందరు మామిడి రైతులు తమ తోటలను నరికివేస్తున్నారు. ఇలాగే పరిస్థితి కొన సాగితే మామిడికి తిలోదకాలిచ్చే పరిస్థితులు ఇంకెతో దూరం లేదని చెప్పొచ్చు. కోట్లాది మంది రైతు కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. నిరంతరం రాజకీయ వ్యూహ, ప్రతివ్యూహాలు, ఎత్తులు, పై ఎత్తులతో కాలం గడపకుండా రైతుల సంక్షేమం కోసం త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన తరుణమిది.

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

జీవితంలో విజయాలకు చాలా ఉపాయాలున్నాయి. కానీ మనం 'పని' చెయ్యనిదే అవి పనిచేయవు.



షేక్‌స్పియర్

# మాటలు దాటని 'అవినీతి వేట'

**అప్పులు తెచ్చుకున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. వారుతెచ్చిన, తెస్తున్న లక్షలాది కోట్ల రూపాయల అప్పులో వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించరాదు. చీకట్లో మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని అరికట్టలేకపోతేపోయారు. ప్రజల కళ్లముందు బాహాటంగా జరుగుతున్న అవినీతినైనా నియంత్రించకపోతే అప్రతిష్టపాలవు తారు. పాలకులు ఈ విషయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాన్యులు ప్రతిచిన్న విషయానికి ఆఫీసుల చుట్టూతిరగకుండా చూడగలిగితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. పారదర్శకతను మరింత పెంచితే అవినీతిని కొంత అదుపు చేయవచ్చు. అవినీతిని నియంత్రించకుండా ఎన్ని లక్షల కోట్లు అప్పుతెచ్చినా పన్నుల రూపేణా ప్రజల ముక్కుపిండి ఎన్ని వేల కోట్ల రూపాయలు వసూలు చేసినా, సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.**

దామెర్ల సాయిబాబ

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్ని చట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతున్నదే తప్ప తగ్గడం లేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశవ్యాప్తంగా అవినీతిని అరికట్టేందుకు కేంద్ర పాలకులు పెద్ద ఎత్తునే చర్యలు చేపడుతున్నట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో వాస్తవాలు వేరుగా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. అవినీతి రక్కసిని అదుపు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలుగు రాష్ట్రాల నేతలు ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. అవినీతిని కూకటి వేళ్లతో పెకిలించివేసేందుకు నడుం బిగించినట్లు చెప్పుకుంటున్నారు. అవినీతి రకరకాలుగా విస్తరిస్తున్నది. అందులో ఒక రకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులురెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణగణాలను బట్టి, ప్రస్తుత పరిస్థితులను బట్టి, వనరుల తాహతును బట్టి ఎవరికి వారు ఊహాజనితమైన నిర్ణయానికి రావాల్సిందే. అంతేకానీ అది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్షులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యే పనికాదు. లంచాలు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు చెప్పరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరూ కలిసి ఖండిస్తారు. ఈ అవినీతి అరికట్టడానికి అధికారగణం కొంత కష్టపడాల్సి ఉంటుంది. కానీ మరో రకం అవినీతి బాహాటంగా, ప్రజల ముందు వికృతరూపం ధరించి నాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ అవినీతే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేది. గతంలో పాలించిన నేతలు కొందరు ఇలా అప్రతిష్టపాలైన విషయం అందరికితెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఏ పాలకులైనా వారి చెంతనే చేరిపోతారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వ విభాగాల్లో ఈ అవినీతి అదుపులేకుండాపోతున్నది. ప్రభుత్వం నిబంధనలు విధించే కొద్దీ, చట్టాలు మార్చే కొద్దీ కొత్త పథకాలు ప్రవేశపెట్టే కొద్దీ వాటిని ఎలా లాభదాయకంగా మార్చుకోవాలనే విషయంలో కొందరు అధికారులు ఆరితేరిపోతున్నారు. ప్రధానంగా రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్, పోలీసు, వైద్య ఆరోగ్య వంటి ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న శాఖల్లో అవినీతి పెరగడం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చిపెడుతున్నది. దీనికి తగ్గట్టుగా పాలకుల్లో కొందరు ఈ విషయంలో మాటలు చెప్తున్నారే తప్ప చేతల్లో నిక్కచ్చిగా వ్యవహరించకపోవడం వల్ల ఈ అవినీతిపరులకు అడ్డూ అదుపు లేకుండాపోతున్నది. దిగజారుతున్న ఈ మానవ విలువల పరిస్థితుల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌన రోదనగా మిగిలిపోతున్నది. విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, అవినీతి నిరోధకశాఖ అంటూ నిఘా, తనిఖీ విభాగాలు పెంచుకుపోతున్నారే తప్ప అక్కడ సమర్థులు, అంకితభావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారే మోననిపిస్తున్నది. ఒకవేళ అక్కడక్కడ

## ఒక్క మాట

నియమించినా వారిని స్వతంత్రంగా వ్యవహరించనీయకుండా కొందరు నేతలు మోకాలొడ్డుతున్నట్లు కూడా ఆరోపణలున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో లక్షలాదిమంది రైతులు భూసంబంధమైన చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం ఏళ్లతరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాలకు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి తమ బాధలను లిఖిత పూర్వకంగా అందచేసుకుంటున్నారు. అయినా ఫలితం లేకుండా పోతున్నది. ఎక్కడికి వెళ్లి రైతులను కదలించినా రైతులు తమ బాధలను కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ఒక్క రెవెన్యూ శాఖలోనే కాదు మిగిలిన శాఖల్లో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. చివరకు ప్రాణాలు కాపాడాల్సిన వైద్యరంగంలో కూడా ఈ పరిస్థితి పరాకాష్ఠకు చేరింది. ధర్మాస్పత్రుల్లో ఉచిత చికిత్స కరవైపోతున్నది. కొన్ని ఆస్పత్రుల్లో చివరకు శవాన్ని అప్పగించేందుకు కూడా డబ్బులు డిమాండ్ చేసి వసూలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్య క్రమాల్లో అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పేదలకు ఇచ్చే ఎన్ని లక్షల బోగస్ రేషన్ కార్డులు అనర్హుల చేతుల్లో ఉన్నాయో చెప్పలేం. పాలకులకు తెలిసినా వాటిని తొలగించలేని నిస్సహాయక స్థితి. అదేకాదు కరవులు వచ్చినా, వరదలు వచ్చినా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా అవినీతిపరుల పాలిట కల్పతరువుగా మారుతున్నాయి. రెండు రాష్ట్రాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఉన్నారు. ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుగొట్టం వాడు చల్లార్పుతున్నట్లు లంచగొండి అధికారులను వలవేసి పట్టుకుంటున్నా, కేసులు పెడుతున్నా చట్టంలో ఉన్న లొసుగులుతోనో, రాజకీయ పలుకుబడితోనో కేసుల నుండి బయటపడి పాతమార్గంలోనే పయనిస్తున్నారు. రాజకీయ అండ ఉంటే ఎంతటి అవినీతికి పాల్పడినా తమకు ఎలాంటి ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈ లంచగొండి అధికారుల్లో పెరిగిపోతున్నది. అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా చిన్నచిన్న ఉద్యోగులనే వలవేసి పట్టు కుంటున్నారే తప్ప 'పెద్ద చేపల' జోలికి వెళ్లే సాహసం చేయడం లేదనే విమర్శలను కొట్టివేయలేం. అందుకు వారికి ఉన్న ఇబ్బందులు వారికి ఉన్నాయి. ఈ అవినీతిని నియంత్రించాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే ఉన్నత స్థాయి నుంచే ప్రక్షాళన ప్రారంభించాలి. పెద్దపెద్ద పదవుల్లో కీలక స్థానంలో ఉన్న ఒకరిద్దరు అధికారులు, రాజకీయ నేతలను కట్టడి చేయగలిగితే కిందిస్థాయిలో కొంత జంకు ఏర్పడుతుంది. గతంలోఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతి అరికట్టేందుకు ఒక ప్రయత్నం జరిగింది. ఆ ప్రభావం కొంతకాలం కిందిస్థాయి వరకు కొనసాగింది. ఇంతకుముందు అవినీతి లేదని కానీ కొత్తగా వచ్చిందని కానీ చెప్పడం లేదు. పెరిగిపోతుండటంతోనే ఆందోళన వ్యక్తమవుతున్నది. మరొకపక్క తెలుగు రాష్ట్రాల ఆర్థిక పరి స్థితి అంతంత మాత్రంగానే ఉంది. ఉద్యోగులకు నెలనెలా జీతభత్యాలు చెల్లించేందుకే నిధులు వెతుక్కోవాల్సిన పరిస్థితి. పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్టుగా ఉంది. మరొక పక్క ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు అప్పులు తెచ్చారు. వేలాది కోట్ల రూపాయలమేర వడ్డీ చెల్లిస్తున్నారు. ఇలా అప్పులు తెచ్చుకున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. వారుతెచ్చిన, తెస్తున్న లక్ష లాది కోట్ల రూపాయల అప్పులో వడ్డీతోసహా ప్రతిపైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించరాదు. చీకట్లో మూడోకంటికి తెలియకుండా జరుగుతున్న అవినీతిని అరికట్టలేకపోతేపోయారు. ప్రజల కళ్లముందు బాహాటంగా జరుగుతున్న అవినీతినైనా నియంత్రించకపోతే అప్రతిష్టపాలవుతారు. పాలకులు ఈ విషయంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాన్యులు ప్రతిచిన్న విషయానికి ఆఫీసుల చుట్టూ తిరగకుండా చూడగలిగితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి. పారదర్శకతను మరింత పెంచితే అవినీతిని కొంత అదుపు చేయవచ్చు. అవినీతిని నియంత్రించకుండా ఎన్ని లక్షల కోట్లు అప్పుతెచ్చినా పన్నుల రూపేణా ప్రజల ముక్కుపిండి ఎన్ని వేల కోట్ల రూపాయలు వసూలు చేసినా, సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

# ఆత్మగౌరవానికి ప్రతీక లేబర్ అడ్డాలు

వాసంశెట్టి సుభాష్

లేబర్ అడ్డాలు (కార్మిక కూడళ్లు) కేవలం పనికోసం వేచి చూసే ప్రదేశాలు కావు, అవి శ్రమజీవుల ఆత్మగౌరవానికి, స్వాభిమానానికి ప్రతీకలు. కార్మికుల కష్టజీవుల చెమట, కండరాల నుండి చైతన్యం వస్తుందని, భావించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు లేబర్ అడ్డాల ఏర్పాటుకు శ్రీకారంచుట్టారు. రాష్ట్రంలోని 80 లక్షల మంది అసంఘటిత కార్మికుల సమస్యలకు పరిష్కార మార్గంగా, వారిని గౌరవప్రదమైన జీవనంవైపు నడిపించే కేంద్రాలుగా ఈ అడ్డాలు మారబోతున్నాయి. తెల్లవారుజామునే లేచి, ఎండనక, వాననక పని కోసం రోడ్డెక్కి, ఆత్మవిశ్వాసంతో కష్టపడే శ్రామికుల నైతిక బలం ఈ అడ్డాలు. ఎవరికీ తలవంచకుండా, సొంత శ్రమతో వచ్చిన డబ్బుతో కుటుంబాలను పోషించుకునే కార్మికుల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ అడ్డాలు నిలుస్తాయి. అంతేకాదు కూలీల్లో స్వాభిమానం పెరగడంతోపాటు వారికి తగినంత స్వేచ్ఛ కూడా లభిస్తుంది. అట్టడుగు వర్గాల కార్మికులు, కూలీలు ఒకచోట చేరినప్పుడు వారి సమస్యలను చర్చించుకుంటూ, సమాజంలో ఒకరికొకరు మద్దతుగా నిలవడంతో పాటు సామాజిక చైతన్యానికి ఈ లేబర్ అడ్డాలు ఎంతగానో దోహదపడతాయి. కూటమి ప్రభుత్వం కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు లేబర్ అడ్డాల వద్ద ఆధునిక వసతులు, విశ్రాంతి గదులు కల్పించాలని నిర్ణయించడం వారి గౌరవాన్ని పెంచడమే కాదు. అడ్డా కూలీలకు అవి ఆధునిక ఆశ్రయాలు అనడంలో సందేహంలేదు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాటల్లో చెప్పాలంటే, 'ఆత్మ గౌరవం లేని జీవితం వ్యర్థం. ఆత్మ గౌరవంతో జీవించాలంటే మనిషి కష్టాలనుఅధిగమించాల్సి ఉంటుంది'. ఒకప్పుడు నోట్లోకి నాలుగు వేళ్ళు వెళ్ళాలంటే కూలీ చేయాల్సిందే. ఉన్న ఊరిలో ఉపాధిలేక పట్టణాలకు వలసపోయి అడ్డా కూలీలుగా మారిన ఉదంతాలు కోకొల్లలు. గ్రామాల నుంచి పని కోసం నగరంలోని కూలీ అడ్డాకు తరలి వచ్చేవారు. కూలీ దొరికిన రోజుదొరికేది. దొరకని రోజుపస్తులే. అడ్డ కూలీల బ్రతుకులు నిత్యం పోరాటంతో కూడుకునేవి. తెల్లవారుజామునుంచే పట్టణాలలోని అడ్డాల వద్ద వేలాది మంది కార్మికులు కూలి పనుల కోసం పడిగాపులు కాసేవారు. తెల్ల చొక్కా వేసుకుని బైక్ పై, కారుపై వచ్చిన వ్యక్తుల వద్దకు వందలాది కూలీలు పరుగున వచ్చి సార్ పని ఉందా.. సార్ పని ఉందా.. ఏదైనా చేస్తాం, వస్తాం మీవద్దకు అంటూ బతిమిలాడుకుని పనికి వెళ్ళే పరిస్థితులను ముఖ్యమంత్రి స్వయంగా గమనించారు. ప్రతిపక్షనాయకుని హోదాలో రాష్ట్రంలో పర్యటించినప్పుడు కుటుంబాన్ని పోషించడానికి ఆ కష్ట జీవులు పడుతున్న తపనను చూసిన దృశ్యాలు ఆయన కండ్ల ముందు కదలాడుతున్నాయి. శ్రమ కోసం పాకులాడే పనిలోనే శ్రామికుడు నిమగ్నమైనప్పుడు మూడు పూటల తిండి కోసం తాను పడుతున్న నరకయాతనకు ఫుల్‌స్టాఫ్ పెట్టాలనే ఆలోచనముఖ్యమంత్రి మదిలో మెదిలింది. నిరుపేద కుటుంబాలు మనుషులుగా తల ఎత్తుకుని బతికినప్పుడే కదా అభివృద్ధి అని ఆయన భావించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఈ కూలీలకు ఏదో ఒక ప్రయోజనం చేకూర్చి వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కార్యాచరణ ప్రణాళికకు రూపకల్పన ప్రారంభించింది. ఆ ప్రణాళికకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులు పనుల కోసం రోజూ ఉదయం రోడ్లపక్కన ఇకవేచి చూసే పని లేకుండా కూటమి ప్రభుత్వం లేబర్ అడ్డాలు(చౌక్‌లు)కుశ్రీకారం చుట్టింది. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని 15 నగరాల్లో ఈ అడ్డాలను నిర్మిస్తున్నారు. కేవలం ఇవి అడ్డాలేకాదు రాబోయే రోజుల్లో వీటిని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లుగా మార్చనున్నారు. స్కిల్డ్, అన్ స్కిల్డ్ కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులిస్తారు. తద్వారా వీరికి ప్రత్యేకశిక్షణ ఇచ్చి స్కిల్డ్ లేబర్‌గా తయారు చేస్తారు. ఇప్పటికే నైపుణ్యం ఉన్న వారికి కూడా మరింత శిక్షణ ఇచ్చి హైపవర్ స్కిల్డ్ లేబర్ గా గుర్తిస్తారు. తద్వారా కార్మికుల సంక్షేమం, జీవితాలను సమూలంగా మార్చాలన్నది ఆయన ఉద్దేశం. అంతేకాకుండా అత్యాధునిక పనిముట్లతోపాటు ఈఎస్ఐ ఆస్పత్రుల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తారు. ముఖ్యమంత్రి ఆలోచనలకనుగుణంగా పదిహేను నగరాల్లో ప్రయోగాత్మకంగా లేబర్ అడ్డాలను అభివృద్ధి చేస్తారు. కార్మికులసేవలు అవసరమైన ప్రజలు నేరుగా లేబర్ చౌక్‌కు వెళ్ళి సంప్రదించొచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మంది భవన నిర్మాణ కార్మికులున్నారు. ఇప్పటివరకు వీరంతా ప్రధాన కూడళ్లలో రోజు ఉదయమే చేరి అక్కడి నుంచి పనులకు వెళ్ళుతుంటారు. ఈ 15 నగరాల్లో ఏర్పాటు కానున్న లేబర్ అడ్డాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15 లక్షలు చొప్పున ఖర్చు చేస్తారు. వీటిలో తాగునీటి సదుపాయం, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సరికొత్త ప్రయోగం లేబర్ అడ్డాలు విజయవంతమై కార్మికుల జీవితాల్లో వెలుగు క్రాంతులు ప్రసరించాలని ఆశిద్దాం.

# అధిక ఉష్ణోగ్రతలు,ఉక్కపోత ఎల్‌నినో ప్రభావమేనా?



ఎం.నారాయణ స్వామి

రెండువేల ఇరవైఆరు ఎల్‌నినో ప్రభావం భారత్ పైనఉందా? అంటే ఉందని సీనియర్ సైంటిస్టులు చెబుతున్నారు. ఎల్‌నినో అనేది పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల ఏర్పడే ఒకవాతావరణ పరిణామం. ఇది ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది. ప్రత్యేకంగా భారతదేశం వంటి దేశాల్లో వర్షపాతం మీద పెద్ద ప్రభావం ఉంటుంది. రాబోయే కాలంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. ఎల్‌నినో సమయంలో సాధారణంగా భారతదేశంలో ఋతుపవనాలు బలహీనంగామారుతాయి. వర్షాలు తగ్గేఅవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు పెరగడం, ఎండలు ఎక్కువగా ఉండటమే కాకుండా, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరిగే అవకాశం ఉంటుంది. వేసవిలో గాలివేడి ఎక్కువగా రావచ్చు. వర్షాలు తగ్గితే పంటల దిగుబడి తగ్గుతుంది. నీటి కొరత పెరుగుతుంది. రైతులకు ఆర్థిక ఇబ్బందులు రావచ్చు. రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి స్థాయి తగ్గుతుంది. తాగునీరు, సాగునీటి కొరత పెరుగుతుంది. వాతావరణ అస్థిరత కొన్ని ప్రాంతాల్లో వర్షాలు లేకపోవడం, మరికొన్ని చోట్ల ఒక్కసారిగా భారీ వర్షాలు పడటం వంటి అసాధారణ పరిస్థితులు రావచ్చు. ఎల్‌నినో ప్రభావం ప్రతి సంవత్సరం ఒకేలా ఉండదు. కొన్ని సంవత్సరాల్లో ప్రభావం తక్కువగా ఉంటుంది. కొన్ని సంవత్సరాల్లో ఎక్కువగా ఉంటుంది. ఇది భారత మెట్రోలాజికల్ డిపార్ట్‌మెంట్ అంచనాలపై ఆధారపడి మారుతూ ఉంటుంది. రాబోయే కాలంలో ఎల్‌నినో ఉంటే వర్షాలు తగ్గే అవకాశం ఎండలు ఎక్కువ ఉండి వ్యవసాయానికి, నీటికి కష్టం పెరుగడమే కాకుండా అనేక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఎల్‌నినో అనేది గతంలో కూడా భారతదేశంపై ప్రభావం చూపింది. ఇది కొత్త విషయం కాదు. చాలాసార్లు భారత్ లో వాతావరణాన్ని మార్చింది. 1982-83బలమైన ఎల్‌నినో వచ్చింది. భారతదేశంలో వర్షాలు తగ్గిపోయాయి. పంటలకు నష్టం జరిగింది. 1987 ఇది ఒక పెద్ద కరువు సంవత్సరం. ఋతుపవనాలు బలహీనంగా ఉండి వ్యవసాయం దెబ్బ తింది. 1997-98బలమైన ఎల్‌నినో వలన కొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షాలు, కొన్ని చోట్ల అసాధారణ వాతావరణ మార్పులు ఏర్పడ్డాయి. 2002లోఋతుపవనాలు భారీగా విఫలమయ్యాయి. దేశవ్యాప్తంగా కరువు పరిస్థితులు వచ్చాయి.



2009మళ్లీ వర్షాలు తక్కువగాపడ్డాయి. వ్యవసాయం, నీటి వనరులు ప్రభావితమయ్యాయి. 2015-16 అనేక రాష్ట్రాల్లో ఎండలు ఎక్కువయ్యాయి. 2026-27లో ఎల్‌నినో ప్రభావం భారత్‌పై గణనీయంగా ఉండే అవకాశం ఉంది. ప్రపంచ వాతావరణ సంస్థలు చెబుతున్నది మే, జూలై 2026 మధ్య ఎల్‌నినో అభివృద్ధి అయ్యే అవకాశం (60-70శాతం) ఉంది. ఇది 2026 చివరి వరకు, 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చు. భారత్‌లో ఋతుపవనాల పై ప్రభావం ఉంటుందని ఐఎండి అంచనా వేసింది. ఐఎండి చెప్పే వివరాలు ప్రకారం చూస్తే సాధారణం కంటే తక్కువ వర్షపాతం (92శాతం) నమోదయ్యే అవకాశంఉంది. ఋతుపవనాలు బలహీనపడి వర్షాలు ఒకచోట ఎక్కువ, ఇంకొకచోట తక్కువ కురుస్తాయి. మధ్య మధ్యలో డ్రైస్పెల్స్ ఎక్కువ. రైతులకు ఇది పెద్ద ప్రమాదం. 2026లోఎక్కువ కాలం వేడి తరంగాలు రాత్రిపూట కూడా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. 2026లో వేడి గాడ్పులు పెరిగి భూగర్భ జలాల పరిస్థితులు అయోమయంగా తయారయ్యే అవకాశం ఉంది. వర్షాలు తక్కువైతే బియ్యం, పత్తి, సోయాబీన్ పంటలు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో సాగు ప్రాంతం తగ్గవచ్చు. భూగర్భ జలాల మీదఆధారపడే పరిస్థితి పెరుగుతుంది. ఆహారధరలు పెరిగే అవకాశంఉంది. నీటి, విద్యుత్ కొరత ఏర్పడుతుంది. జీడీపీ మీద కూడా చిన్న ప్రభావం ఉండొచ్చు. హిందూ మహాసముద్ర ద్విధ్రువం ధనాత్మకం అయితే కొంత వర్షం పొదుపు అయ్యే అవకాశం ఉంది. గతంలో ఎల్‌నినో ప్రభావం చూపిన సంవత్సరాల్లో కూడా సాధారణ వర్షపాతం వచ్చిన సందర్భాలు ఉన్నాయి. 2026లో ఎల్‌నినో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని ఈ జిల్లాల పైన ఎక్కువ ప్రభావం ఉంటుంది అని చెబుతున్నారు. రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, అనంతపురం కడప, చిత్తూరు, జిల్లాలో మరింత కరువు పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా, ఆంధ్రా, నెల్లూరు ప్రకాశం జిల్లాలో కూడా వర్షాలు తగ్గవచ్చు. ఉత్తర కోస్తా (విజాగ్, శ్రీకాకుళం, విజయనగరం) జిల్లాలో బంగాళాఖాతం ప్రభావంవల్ల కొంతవరకు వర్షాలు కొనసాగుతాయి. తెలంగాణలో మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి జిల్లాలో వర్షాభావం ఎక్కువగా కనిపించొచ్చు. రంగారెడ్డి, మెదక్ నిజామాబాద్ జిల్లాలో, ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం అడవులు, స్థానిక వాతావరణం వల్ల కొంత వర్షం ఉంటుంది. 2026లో మే నెలల్లో వర్షాలు ఎలా ఉంటాయి? జూన్ -జూలై నెలలో ఋతుపవనాలు (వర్షాలు) ఆలస్యంగా మొదలయ్యే అవకాశం ఉంది. తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉంది. ఆగస్టు - సెప్టెంబర్ (పీక్ సీజన్)కొన్ని ప్రాంతాల్లో అకస్మాత్తుగా భారీ వర్షాలు కానీ మొత్తం వర్షపాతం మాత్రం సగటు కంటే తక్కువ ఉండొచ్చు. అక్టోబర్ - నవంబర్ తిరోగమిస్తున్న ఋతుపవనాలు కోస్తా ఆంధ్రలో మంచి వర్షాలు పడే అవకాశం ఉంది. తుఫాను ప్రభావం ఉండొచ్చు.

## ప్రజావాక్కు



### వెంకన్న ఆస్తిలో సగం ఇవ్వాలి

నిన్న కర్ణాటకలో తొమ్మిదేళ్ళ అమ్మాయిని వెంకటేశ్వర స్వామి బొమ్మకు ఇచ్చి పెళ్లిచేశారు. పెళ్లి అయిన అమ్మాయికి భర్త ఆస్తిలో సగం వాటా రావాలి కదా!కనుక ఆ బాలికకు వేంకటేశ్వర స్వామికి ఉన్న వేలకోట్ల ఆస్తిలో సగం వాటా ఇవ్వటం న్యాయబద్ధం. 1970 దశకంలో ప్రకాశం జిల్లాలో బండ్లమ్మ అనే ఒక దొంగ మాత కూడా వెంకటేశ్వర స్వామిని పెళ్లి చేసుకొన్నది. తరువాత గర్భం వస్తె తీసి వేయించుకున్నది అని కూడా ఆరోజుల్లో పెద్ద ప్రచారం జరిగింది. టీటీడీ వారు ఈ విషయం పై స్పందించాలి. ఎవరంటే వారు ఇలా వెంకన్నను పెళ్లి చేసుకుంటే వెంకన్న పరువు పోదా!కనుక టీటీడీ వారు స్పందించాలి. వాటా అయినా ఇవ్వాలి లేదా ఇలాంటివి చెయ్యకూడదు , మా స్వామికి ఎలాంటి బాధ్యత లేదు అని ఐనా ప్రకటించాలి. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రభుత్వాలు బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### పెరుగుతున్న వాయుకాలుష్యం

పట్టణాలు నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న వాయు, ధ్వని, నీటి, ఆహారకాలుష్యం ప్రాణాంతకమవుతున్నాయి. పెరుగుతున్న నగరజనాభాతోపాటు విపరీతంగా పెరుగుతున్న ప్రాణాంతక జబ్బులకు కారణం కాలుష్యంవాహనాలు వాయు కాలుష్యానికి ముఖ్యకారణం. దానికి తోడు వాహనాల నుండి విడుదల అయ్యేపొగ మీద సరైన నియంత్రణ లేకపోవడం.. వీధుల్లో వ్యర్థాలను తగులబెట్టడం మరో ముఖ్యమైన కారణం. పబ్లిక్ స్థలాల్లో ధూమపానం కూడా ఒకటి. మన భాగ్యనగరం కూడా ఢిల్లీతో కాలుష్యంలో పోటీ పడుతోంది. వాయు నాణ్యత నగరంలో విపరీతంగా పడిపోతుంది.

- టి. మురళీమోహన్, హైదరాబాద్

### పదవులు కల్పించాలి

2026-2027విద్యాసంవత్సరంలో నూతనవిద్య సంస్కరణలో భాగంగా 1 వ తరగతి నుండి 12 వ తరగతి వరకు ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈసందర్భంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత నియమించబడిన అన్నిరకాల జూనియర్ లెక్చరర్స్‌కు గెజిటెడ్ హోదా కల్పించి 11 వ తరగతి మరియు 12 వ తరగతి క్లాసులను బోధించే విధంగా ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ప్లాస్టిక్ రహిత సమాజం సాధ్యమేనా?

ప్లాస్టిక్ రహిత సమాజం దిశగా అడుగులు వేయడం ప్రస్తుత కాలంలో అత్యవసరమైన కర్తవ్యం. మానవ నిర్మిత ఆవిష్కరణలలో ప్లాస్టిక్ అత్యంత ప్రమాదకరమైనదిగా మారింది. వాడుకలో సౌలభ్యంకోసం మనంవినియోగించే ప్లాస్టిక్ సంచులు, కప్పులు, సీసాలు భూమిలోకలిసిపోవడానికి వందల సంవత్సరాల సమయం పడుతుంది. ఈ విచ్చలవిడి వినియోగం పర్యావరణ వ్యవస్థను అతలాకుతలం చేస్తోంది. నగరాలలో మురుగునీటి కాలువలు పూడిపోవడానికి ప్లాస్టిక్ వ్యర్థాలే ప్రధాన కారణం. దీనివల్ల వర్షకాలంలో వరదలు సంభవించి జనజీవనం స్తంభిస్తోంది. ప్లాస్టిక్ కవర్లు తినడం వల్ల పశువులు, జలచరాలు మృత్యువాత పడుతున్నాయి. కాల్చడం వల్ల వెలువడే విషవాయువులు ఊపిరితిత్తుల వ్యాధులకు, క్యాన్సర్‌కు దారితీస్తున్నాయి. ప్లాస్టిక్ సూక్ష్మకణాలు ఆహార గొలుసు ద్వారా మానవ శరీరంలోకి ప్రవేశించి తీవ్ర ఆరోగ్య సమస్యలను సృష్టిస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పదవీ విరమణ వయసు తగ్గించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల, ఉపాధ్యాయులు పదవీ విరమణ వయస్సు గురించి తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగ్గది. ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పదవి విరమణ వయస్సు గతంలో ఏబైఎనిమిది సంవత్సరాలు ఉండేది. తర్వాత అరవై సంవత్సరాలుగా మార్చారు. ఓల్డ్ పెన్షన్ స్కీంలో పెన్షన్స్ ఇవ్వలేని కారణంగా అరవై రెండు సంవత్సరాలు గామాజీ మంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచారు. పదవి విరమణ వయస్సు ఓల్డ్ పెన్షన్ స్కీం వలన ప్రభుత్వానికి భరించడానికి ఇష్టం లేని ఆర్థికభారం అవుతుంది. ఆనేపథ్యంలో ముప్పై మూడు ఏళ్ల సర్వీసు లేదా అరవై రెండు సంవత్సరాలు వయస్సు గానిర్ణయించి కొంతమందిని పదవి విరమణ చేయించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నట్టుగా కనిపిస్తూ ఉంది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### బిసిలపై దృష్టి సారించాలి

బిసి కుటుంబాలు చాలా వరకు దిగువ స్థాయి ఆదాయంలోనే ఉంటారు. వృత్తులు బాగా పడిపోయిన తర్వాత కుటుంబ ఆదాయం బాగా తగ్గినది. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని పథకాలుపెడుతున్న కూడా బిసిలు నిరుద్యోగులుగా ఉంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ఏ మాత్రం రిజర్వేషన్ ఇచ్చినా అది సమంజసమే. పోటీ పరీక్షల ఎంపికలో పరీక్ష ఫీజురాయితీ ఇవ్వాలి.

- బి.మేఘానాదం, విశాఖపట్నం

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

9-5Pg5exHMNWJQE.qxd OK:9-5Pg5exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1





# సత్యసాయిబాబాకు మాటిచ్చా!

- సత్యసాయి స్కీముల మెయింటెనెన్స్‌కు నిధులు ఇవ్వాల్సిందే
- సీనియర్ ఐఏఎస్ అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు
- జిల్లా కలెక్టర్ ఆనంద్ లేవనెత్తిన సమస్యపై స్పందించిన సిఎం




**అనంతపురం, మే 8 ప్రభాతవార్త బ్యూరో:** శ్రీ సత్యసాయి మంచినీటి పథకాల నిర్వహణ బాధ్యత ప్రభుత్వానిదే. నేను అప్పట్లో సిఎంగా ఉన్నప్పుడు పుట్టపర్తి సత్యసాయి బాబాకు మాటిచ్చాను. సత్యసాయి స్కీముల నిర్వహణ కు ఏదో స్కీం కింద నిధులు ఇవ్వాల్సిందే అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారులను శుక్రవారం అమరావతి లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయడం విశేషం. ఆసక్తికరంగా సాగిన అధికారుల చర్చలో సిఎం చంద్రబాబు స్పందన అభినందనీయం. వివరాల్లోకి వెళ్తే.. కలెక్టర్ల సమావేశంలో అనంతపురం తాగునీటి సమస్యలపై అనంతపురం కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ "సార్, అనంతపురంలో తాగునీటి సమస్యల గురించి. మనకు అక్కడ సత్యసాయి వాటర్ సప్లయ్ బోర్డు, రూరల్ వాటర్ సప్లయ్‌కి సంబంధించిన చాలా స్కీమ్స్ ఉన్నాయి. వాటికి సంబంధించిన పేమెంట్స్ అన్నీ కూడా రూరల్ లోకల్ బాడీస్ లేదా అర్బన్ లోకల్ బాడీస్ ద్వారా జరగాలి. కానీ వారి దగ్గర నుండి పేమెంట్స్ క్రమం తప్పకుండా రావడం లేదు. దీనివల్ల తాము ప్రాపర్‌గా మంచినీటి పథకాల నిర్వహణ పనులు చేపట్టలేకపోతున్నాం. ఈ వేసవి కాలంలో ఇది ఇబ్బందిగా మారుతోంది. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ విభాగాలకు తగిన ఆదేశాలు ఇస్తే, ఒక సెంట్రలైజ్డ్ లెవెల్‌లో ఆ నిధులను ఆర్.డబ్ల్యూ.ఎస్‌కి కేటాయిస్తే బాగుంటుంది" అని విజ్ఞప్తి చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందిస్తూ సీనియర్ ఐఏఎస్ అధికారులు శశిభూషణ్‌ను చూస్తూ "దీనిపై మీరు వర్క్ చేయండి. మీరు ఈ స్కీమ్‌ను టేకాఫ్ చేయండి. సెంట్రలైజ్డ్‌గా ఉండాలి, జిల్లా పరిషత్ జోక్యం లేకుండా ఒక అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా వాళ్లకు నీళ్లు అందేలా చూడాలి" అని ఆదేశించారు. ఆ సమయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య అధికారి శశిభూషణ్ స్పందిస్తూ "తప్పకుండా సార్, అనంతపురం కలెక్టర్ కోరిన విధంగా తగిన పరిష్కారం చూపిస్తాం. ప్రస్తుతం మా పని తీరుకు ఇది కొంచెం భిన్నంగా ఉన్నప్పటికీ ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ కూడా దీనికి అంగీకరించారు. ఒక మంచి పరిష్కారం కనుగొంటాం" అని సమాధానం ఇచ్చారు. దీనిపై సిఎం చంద్రబాబు మళ్లీ జోక్యం చేసుకుంటూ "చూడండి, నాకు ఇవేమీ తెలియవు. పుట్టపర్తి సత్యసాయిబాబా ప్రత్యేక చొరవతో శ్రీ సత్యసాయి మంచినీటి ప్రాజెక్ట్ ప్రారంభించే ముందు నన్ను పిలిచి ఒకటే రిక్వెస్ట్ చేశారు. "నేను ఎంతో కష్టపడి ఈ ప్రాజెక్ట్ కట్టాను, దీని మెయింటెనెన్స్ బాధ్యత మీరే తీసుకోవాలి" అని అడిగారు. అప్పుడు నేను సత్యసాయి బాబాకు మాట ఇచ్చాను, మీరు ప్రాజెక్ట్ కడితే నీళ్లు ఇచ్చే బాధ్యత, మెయింటెనెన్స్ బాధ్యత నేను తీసుకుంటానని చెప్పాను. అది నా కమిట్‌మెంట్. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు చోట్ల ఇటువంటి ప్రాజెక్టులు కట్టారు. ఇక్కడ, మహబూబ్‌నగర్, మెదక్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సత్యసాయి మంచినీటి పథకాలను అమలు చేశారు. గత ప్రభుత్వంలో దీన్ని సరిగ్గా మెయింటైన్ చేయకుండా అంతా గందరగోళం చేశారు. ఇకపై అలా జరగకూడదు. పాత సిస్టమ్‌నే మళ్ళీ పునరుద్ధరించండి. అవసరమైన నిధులు విడుదల చేయండి అంటూ సిఎం చంద్రబాబు నాయుడు కలెక్టర్ల సమావేశంలో రాష్ట్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ చొరవతో సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం సిఎం స్పందించడం విశేషంగా చెప్పొచ్చు.




## తిరుమల సమాచారం



### భక్తులకు మెరుగైన సౌకర్యాలు

- శ్రీవారి సేవలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

**తిరుమల, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిరోజూ లక్షమంది వరకు వస్తున్న భక్తులకు టిటిడి అధికారులు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని, స్వామివారి దర్శనం మెరుగైందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తెలిపింది. శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఈకమిటీ సభ్యులు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడంలో తుడ చేపడుతున్న అభివృద్ధి పనులను, హౌసింగ్, అర్బన్ ప్లానింగ్‌లో అనుసరిస్తున్న విధానాలను పార్లమెంటరీ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సేవల విభాగం, లోక్ సభ చైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, లోక్ సభ సభ్యులు, ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, ఎంఎయుఎండి డి.కరుణ, స్వచ్ఛఆంధ్ర ఎండి బి.అనిల్ కుమార్ రెడ్డి, టిటిడి బోర్డు సభ్యుడు సి.దివాకర్‌రెడ్డి ఉన్నారు.





### శ్రీవారి సేవలో జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా

**తిరుమల, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల్లోని, జమ్మూకాశ్మీర్ ప్రజలకు అంతా మంచి జరగాలని ఆకాంక్షిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా స్వామివారిని ప్రార్థించారు. శుక్రవారం ఉదయం ఆయన అధికారులతో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ ఇఒ ముద్దాడ రవిచంద్ర, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిప్యూటీ ఇఒ భాస్కర్ స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భూసమస్యల పరిష్కారంలో డిజిటల్ విప్లవం

- బ్లాక్ చైన్ టెక్నాలజీతో రికార్డులకు పూర్తి భద్రత: భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మీ

**సచివాలయం, మే 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూముల సర్వే, రికార్డుల డిజిటలైజేషన్, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ప్రభుత్వం తీసుకొచ్చిన సరికొత్త సంస్కరణలను కలెక్టర్ల సదస్సులో శుక్రవారం భూ పరిపాలన ప్రధాన కమీషనర్ జి.జయలక్ష్మి సవివరంగా వివరించారు. 'రీసర్వే 2.0'లో తీసుకొచ్చిన మార్పుల గురించి చెబుతూ, భూముల సర్వే సమయంలో పూర్తి పారదర్శకత కోసం ఇకపై క్షేత్రస్థాయి పరిశీలన, 9(2) నోటీసుల జారీ దశల్లో భూ యజమానులకు తప్పని సరిగా ఆన్‌లైన్ ద్వారా 'ఇ-కెవైసి విధానాన్ని అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ముసాయిదా పట్టాదారు పాస్‌బుక్‌ల తయారీకి కూడి యజమానులు నుండి నేరుగా ఇ-కెవైసి తీసుకుంటామన్నారు. గతంలో ఒక్కో గ్రామంలో సర్వే పూర్తి చేయడానికి 135 రోజులు మాత్రమే ఉండగా, పనులు మరింత పకడ్బందీగా తప్పుల్లేకుండా జరగాలనే ఉద్దేశ్యంతో ఆ గడువును 223రోజులకు పెంచినట్లు స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో 2027 మార్చి నెలాఖరు నాటికి లక్ష్యాల మేరకు పట్టాదారు పాస్ బుక్‌ల పంపిణీ వంద శాతం పూర్తి చేయడానికి పక్కా కార్యాచరణ సిద్ధం చేశామని కలెక్టర్లకు భరోసా ఇచ్చారు. దశాబ్ధాల నాటి పాత రెవెన్యూ రికార్డులను అత్యంత సురక్షితంగా భద్రపరచడంపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని జయలక్ష్మి పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ టెక్నాలజీ ద్వారా డేటాను సులభంగా విశ్లేషించి, అధికారులు అడిగిన వెంటనే నిమిషాల్లో వెతుక్కునేలా పాత రికార్డులన్నింటినీ డిజిటలైజ్ చేస్తున్నామన్నారు. శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అత్యంత తక్కువ ఖర్చుతో పైలట్ ప్రాజెక్టుగా ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేశామని ఆమె సగర్వంగా చెప్పారు. ఇదే స్ఫూర్తితో మాన్యువల్ 1బి రిజిస్టర్లు, పాత అడంగళ్ళు, 10-1రిజిస్టర్ డిజిటలైజేషన్ పనుల మొదటి దశను జులై 31, 2026కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక భూముల రికార్డుల భద్రత కోసం ప్రభుత్వ చరిత్రలోనే తొలిసారిగా అత్యధు నాతన బ్లాక్ చైన్ టెక్నాలజీని తీసుకొస్తున్నా మని ఆమె వెల్లడించారు. ఈ అధునాతన విధానం ద్వారా భూముల వివరాల్లో భవిష్యత్తులో ఎటువంటి తారుమారు జరగకుండా, అందరికి ఒకే ఖచ్చితమైన సమాచారం (సింగిల్ సోర్స్ ఆఫ్ ట్రూత్) అందుబాటులో ఉంటుందని, బెంగళూరు ఎన్ఐసి సహకారంతో ఇప్పటికే 5గ్రామాల్లో ఈ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.భూ వివాదాల పరిష్కారం, ప్రజల ఫిర్యాదుల పట్ల కూడా రెవెన్యూ శాఖ ఎంతో బాధ్యతగా పనిచేస్తుందని ఆమె గణాంకాలతో వివరించారు. ముఖ్యంగా సెక్షన్ 22ఏ కింద ఉన్న వివాదాస్పద భూముల కేసుల పరిష్కారంలో అనంతపురం 851కేసులు, కృష్ణా 353, శ్రీకాకుళం 332, జిల్లాలు అత్యుత్తమ పనితీరు కనబరిచాయని కలెక్టర్లను అభినందించారు. అయితే అన్నమయ్య 433, ప్రకాశం 416, మార్కాపురం 408 జిల్లాల్లో ఈ దరఖాస్తులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించేలా ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఇక రాష్ట్రస్థాయి పబ్లిక్ గ్రీవెన్స్ (పిజిఆర్ఎస్- మీకోసం) పరిష్కారంలో రెవెన్యూ శాఖ పనితీరు అద్భుతంగా మెరుగుపడిందని అన్నారు. ప్రజల సమస్యలను అత్యంత వేగంగా, నాణ్యంగా పరిష్కరించడం వల్లే రాష్ట్రస్థాయిలో రెవెన్యూ శాఖ ర్యాంకు 11వ స్థానం నుండి ఏకంగా 4వ స్థానానికి ఎగబాకిందని వివరిస్తూ, ఈ అద్భుతమైన పనితీరును ఇలాగే కొనసాగిస్తూ భూ సమస్యల్లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

## వేగంగా గృహ నిర్మాణాలు

- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్

**సచివాలయం, మే 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గృహ నిర్మాణ కార్యక్రమాల అమల్లో భాగంగా 2015-16నుంచి ఇప్పటివరకు పిఎంఎవై అర్బన్, పిఎంఎవై గ్రామీణ, పిఎంజన్మన్ తదితర పథకాల క్రింద మొత్తం 17.67లక్షల ఇళ్ళకు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఏడవ కలెక్టర్ల సమావేశంలో గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సీఎస్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మాత్రమే 5.81లక్షల ఇళ్ళు పూర్తి కాగా, మొత్తం పూర్తైన ఇళ్ళ సంఖ్య 13.09లక్షలకు చేరిందని వెల్లడించారు. ప్రస్తుతం మరో 4.86లక్షల ఇళ్ళు నిర్మాణ దశలో ఉండగా, 01.06.2024 నుంచి ఇప్పటివరకు రూ.19,708.86 కోట్ల వ్యయం జరిగినట్లు పేర్కొన్నారు. పిఎంఎవై అర్బన్ బెనిఫిషియరీ లెడ్ కన్‌స్ట్రక్షన్ కింద 13.21లక్షల ఇళ్ళల్లో 9.86లక్షల ఇళ్ళు పూర్తయ్యాయని, పిఎంఎవై-ఏహెచ్‌పి కింద 2.61లక్షల ఇళ్ళల్లో 1.88లక్షల ఇళ్ళు పూర్తియ్యాయని వివరించారు. అలాగే పిఎంఎవై గ్రామీణ పథకం కింద 1.77లక్షల ఇళ్ళలో 1.15లక్షల ఇళ్ళు, పిఎంజన్మన్ కింద 36,932 ఇళ్లలో 19,963ఇళ్ళు పూర్తయ్యాయని తెలిపారు. జిల్లాల వారీగా గృహ నిర్మాణ పురోగతిని వివరిస్తూ చిత్తూరు, అనకాపల్లి, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలు అత్యుత్తమ ప్రగతి కనబరిచినట్లు వెల్లడించారు. చిత్తూరు జిల్లాలో 89శాతం గృహాలు పూర్తికాగా, అనకాపల్లిలో 84శాతం, శ్రీకాకుళంలో 83శాతం గృహాలు పూర్తయ్యాయి. మరోవైపు పోలవరం, బాపట్ల ఎన్టీఆర్, ఏలూరు, కర్నూలు జిల్లాల్లో పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. 2026డిసెంబర్ నాటికి నిర్మాణంలో ఉన్న 4.88లక్షల ఇళ్ళను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు లక్ష్యాలు నిర్ధేశించడం జరిగింది. పిఎంఎవై 1.0కింద చేపట్టిన ఇళ్ళలో మెటీరియల్ రీకన్సిలియేషన్, నాణ్యత లోపాల సవరణను పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాలను స్వర్ణగ్రామం, స్వర్ణవార్డు కార్యాలయాల్లో ప్రదర్శించాలని, హౌసింగ్ శాఖపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపొందేలా తక్కువ పనితీరు ఉన్న సచివాలయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, హౌసింగ్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు తదితర శాఖలతో నిరంతర సమీక్షలు నిర్వహించడంతోపాటు, ఫీల్డ్ విజట్లు చేసి లబ్దిదారులతో నేరుగా మాట్లాడాలని కలెక్టర్లకు సూచించారు. గృహ లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అనుసంధానంతో దశలవారీగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.



### రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- తిరుపతి తాతయ్యగుంట గంగమ్మకు సారె సమర్పించిన మంత్రి సత్యకుమార్

**తిరుపతి, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతినగరంలో గ్రామదేవతగా కొలువై భక్తుల పూజలందుకుంటున్న తాతయ్యగుంట గంగమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గంగమ్మ ఆశీస్సులతో సకాలంగా వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు తెలిపారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మజాతర సందర్భంగా రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఆయన స్వయంగా తలపై సారెను తీసుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ చైర్మన్ నైనార్ మహేశ్‌యాదవ్, ఆలయ ఇఒ జయకుమార్, అర్చకులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

## పట్టణ మౌలిక వసతులు మెరుగ్గా కల్పించాలి

**తిరుమల, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుపతి నగరంతోబాటు దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సూచించింది. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడంలో తుడా చేపడుతున్న అభివృద్ధి పనులను, హౌసింగ్ అర్బన్ ప్లానింగ్‌లో అనుసరిస్తున్న విధానాలను పార్లమెంటరీ కమిటీ సభ్యులు అభినందించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈ కమిటీ తిరుపతిలోని ఓ హోటల్‌లో సమావేశమైంది. పార్లమెంటరీ కమిటీ అధ్యయన పర్యటనలో భాగంగా నిర్వహించిన సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ శాఖ, అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన పథకాల అమలు పురోగతిపై సమీక్షించారు.

**వీధి వ్యాపారులకు రూ.15.69 కోట్లు మంజూరు**




అమృత్, అమృత్ 2, స్వచ్ఛభారత్ మిషన్, ప్రధానమంత్రి అవాజ్‌యోజన కార్యక్రమాలపై చర్చించారు.

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్, ఇతర పట్టణ స్థానిక సంస్థల మానవ వనరుల సామర్థ్యం, ఆదాయ వనరుల సమీకరణ, బడ్జెట్ నిర్వహణ అంశాలపై ప్రత్యేక సమీక్ష చేశారు. తిరుపతి వంటి వారసత్వ ఆధ్యాత్మిక నగరాల స్థిరమైన పట్టణాభివృద్ధి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్లమ్ పునర్వ్యవస్థీకరణ, పునరావాస కార్యక్రమాల అమలు తదితర అంశాలపై కూడా చర్చలు జరిపారు.

ఈ ఉన్నత స్థాయి సమావేశంలో లోక్ సభ చైర్మన్, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, లోక్ సభ మెంబర్లు, ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, మెప్మా ఎండి డి.కరుణ, స్వచ్ఛాంధ్ర ఎండి బి.అనిల్ కుమార్ రెడ్డి, టిడ్కో ఎండి ప్రభాకర్, తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, తుడ చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ గోవింద రావు, నగరపాలక కమిషనర్ శారదాదేవి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## రాయలసీమకు 'రాయల్ కళ'




**విజయవాడ, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమకు "రాయల్ కళ" వస్తోందని ప్రతిబింబించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాయల సీమ ఇక రాయల్ సీమని శ్లాఘించారు. ఆ దిశలో సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు పెట్టారు. రాయల సీమకు "రాయల్" కళ వస్తోందని ప్రతిబింబించేలా చంద్రబాబు పోస్ట్ ఉంది. పోస్టులో ఆయన ట్యాగ్ చేసిన మోటారు సైకిల్ నూతన వర్షన్‌లో ఆకర్షణీయంగా ఉంది, రాయలసీమ "రాయల్" సీమ అంటూ సిఎం ఈ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దిగ్గజ మోటార్ సైకిల్ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తిరుపతిలో భారీ పెట్టుబడులకు సిద్ధవ్వగా ఇక రాయల్‌సీమ అంటూ సిఎం రాసుకొచ్చారు. నిజానికి ఈ పోస్టులో బండి అందరంగా ఉంది.

EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD
OPERATION CIRCLE : VISAKHAPATNAM

E- Tender Notice

The APEPDCL invites e-Tender for the work of Providing repairs to damaged building of 33/11 KV Police Barracks [Indoor SS] (Ground & First Floors) of Zone-I Division of Visakhapatnam Circle vide **Tender Spec.No.01/2026-27 (Civil)**. Further details can be viewed in **www.tenders.apeprocurement.gov.in** Contact Phone No: **0891-2853625.**

Advt-20 **Superintending Engineer**

## వేసవి సెలవుల్లోనూ తిరుమలలో భక్తులకు విస్తృత వసతి

- అందుబాటులోకి పిఎసిలలో లాకర్లు, విశ్రాంతి హాళ్లు

**తిరుమల, మే 8 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతిరోజూ ప్రపంచ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తిరుమలకు విచ్చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం విస్తృత స్థాయిలో వసతి, విశ్రాంతి, లాకర్, స్నాన, అన్నప్రసాదం తదితర సదుపాయాలను కల్పిస్తోంది. భక్తులు దర్శనానికి ముందు తిరుమలకు చేరుకుంటే స్నానమాచరించి పవిత్రంగా స్వామివారి దర్శనానికి వెళ్లడం ఆనవాయితీ. భక్తుల ఆచారాలు మనోభావాలను దృష్టిలో ఉంచుకుని తిరుమల, తిరుపతిలో అనేక వసతి గదులు, యాత్రికుల వసతి సముదాయాలను టిటిడి నిర్మించింది.

**గదుల కేటాయింపు విధానం:** తిరుమలలో వసతి గదులు పొందదలచిన భక్తులు సిఆర్‌ఒ జనరల్ కౌంటరులో ఆధార్ కార్డు, ఫోన్ నంబరు తదితర వివరాలను నమోదు చేసుకోవాలి. అనంతరం కేటాయించబడిన గది నంబరు, ఆ ప్రాంత వివరాలు ఎస్ఎంఎస్ ద్వారా భక్తులకు పంపబడతాయి. భక్తులు సంబంధిత ఉప విచారణ కార్యాలయంలో యూపీఐ/కార్డు ద్వారా చెల్లింపు చేసి గదిని పొందవచ్చు. తిరుమలలో స్థలాభావం కారణంగా 7,800 వసతి గదులు మాత్రమే అందుబాటులో ఉన్నందున, కుటుంబాలతో వచ్చిన భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఒంటరి, అవివాహిత స్త్రీ, పురుష జంటలకు గదులు కేటాయించడంలేదు. వసతి గదులు లభించని భక్తుల కోసం తిరుమలలో ఐదు యాత్రికుల వసతి సముదాయాలను టిటిడి ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాలలో భక్తులు ఆధార్ కార్డు, ఫోన్ నంబరు నమోదు చేసి ఉచిత లాకర్లు, ఇతర సౌకర్యాలను పొందవచ్చు.

**సిఆర్‌ఒ సమీపంలోని పిఎసి1:** గోవర్ధన్ సత్రం ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో నాలుగుహాళ్లు, 1,256 లాకర్లు ఉన్నాయి. ప్రస్తుతం పునరుద్ధరణ పనుల కారణంగా 870 లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అన్నప్రసాదం సౌకర్యం ఉంది.

**పిఎసి 2 (మాధవ నిలయం):** బాలాజీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ సముదాయంలో 12 హాళ్లు, 3,300 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రం, విశ్రాంతి సదుపాయాలు కల్పించబడ్డాయి.

**పిఎసి 3:** జీఎన్సీ టోల్ గేట్ నుండి రాంభగీచా బస్ స్టాండ్‌కు వెళ్లే ఔటర్ రింగ్ రోడ్డులో ఉన్న ఈ భవనంలో 9 హాళ్లు, 1420 లాకర్లు ఉన్నాయి. తలనీలాలు సమర్పించే సదుపాయం, విశ్రాంతి సౌకర్యం కలదు.



**పద్మనాభ నిలయం:** బాలాజీ బస్ స్టాండ్ లోపల ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో మూడు హాళ్లు, 960 లాకర్లు ఉన్నాయి. ఇక్కడ విశ్రాంతి, లాకర్, స్నాన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

**పిఎసి5 (వేంకటాద్రి నిలయం):** భక్తుల సౌకర్యార్థం నిర్మించిన ఈ ఆధునిక సముదాయాన్ని 2025 సెప్టెంబర్ 25న ప్రారంభించారు. ఈ భవనంలో 16 హాళ్లు, 2400 లాకర్లు ఉన్నాయి. అన్నప్రసాదం, తలనీలాలు సమర్పణ, ప్రథమ చికిత్స, విశ్రాంతి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి.

**భక్తులకు అందుబాటులో 9,336 ఉచిత లాకర్లు:** తిరుమలలోని ఈ ఐదు యాత్రికుల వసతి సముదాయాలన్నింటిలో కలిపి మొత్తం ఉన్నాయి. భక్తులు తమ విలువైన వస్తువులను భద్రపరచుకోవడానికి వీటిని వినియోగించుకోవచ్చు. ఈ కేంద్రాలలో ఉచిత వేడి నీటి స్నాన గదులు, మరుగుదొడ్లు, చాపలు, రగ్గులు, అన్నప్రసాదం, తలనీలాలు సమర్పించే సదుపాయం, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులు లాకర్లు ఖాళీ చేసి, తీసుకున్న చాపలు, రగ్గులు తిరిగి అప్పగించాల్సి ఉంటుంది. భక్తులు ఈ యాత్రికుల వసతి సముదాయాలను వినియోగించుకుని స్వామివారి దర్శనాన్ని సుఖసంతోషాలతో పూర్తి చేసుకోవాలని, దర్శనం అనంతరం గదులు, లాకర్లు వెంటనే ఖాళీ చేసి ఇతర భక్తులకు కూడా అవకాశం కల్పించాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వం
క్రీడల విభాగం
(యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధీనంలోని ఒక స్వతంత్ర సంస్థ)
(మానవ వనరుల డివిజన్-II)

జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం
కాంప్లెక్స్, (ఈస్ట్ గేట్-10)
లోధి రోడ్, న్యూఢిల్లీ-110003

F.No. 01-04001(03)/1/2026/262 తేది: 30.04.2026

సవరణ

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో అసిస్టెంట్ డైరెక్టర్ యొక్క ఉద్యోగానికి డిప్యూటేషన్ ప్రాతిపదికపై నియామకం-గురించి దరఖాస్తుల యొక్క దాఖలు కొరకు ముగింపు తేదీ 15 రోజుల పొడిగింపు

యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ (MYAS) అధీనంలోని ఒక స్వతంత్ర సంస్థ అయిన SAI, 1860, సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం క్రింద నమోదైన సంస్థ డిప్యూటేషన్ ప్రాతిపదికపై అసిస్టెంట్ డైరెక్టర్ యొక్క ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతోంది. సమ సంఖ్య తేదీ 23.03.2026 యొక్క ప్రకటనకు కొనసాగింపుగా అసిస్టెంట్ డైరెక్టర్ యొక్క ఉద్యోగానికి దరఖాస్తుల దాఖల కొరకు ముగింపు తేదీ (15.05.2026 వరకు) (సా.05.00 గం.) ఇందుమూలముగా పొడిగించడమైనది. మిగిలిన క్లాజ్‌లు చెల్లుబాటులోనే ఉంటాయి.

అన్ని విధాలా సక్రమంగా పూర్తి చేసిన దరఖాస్తులు డైరెక్టర్ (HRD-II) రూమ్ నం.210, 2వ అంతస్తు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం, (గేట్-10) లోధి రోడ్, న్యూఢిల్లీ-110003 యొక్క కార్యాలయానికి 15.05.2026న లేదా ముందు లేదా ఆన్‌మెయిల్: "recruitment.cell.sai@gov.in" కు చేరవలెను. వివరాలు మరియు దరఖాస్తు ఫారం యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ యొక్క వెబ్‌సైట్ www.yas.nic.in మరియు SAI అనగా www.sportsauthorityofindia.nic.in పై అందుబాటులో ఉన్నాయి.

డిప్యూటీ డైరెక్టర్ (HRD-II)
స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా

CBC 47103/11/0011/2627



రాష్ట్ర సచివాలయం ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాలులో ముఖ్యమంత్రి అధ్యక్షతన రెండో రోజు శుక్రవారం జరిగిన 7వ కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ (విశాఖపట్నం-ప్రభాతవార్త)




# దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశ...

## జూన్ 1 నుంచి విశాఖ కేంద్రంగా అధికారిక కార్యకలాపాలు ప్రారంభం కావడం ఆనందదాయకం : ఎంపీ శ్రీభరత్



**విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త :**

దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం, జూన్ ఒకటి నుంచి విశాఖపట్నం కేంద్రంగా అధికారిక కార్యకలాపాలు ప్రారంభంకానుండటం పట్ల విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం లాసన్స్ బే కాలనీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలలో రైల్వే జోన్ సాధన కూడా ఒకటని గుర్తుచేశారు. వాల్తేర్ డివిజన్‌ను పరిరక్షించడంతో పాటు జోన్ ఏర్పాటు కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేసిందన్నారు. గత ప్రభుత్వ కాలంలో జోన్ ఏర్పాటుపై చిత్తశుద్ధి కనిపించలేదని విమర్శించిన శ్రీభరత్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యాలయాల కోసం స్థలాల ఎంపిక, పరిశీలనలు పూర్తి చేసి నిర్మాణ పనులు వేగవంతం చేసిందన్నారు. గత పన్నెండు సంవత్సరాల్లో రాష్ట్రానికి లక్ష కోట్ల రూపాయలకు పైగా రైల్వే, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంజూరయ్యాయని తెలిపారు. ట్రాక్ విస్తరణ, విద్యుదీకరణ, కొత్త రైల్వే మార్గాలు, వందే భారత్ రైళ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మీడియా సమావేశం అనంతరం రైల్వే జోన్ సాధన సమితి కన్వీనర్ డి ఆర్ యు సి సి సభ్యులు చలసాని గాంధీ తో సహా పలువురు యూనియన్ నాయకులు ఎంపీ శ్రీ భారతి జోన్ సాధనకు చేసిన కృషిని అభినందిస్తూ సత్కారం చేశారు. బీజేపీ నగర అధ్యక్షులు పరశురామ్, జనసేన పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ శివప్రసాద్ రెడ్డి, జనసేన నాయకులు మద్రివేముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# క్రెడిట్ చోరీ ఎవరిదో ప్రజలు గమనిస్తున్నారు : ఎంపీ శ్రీ భరత్

**విశాఖపట్నం-ప్రభాతవార్త**

విశాఖపట్నంలో అభివృద్ధి కార్యక్రమాలపై కొందరు రాజకీయ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై మీడియా సమావేశంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ 8వ పేజీలో









# విధి నిర్వహణలో ఉన్న మత్స్యకారుడిపై దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్‌ను తక్షణమే అరెస్టు చేయాలి



8లో







# కైలాసగిరిపై మహా త్రిశూలం సిద్ధం

## నేడు ప్రారంభం -ఇకపై మరింత ఆకర్షణీయంగా కైలాసగిరి

8లో



# విశాఖ ఉక్కు సీఎండీగా ప్రభాకర్



**విశాఖపట్నం, ప్రభాతవార్త**

విశాఖ ఉక్కు కర్మాగారానికి 18 నెలల తరువాత ఎట్ట కేలకు పూర్తి స్థాయి ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌ను ప్రభుత్వం నియమించింది. ఎన్‌ఎండీసీ స్టీల్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిజేస్తున్న ఎంఎన్‌వీఎస్ ప్రభాకర్‌ను విశాఖ ఉక్కు సీఎండీగా ప్రభుత్వం నియమిస్తూ ఉత్తరువులు జారీ చేసింది. ప్రభాకర్ శ్రీకాకుళం వాసి కావడం విశేషం.గత 18 నెలల నుంచీ విశాఖ ఉక్కుకు సీఎండీని నియమించే విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తూ వస్తున్న విషయం తెలిసిందే.






ong-12_ong-12.qxd 5/8/2026 11:39 PM Page 1



## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

(ఎస్ రాయవరం,మే 8, ప్రభాతవార్త ).

మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమని ఎస్ఐ రమేష్ తెలిపారు. వివరాల్లోకెళితే.. ఎస్ రాయవరం ఎస్సీ కాలనీ చెందిన బండారు చిన్నారి భర్త రాము వాళ్ళ వీధిలో అనారోగ్యంతో ఒక కుర్రోడు చనిపోయాడని, పిల్లలతో ఉన్నటువంటి చిన్నారి ఇంటికి తలుపు తాళాలు వేసుకొని, పక్క వీధిలో వాళ్ళ బంధువులు ఇంటికి వెళ్ళగా, ఆదే రోజు రాత్రి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోని ప్రవేశించి, ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు, చిందర పందరగా పడేసి పర్సులో ఉన్నటువంటి బంగారు పుస్తుల తాడు, వెండి మొలతాడు, బంగారు ఉంగరం, పట్టుకుని పోయారని చిన్నారి రిపోర్ట్ ఇవ్వగా, అదే వీధిలో ఉన్నటువంటి మక్కా నాగసాయి తండ్రి అప్పారావు 19 సంవత్సరములు అను వ్యక్తి దొంగిలించారని, గుర్తించి అతని వద్ద నుండి పోయిన వస్తువులు రికవరీ చేసి,కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించమన్నారు.

## అక్రమంగా పశువులు రవాణా.. తరలిస్తున్న వ్యాన్ సీజ్.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)





గుట్టు గుట్టు చప్పుడు కాకుండా జాతీయ రహదారిపై అక్రమంగా వస్తువులు రవాణా చేస్తున్న వాహనాలను పోలీసులు పట్టుకున్నారు.సిఐ జూ రెడ్డి మురళి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం రాత్రి మండలం లోని ఉపమాక శివారు సారిపల్లివాణిపాలెం గ్రామ సమీపంలో పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించామని తెలిపారు. మూడు బొలెరో వాహనాలలో ఎటువంటి అనుమతులు లేకుండా, పశువులకు ఆహారం నీరు ఇవ్వకుండా అమానుషంగా బంధించి అక్రమంగా రవాణా చేస్తున్న 36 పశువులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. అక్రమంగా పశువులు రవాణా చేస్తున్న మూడు బొలెరో వాహనాల డ్రైవర్లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. రక్షించబడిన పశువులను సంరక్షణ నిమిత్తం పాయకరావుపేట పశువుల మార్కెట్‌కు అప్పగించమని ఈ గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా తరలిస్తున్న వాహనాలపై నిరంతరం నిఘా ఉంటుందని సీఐ శుక్రవారం తెలిపారు.

## ఘనంగా సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం



( నక్కపల్లి,ప్రభాతవార్త)

మండలం లోని చిన దొడ్డిగల్లు గ్రామం కమ్మ వీధిలో కొలువైన వినాయక ఆలయ 23వ వార్షికోత్సవం శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులు వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు, గణపతి హోమం నిర్వహించారు. ఆలయము వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ

(ఎస్ రాయవరం,మే 8, ప్రభాతవార్త)



మండలంలోని ఎస్ రాయవరం, ధర్మవరం అగ్రహారం,భీమవరం,దార్ల పూడి.. యస్. రాయవరం గ్రామ పంచాయతీలలో అమలు జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వచ్ఛ ఆంధ్రా సాధనలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించాలని.. తడి చెత్తను సంపద తయారీ కేంద్రం వద్దకు తరలించి సేంద్రీయ ఎరువు తయారు చేయాలన్నారు. తద్వారా పంచాయతీలకు ఆదాయ వనరులు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. పొడి చెత్తను స్వచ్ఛ రథం నిర్వాహకులకు అందించడం ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందని,ఈ రెండు ప్రక్రియల ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, నాయకులు సుంకర శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సత్కారం

(నక్కపల్లి/ అడ్డరోడ్డు, ప్రభాతవార్త)




పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించి నక్కపల్లి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు చైర్మన్ శ్రీను ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా సత్కరించారు. ఊహించిన విధంగా ఈ ఏడాది మంచి ఫలితాలు తీసుకొచ్చారని కృషిచేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు వెంకటేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ దేశం అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, కొప్పిశెట్టి వీరబాబు, పచ్చిపులుసు నాగేశ్వరరావు ,బద్రి, ఉపాధ్యాయులు టివి రమణ తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## పూడికతీత పనులను పరిశీలించిన ఎంపిడిఓ లవరాజు

పాయకరావుపేట రూరల్, మే 8, ప్రభాతవార్త



మండలంలోని సీతారాంపురం భూమి కాలువలో జలధార, జలహారతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పూడికతీత పనులను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అడపా లవరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులకు చలువ పందిర్లు, మంచినీటి సరఫరా, ప్రధమ చికిత్స పెట్టె, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు.

## నక్కపల్లిలో హాకీ క్రీడాకారులకు ప్రత్యేక వేసవి..

క్రీడ శిక్షణకు విశేష స్పందన.. ఏర్పాట్లపై స్పందన.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



నక్కపల్లి కేంద్రంగా హాకీ క్రీడాకారులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా శిక్షణకు విశేష స్పందన లభించింది. నక్కపల్లి లో జరుగుతున్న వేసవి ప్రత్యేక హాకీ శిక్షణా శిబిరాన్ని జిల్లా క్రీడా అథారిటీ అధికారిణి పూజారి శైలజ శుక్రవారం సందర్శించారు. ఈ మేరకు హాకీ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న శిక్షణ, ఆయా ప్రాంతాల నుంచి హాకీ శిక్షణ కు వచ్చిన క్రీడాకారులతో మాట్లాడారు. క్రీడాకారుల కోసం నక్కపల్లిలో ఏర్పాటుచేసిన వసతి గదులు, భోజనశాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాన్ని జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో



జరుపబడుతున్నాయని, ఈ శిక్షణ లో భాగంగా క్రీడాకారులకు ప్రత్యేకమైన ఆటలో మెలుకువలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. స్థానిక బిఎస్ హాకీ క్లబ్ సభ్యులు తో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం, క్లబ్ ఫౌండర్ సూరిబాబు,సహకారం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాంబాబు, బియస్ హాకీ క్లబ్ కార్యదర్శి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.వి.ఆర్.కు జాతర మహోత్సవ ఆహ్వానం

అనకాపల్లి, మే8:(ప్రభాత వార్త)



మండలంలోని కొత్తూరు నరసింగరావుపేట గ్రామంలో వెలసిన మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవ అత్యంత వైభవంగా జరుగనుంది. ఈ వేడుకల్లో భాగంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త ముత్యాల వెంకటేశ్వరరావు( ఎం.వి.ఆర్) ని మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బల్లిన లక్ష్మీభాయ్ శుక్రవారంకలిసి ఆహ్వానించారు.అమ్మవారి జాతర ప్రాముఖ్యతను వివరించిన లక్ష్మీభాయ్, ఈ నెల 10న ఆదివారం జరిగే ఘటాల ఊరేగింపు అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి శ్రీనివాసరావు బిజెపి అనకాపల్లి అసెంబ్లీ కో కన్వీనర్, బలే నా నర్సింగరావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అటల్జీ మండలం తదితరులు పాల్గొన్నారు.

## గూడుపమ్మను దర్శించుకుని సీనియర్ జర్నలిస్ట్

### ఆలయం అద్భుతంగా ఉంది: పివి సత్యనారాయణ రావు

(నక్కపల్లి, ప్రభాతవార్త)



సీనియర్ జర్నలిస్ట్, మూడు పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ జర్నలిస్ట్ పురస్కారం పొందిన పీవీ సత్యనారాయణరావు నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మతల్లిని దర్శించుకున్నారు. ఇటీవల కాలంలో రేబాక (ఆలయానికి వెళ్లే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మండుటెండల్లో సైతం వాతావరణం ఎంతో చల్లగా వుంటుంది. పచ్చని ప్రకృతి వనాల మధ్య విశాలమైన స్థలంలో అమ్మవారి ఆలయం అలరారుతోంది. భక్తులతో పాటు, ఆలయానికి వచ్చే వీఐపీల తాకిడి కూడా పెరుగుతోంది. నర్సీపట్నంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ పీవీ సత్యనారాయణరావు, రమాకుమారి దంపతులు, కుటుంబసభ్యులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఎన్నో విశిష్ట లతో మారుమూల ప్రాంతంలో ఇటువంటి ఆలయాన్ని నిర్మించడం చాలా గొప్పగా వుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఆలయంలో వున్న అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరిరాజు ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ సత్యనారాయణరావు దంపతులకు పూజల నంతరం అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ చాలా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ఆలయం అద్భుతంగా వుందని, భవిష్యత్ లోఈ ఆలయానికి రికార్డు స్లాం మీలో భక్తులు తరలివస్తారని ఆయన అభిప్రాయపడ్డారు.

## సోలార్‌తో విద్యుత్ బిల్లుల తగ్గింపు

- అదనపు విద్యుత్‌ను విక్రయించే అవకాశం
- పీఎం సూర్య ఘర్ యోజనపై విస్తృత ప్రచారం

నక్కపల్లి, మే 8, ప్రభాతవార్త



విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్లపై రాయితీపై లభించే సోలార్ రూఫ్ టాప్ లను నిర్మించుకోవాలని, దీనివల్ల విద్యుత్ బిల్లుల నుంచి చాలా ఉపశమనం కలుగుతుందని నక్కపల్లి మండలం ఏపీ ట్రాన్స్కో ఏఈ కె.సత్యనారాయణ చెప్పారు. శుక్రవారం రాత్రి ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో పలు చోట్ల పీఎం సూర్య ఘర్ యోజన పథకంపై విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందుకు సంబంధించి పలువురు వినియోగదారులకు అవగాహన కల్పించారు. వారి సందేహాలను ఏఈ సత్యనారాయణ నివృత్తి చేశారు. సోలార్ రూఫ్టప్ల కరపత్రాలను పంపిణీ చేశారు. ఒక్కసారి పెట్టుబడితో వినియోగదారులు 20 ఏళ్ల వరకూ అవసర మైన విద్యుత్ ను వినియోగించుకోవడంతో పాటు, వాడుకోగా మిగిలిన అదనపు విద్యుత్ ను సంస్థకు విక్రయించి తిరిగి ఆదాయం పొందవచ్చునని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ గురించి వివరించారు. కార్యక్రమంలో శివాలయం మాజీ చైర్మన్ సీహెచ్ వీ రావు, రాజయ్యపేట స్కూల్ హెచ్ఎం డీవీఎస్ రావు, హెల్త్ సూపర్వైజర్ పి.రాముడు, గోర్స శ్రీనివాసరావు, ఎన్నేటి రాజు, లైన్మెన్ జీవీవీ నాగేంద్ర, సిబ్బంది సీహెచ్ చైతన్య, యు.తేజ, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మడకొండమ్మ అమ్మవారి జాతర ఏర్పాట్లపై సమీక్ష

- జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ

పాడేరు,మే8, ప్రభాతవార్త:

పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జాతర ఏర్పాట్లపై అన్ని శాఖలజిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె కీలక సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కాకుండా చూడాలని,ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం చలువ పందిళ్లు, క్యూ లైన్లలో మంచినీటి సౌకర్యం నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. జాతర ప్రాంగణంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి. తగినన్ని తాత్కాలిక మరుగుదొడ్లు



ఏర్పాటు చేయడంతో పాటు, వైద్య శిబిరాలను 24 గంటలూ అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కి ఆదేశించారు. రవాణా పార్కింగ్, భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులను నడపాలని, వాహనాల పార్కింగ్ విషయంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీసు శాఖను ఆదేశించారు. విద్యుత్ సరఫరా, జాతర జరిగే 3 రోజుల్లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను ఉండే విధంగా చూడాలన్నారు . రాత్రి వేళల్లో తగినంత వెలుతురు ఉండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, భక్తుల భద్రత ,తోపులాటలు జరగకుండా పటిష్టమైన బారికేడ్ల నిర్మాణం చేపట్టాలని, సిసి కెమెరాల ద్వారా నిఘా ఉంచాలని సూచించారు. భక్తుల రద్దీ ఉన్న సెంటర్లలో ఎల్ఈడీలు ఏర్పాటు చేయాలని సూచించారు. “అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడటమే మన ప్రాధాన్యత. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంస్కృతి కార్యక్రమాల నిర్వహణ, స్టేజ్ ఏర్పాట్లు, కళాకారులకు వసతి ఏర్పాటు, జిల్లా ప్రగతిపై వివిధ శాఖల ఏర్పాటు చేసే ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాట్లు పై సమంత శాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు, అందుకు సంబంధించి 3 స్విఫ్ట్ డ్యూటీల వివరాలపై ఆరా తీశారు. కంట్రోల్ రూమ్ లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే ఎక్కడ ఏ సంఘటన జరిగినా వెంటనే సంబంధిత పోలీస్ రెవెన్యూ శాఖలకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ, ఏ ఎస్ పి, ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు గిడ్డి ఈశ్వరి,జిల్లా రెవెన్యూ అధికారి ఎంవి ఎస్ లోకేశ్వరరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సిఐ శంకరరావు

(పాయకరావుపేట, ప్రభాత వార్త )



వాహనదారులకు పాయకరావుపేట సిఐ సాకేటి శంకరరావు శుక్రవారం కౌన్సిలింగ్ ఇచారు. పట్టణంలోని తాండవ జంక్షన్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలో భాగంగా హెల్మెట్లు లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి, మైనర్లుకు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ ఇచ్చి చలాన్లు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జుత్తు పురుషోత్తం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

7వ పేజీ తరువాయి ..

## క్రెడిట్ చోరీ ఎవరిదో ప్రజలు గమనిస్తున్నారు..

స్పందించారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తూనే తర్వాత అదే పనులకు తమదే క్రెడిట్ అంటూ ప్రచారం చేయడం విచారకరమన్నారు. విశాఖపట్నానికి పెట్టుబడులు, ఐటీ సంస్థలు, అంతర్జాతీయ ప్రాజెక్టులు రావడానికి ప్రభుత్వం కృషి చేస్తుంటే, వాటిని అడ్డుకునేందుకు గత ప్రభుత్వ నాయకులే అనేక సందర్భాల్లో కోర్టు కేసులు వేసారని ఆయన పేర్కొన్నారు. గూగల్ డేటా సెంటర్‌కు భూముల కేటాయింపుపై, లులు మాల్ ప్రాజెక్టుపై, ఐటీ కంపెనీలకు భూముల కేటాయింపులపై కూడా అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. అన్ని అవరోధాలను అధిగమించి ప్రభుత్వం ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తుంటే, అదే పనులకు తర్వాత తామే కారణమని కొందరు మీడియా ముందుకు రావడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.“ఏ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరుగుతోంది? ఎవరి పాలనలో ప్రాజెక్టులు అమలవుతున్నాయి? అన్నది ప్రజలకు స్పష్టంగా తెలుస్తోంది. క్రెడిట్ ఎవరికివ్వాలో ప్రజలే నిర్ణయిస్తారు” అని శ్రీ భరత్ స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విశాఖపట్నానికి ఏమి జరిగిందో, ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వ హయాం లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతున్నాయో ప్రజలు చూస్తున్నారని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రచారం కోసం కాకుండా ప్రజల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, వాస్తవాలను ప్రజలు బాగా అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. విశాఖపట్నాన్ని దేశంలో ప్రముఖ ఆర్థిక, ఐటీ,పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎంపీ శ్రీ భరత్ అన్నారు.

## విధి నిర్వహణలో ఉన్న మత్స్యకారుడిపై దాడి

విశాఖపట్నం ప్రభాతవార్త

నర్సీపట్నంలోని సృష్టి క్షేత్రం వద్ద వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మత్స్యకారుడు పడాల చినరమణపై మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, ఆయన అనుచరులు విచక్షణారహితంగా కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనపై మత్స్యకార సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ దాడిలో చినరమణ కాలర్ బోన్ ఫ్రాక్చర్ కాగా, ఆపరేషన్ అనంతరం శుక్రవారం కొత్త లక్ష్మీపురంలోని (కేఎల్ పురం) తన నివాసానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ చైర్మన్ గనగళ్ల వివేక్, ఇతర మత్స్యకార సంఘాల నాయకులు ఆయన ఇంటికి వెళ్లి బాధితుడిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వివేక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న సాటి మత్స్యకారుడిపై కర్రలతో పాశవికంగా దాడి చేసిన మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను తక్షణమే అరెస్టు చేయాలని తీవ్ర స్థాయిలో డిమాండ్ చేశారు. అధికారం పోయినా ఆయనలో ఇంకా అహంకారం తగ్గలేదని, చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని ప్రాణాపాయ స్థితిలోకి నెట్టడం దారుణమని మండిపడ్డారు. ప్రస్తుతం ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయిస్తున్నారని, న్యాయస్థానాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ దాడి తీవ్రతను పరిగణనలోకి తీసుకొని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనకు బెయిల్ మంజూరు చేయకూడదని కోరారు. ఆయన ఎక్కడ దాక్కున్నా సరే పోలీసులు వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు. బాధితుడి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అండగా నిలవాలని, ఇంటర్మీడియట్ చదివిన చినరమణ కుమార్తెకు ఉన్నత విద్యావకాశాలు కల్పించి ఆదుకోవాలని వివేక్ విజ్ఞప్తి చేశారు. ఒకవేళ బాధితుడికి సరైన న్యాయం జరగని పక్షంలో, దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకారులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో నేషనల్ ఫిషర్మెన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసుపల్లి అప్పారావు, నర్సీపట్నం మత్స్యకార సంఘం అధ్యక్షులు గురవయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కైలాసగిరిపై మహా త్రిశూలం సిద్ధం

(ప్రభాతవార్త విశాఖపట్నం)

విశాఖ నగరంలోని కైలాసగిరి మరింత ఆధ్యాత్మిక, పర్యాటక ఆకర్షణగా మారనుంది. కైలాసగిరిపై నిర్మించిన భారీ ఢమరుకంతో కూడిన త్రిశూలం శనివారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. సుమారు 65 అడుగుల ఎత్తుతో, 10 అడుగుల ఎత్తు, 18 అడుగుల వెడల్పు కలిగిన ఢమరుకంతో ఈ త్రిశూలాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. ఉత్తరాంధ్ర పర్యాటకాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకున్నట్లు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. శుక్రవారం కైలాసగిరిపై పనులను అధికారులతో కలిసి పరిశీలించిన ఆయన, ఈ మహత్తర నిర్మాణాన్ని ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించాలని కోరారు. ఇప్పటికే జిప్ లైనర్, స్కై సైక్లింగ్, తెలుగు మ్యూజియం, రోప్‌వే, గ్లాస్ బ్రిడ్జ్ వంటి ఆకర్షణలతో ప్రసిద్ధి చెందిన కైలాసగిరికి ఈ భారీ త్రిశూలం మరో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యదర్శి మురళీకృష్ణ, డిఎఫఓ శిరీష, ఏసీపీ అన్నేపు నరసింహమూర్తి, ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## అరకు కాఫీ అంతర్జాతీయ బ్రాండ్

**పాడేరు,మే8, ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కలెక్టర్ల సదస్సులో భాగంగా అరకు కాఫీ, సేంద్రియ వ్యవసాయంపై కీలక దిశానిర్దేశం చేశారు. అల్లూరి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం కీలక ప్రణాళికలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి షాంతి మధ్య జరిగిన చర్చలో జిల్లాను ఖిప్రకృతి వ్యవసాయ కేంద్రంఖిగా మార్చడానికి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడు సూత్రాల వ్యూహం: వాణిజ్య పంటలన్నింటినీ ప్రకృతి వ్యవసాయం, సర్టిఫికేషన్ (ధృవీకరణ), మరియు ట్రేసిబిలిటీ (అనుసంధానం) అనే మూడు అంశాలతో ముడిపెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. అనుకూల వాతావరణం: ఏజెన్సీ ప్రాంతంలోని మైక్రో క్లైమేట్ (సూక్ష్మ వాతావరణం) ఈ పంటలకు పెద్ద వరమని, దీనిని పూర్తిగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. పంటల వైవిధ్యం, జిల్లాలో ఇప్పటికే పండుతున్న కాఫీ, పసుపు, మిరియాలు, అనాస పంటలతో పాటు మరికొన్ని కొత్త రకాలను సాగు చేయాలని చర్చించారు. జిల్లా కలెక్టర్ ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న అవకాడో, లిచీ, రాంబుటాన్ మరియు కుంకుమపువ్వు (శాఫ్రాన్) గురించి వివరించారు. వాల్యూ అడిషన్ (విలువ జోడింపు) పండించిన పంటను నేరుగా అమ్మకుండా, దానికి మెరుగులు దిద్ది (ప్రాసెసింగ్) అమ్మడం ద్వారా రైతులకు ఎక్కువ లాభం వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం నర్సీపట్నం వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాలో సాగు చేయదగ్గ ముఖ్యమైన పంటలు:పంట రకం ఉదాహరణలు సాంప్రదాయ పంటలు కాఫీ, పసుపు, నల్ల మిరియాలు, అనా సకొత్త రకం పండ్లు అవకాడో, లిచీ, రాంబుటాన్ విలువైన పంటలు కుంకుమపువ్వు (ప్రయోగాత్మకంగా)

అరకు కాఫీ, అంతర్జాతీయ బ్రాండ్ : ముఖ్యమంత్రి అరకు కాఫీని ప్రపంచ స్థాయి బ్రాండ్‌గా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. విస్తరణ: రాబోయే 4 ఏళ్లలో కాఫీ సాగును అదనంగా 1 లక్ష ఎకరాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ 2.5 లక్షల ఎకరాలతో దేశంలోనే మూడవ స్థానంలో ఉంది. ఈ విస్తరణ పూర్తయితే తమిళనాడును అధిగమించి రెండవ స్థానానికి చేరుకుంటుంది. నాణ్యతలో అరకు కాఫీ 100 సేంద్రియ పద్ధతిలో నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. మార్కెటింగ్: అంతర్జాతీయ కంపెనీలను అరకుకు రప్పించి, అక్కడి నుంచే నేరుగా ఎగుమతులు జరిగేలా చూడాలని సూచించారు.

ప్రకృతి వ్యవస్నాయ: జిల్లాను ప్రకృతి వ్యవసాయానికి హబ్‌గా మార్చాలని సీఎం పిలుపునిచ్చారు. 100 ప్రకృతి వ్యవసాయం: మెంటరింగ్: జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించడానికి రైతులకు, రైతు సాధికార సంస్థ (ఆర్ వైఎస్ఎస్ )ల ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయుటకు అవసరమైన శిక్షణలు ఇచ్చి, సేంద్రియ పంటల సాగును చేపట్టి , ఇతర ప్రాంతాల వారికి కూడా ఏఎస్ఆర్ జిల్లా ఒక మార్గదర్శిగా నిలిచేలా చూడాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

బీజామృతం: విత్తన శుద్ధి కోసం ఆవు పేడ, మూత్రం వంటి మిశ్రమాలను వాడటం

జీవామృతం: భూమిలో సూక్ష్మజీవుల సంఖ్యను పెంచి, మొక్కలకు పోషకాలు అందేలా చేయడం. ఆచ్ఛాదన నేలలో తేమ తగ్గకుండా ఎండిన ఆకులు లేదా గడ్డితో కప్పి ఉంచడం. వావసా నేలలో గాలి మరియు తేమను సమతుల్యం చేయడం. మొదలగు పద్ధతులను అవలంబించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆధారిత ప్రకృతి వ్యవసాయ(ఏపీసిఎన్ ఎఫ్ )జిల్లాగా అల్లూరి సీతారామరాజు జిల్లాను తీర్చిదిద్దాలన్నారు.

ఉద్యానవన అభివృద్ధి: నర్సరీ స్థాయి నుండి మార్కెటింగ్ వరకు ప్రతి దశలోనూ శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించారు. ౖతు సాధికార సం స్థఅనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఒక లాభాపేక్ష లేని సంస్థ. ఇది రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టును అమలు చేసే ప్రధాన విభాగంగా గతంలో దీనిని ఖిపెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంఖి అని పిలిచేవారు. రాష్ట్రంలోని 60 లక్షల మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి, వారిని పూర్తిస్థాయిలో రసాయన రహిత సాగు వైపు మళ్లించడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి విజన్ ప్రకారం, అరకు కాఫీ కేవలం ఒక పానీయం మాత్రమే కాదు, అది ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాల ఆర్థిక స్వయం సమృద్ధికి ప్రతీకగా నిలవబోతోంది. ఏఎస్ఆర్ జిల్లాలో అగ్రిటూరిజం అభివృద్ధి ప్రణాళికలు తదితర అంశాలపై చర్చించారు. టాప్ 10 పంటలను గుర్తించి, వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో సాగు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్‌ను ముఖ్యమంత్రి కలెక్టర్‌ను ఆదేశించారు.

## జనగణన విజయవంతం చేయాలి

**- వివరాలను నమోదు చేసుకున్న వెన్నా శ్రీరామమూర్తి**

**గాజువాక, మే 08,ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 16వ జనాభా గణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం గాజువాకలో ఆయన తన నివాసానికి వచ్చిన ఎన్యుమరేటర్లకు కుటుంబ వివరాలను అందజేసి, జనాభా గణనలో పేరు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ చరిత్రలో తొలిసారిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ గణన ప్రక్రియ అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రజలు తమ ఇళ్లకు వచ్చే సిబ్బందికి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి సహకరించాలని కోరారు. జనాభా, విద్య, ఉపాధి మరియు ఆర్థిక స్థితిగతుల ఆధారంగానే ప్రభుత్వం భవిష్యత్ సంక్షేమ పథకాలను, అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తుందని ఆయన వివరించారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి సమాచారం ముఖ్యమని, ఏ ఒక్కరూ విస్మరించకుండా సామాజిక బాధ్యతగా వివరాలను నమోదు చేయించుకోవాలని శ్రీరామమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గణాంక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెడ్డ భూమి కబ్జాపై ఉక్కు చర్యలు!

*- ప్రభాతవార్త కథనానికి స్పందించిన రెవెన్యూ యంత్రాంగం*

*- కంటైనర్‌ను తొలగించిన అధికారులు.. కబ్జాదారులకు హెచ్చరిక*

**గాజువాక, మే 08,ప్రభాత వార్త:**



గాజువాక 65వ వార్డు వికాస్ నగర్ గెడ్డ సమీపంలో ప్రభుత్వ భూమి కబ్జాపై ఖిప్రభాతవార్తఖిలో ప్రచురితమైన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తెచ్చింది. స్టీల్ ప్లాంట్ భూమిని కబ్జా చేస్తూ రాత్రికి రాత్రే కంటైనర్ వేసిన ముఠా ఉదంతంపై విశాఖ ఉక్కు రెవెన్యూ అధికారులు శుక్రవారం వేగంగా స్పందించారు. విశాఖ ఉక్కు భూసేకరణ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తూ ఏర్పాటు చేసిన కంటైనర్‌ను, ఇతర అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు అక్కడ తిరిగి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి, ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. విశాఖ ఉక్కు కర్మాగారానికి చెందిన భూములను ఆక్రమిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ భూమిపై కన్ను వేసే కబ్జాదారులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అధికారుల మెరుపు చర్యతో వికాస్ నగర్ పరిసరాల్లో భూకబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో అధికారులు ప్రదర్శించిన చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విజయ రాఘవస్వామికి భక్తిశ్రద్ధలతో సారే సమర్పణ

**గాజువాక, మే 08,ప్రభాతవార్త**

జీవీఎంసీ 69వ వార్డు తుంగలం గ్రామంలోని శ్రీ విజయ రాఘవస్వామి ఆలయంలో పుష్కర పట్టాభిషేక మహోత్సవాలు రెండో రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళలు మేళతాళాలతో కాలనీ నుండి ఊరేగింపుగా వచ్చి స్వామివారికి పట్టువస్త్రాలు, సారే సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలు సామూహిక కుంకుమార్చన, లలితా సహస్రనామ పఠనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకి గోవిందరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం సభ్యులు, గ్రామా భివృద్ధి కమిటీ ప్రతినిధులు, పురోహితులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి**

**విశాఖపట్నం, మే 8 ప్రభాతవార్త**



జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమన్వయ సమీక్ష సమావేశంలో జిల్లాలో మే 21 నుండి జూన్ 2 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా, ఎటువంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరాల పబ్లిక్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్, టాయిలెట్లు, డెస్కులు, ఫర్నిచర్ తదితర మౌలిక సదుపాయాలు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలోని జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రతి కేంద్రంలో అత్యవసర మందులు, ప్రథమ చికిత్స సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ప్రశ్నపత్రాలు జవాబు పత్రాల రవాణా ప్రక్రియను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేక బస్సు సౌకర్యాలు కల్పించాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ పి. మురళీధర్, జిల్లా వొకేషనల్ ఎడ్యుకేషన్ అధికారి పి. ఉమారాణి, జివిఎంసి, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, ఏపీఎస్ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 10 నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు

**విశాఖపట్నం మే 8 ప్రభాతవార్త**



జాతీయ రహదారి సూర్యా నగర్ 2లో వేంచేసి ఉన్న శ్రీ యోగ సిద్ధాంజనేయస్వామి వారి ఆలయంలో ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో హనుమజ్జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు తెలిపారు . 10వ తేదీ ఉదయం 6 గంటల 30 నిమిషాలకు స్వామివారి దర్శనం 7 గంటలకు విశ్వక్సేన ఆరాధన , పుణ్యాహవాచనం , రుత్విక్ వరుణ , మత్సంగ్రహణం , అంకురార్పణ , అగ్ని ప్రతిష్ట , హోమములు జరుగును .అదే రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు అష్టోత్తర కలశారాధన ( 108 కలశాలకు పూజ ) ప్రసాద వితరణ జరపబడును 11వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు పంచామృత అభిషేకము అష్టోత్తర శతకలశ స్నపనం అర్చన , తీర్థ గోష్టి ప్రసాద వితరణ సాయంత్రం 5 గంటల 5నుండి 8 గంటల వరకు సామూహిక సుందరకాండ పారాయణం తమలపాకులతో అర్చన విశేష హోమములు ప్రసాద వితరణ జరుపబడును 12వ తేదీ ఉదయం హనుమజ్జయంతి రోజున మంగళధ్వని , సుప్రభాత సేవ విశేష అలంకరణ , స్వామివారి దర్శనం హోమములు పూర్ణాహుతి అనంతరం లోక కళ్యాణార్థం శ్రీ సీతారామ కళ్యాణం , హనుమాన్ చాలీసా పారాయణ మహా అన్న ప్రసాద వితరణ జరుపబడును అదే రోజు సాయంత్రం 6 గంటలకు సింధూరంతో అర్చన , సహస్రనామార్చన , భజనా నంద హారతి , తీర్థగోష్టి ప్రసాద వితరణతో హనుమజ్జయంతి జయంతి ఉత్సవాలు ముగిస్తాయి . కావున భక్త మహాశయులు యావన్మంది శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహించే హనుమజ్జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపను పొందమని కోరారు . కార్యక్రమంలో పాల్గొన తలచినవారు నేరుగా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులను సంప్రదించవలెను .

## విశాఖ వ్యాలీ జంక్షన్ లో రోడ్డు ప్రమాదం..

**- బస్ ఢీకొని విద్యార్థిని మృతి**

**ఆరిలోవ, మే 8, ప్రభాతవార్త**



గీతం ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న ఒక యువతి జూ పార్క్ దాటిన తర్వాత విశాఖ వేలి జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన ఇలా ఉన్నాయి... నీలపు ప్రవళిక(22) అనే యువతి గీతం ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తుంది. విధులు ముగించుకొని గురువారం సాయంత్రం ఎండాడ నుండి డైరీ ఫార్మ్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా జూ పార్క్ దాటిన తర్వాత విశాఖ వ్యాలీ జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ పడింది. దీనితో ద్విచక్ర వాహనం ఆపగా వెనుక నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బలమైన గాయాలయ్యాయి. దీంతో వాహనదారులు సహాయంతో మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆ యువతి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. మృతురాలు ప్రవల్లిక ఆరిలోవ గాంధీ నగర్ లో నివసిస్తున్నట్లు తెలియజేశారు. దీనితో కుటుంబ సభ్యులు, స్థానికంగా విషాదఛాయలు అలముకున్నాయి.ఆరిలోవ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించినట్లు పేర్కొన్నారు.

## అక్రమ నిర్మాణంపై దేవస్థానం అధికారులు కొరడ

**ఆరిలోవ, మే 8, ప్రభాతవార్త**



జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ ప్రశాంతి నగర్‌లో లక్ష్మణరావు అనే వ్యక్తి తన రేకుల షెడ్డు కు ఆనుకుని ఉన్న పబ్లిక్ రహదారిని ఆక్రమించి భారీ గోడ నిర్మించడంతో సింహాచలం దేవస్థానం అధికారులు చర్యలు తీసుకున్నారు. తమ సిబ్బందితో వచ్చి రహదారిని ఆక్రమించి కట్టిన గోడను కూల్చివేశారు. ఇప్పటికే ఈ రహదారి విషయమై లక్ష్మణరావు కు, వడ్డాది రాజేష్ అనే వ్యక్తికి గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై లక్ష్మణరావు తనను తరచూ వేధిస్తున్నాడంటూ రాజేష్ పీక కోసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ గొడవ ఆరిలోవ పోలీస్ స్టేషన్ వరకు వెళ్ళింది. దీనితో సింహాచలం దేవస్థానం అధికారులు స్పందించి రహదారిలో ఆక్రమించిన భారీ గోడలో పూర్తిగా తొలగించారు. రహదారి ఆక్రమించి నిర్మాణం చేపట్టిన భారీ గోడని దేవస్థానం అధికారులు తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి పాలకమండలి సభ్యురాలిగా స్వరూపారాణి

**గాజువాక, మే 8,ప్రభాతవార్త:**

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా గాజువాకకు చెందిన సీనియర్ టీడీపీ నాయకురాలు కాకి స్వరూపారాణి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును మర్యా దపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పల్లా మాట్లా డుతూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు టీడీపీలో ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని, స్వరూపారాణి సేవలకు గుర్తింపుగా ఈ పదవి దక్కిందని పేర్కొన్నారు. ఆమె భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిం చాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఆమెను అభినందించారు.



## ఫిల్మ్ మేకింగ్‌పై షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ - 2026

**విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త**



హయ్యర్ ఐటీ సొల్యూషన్స్ వారి ప్రొడక్షన్ హౌస్ మరియు టాలెంట్ వేవ్ స్టూడియోస్ ఆధ్వర్యంలో.. తెలుగు సినిమా మరియు క్రియేటివ్ రంగంలో ప్రతిభ చూపించాలని ఆశపడుతున్న యువత కోసం టాలెంట్ వేవ్ స్టూడియోస్ షార్ట్ ఫిల్మ్ పోటీ- 2026ను నిర్వహిస్తోంది. ఈ పోటీ ద్వారా పల్లె జీవన విధానం, సంప్రదాయాలు, సంస్కృతి, అందాన్ని ప్రతిబింబించే సృజనాత్మక కథలను ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం థీమ్‌గా పల్లె సంస్కృతిని ఎంపిక చేయడమైంది పోటీ వివరాలు ఇలా ఉన్నాయి థీమ్: పల్లె సంస్కృతి, వ్యవధి: గరిష్టంగా 3 నిమిషాలు. భాష: తెలుగు, ఎంట్రీ ఫీజు: రూ 1000 చివరి తేదీ: మే 27, 2026. ఈ పోటీలో పాల్గొనేవారు తమ షార్ట్ ఫిల్మ్‌లలో గ్రామీణ జీవితం, ఆచారాలు, భావోద్వేగాలు మరియు పల్లె అందాలను సృజనాత్మకంగా ప్రతిబింబించాలి. కథనం, దర్శకత్వం, నటన, సాంకేతిక నైపుణ్యాల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు. మూడు ఉత్తమ చిత్రాలకు ఆకర్షణీయ బహుమతులు,ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటింగ్‌కు ప్రత్యేక అవార్డులు ఉంటాయి. విజేతలకు భవిష్యత్తులో టాలెంట్ వేవ్ స్టూడియోస్ ద్వారా సినిమాలు మరియు వెబ్ సిరీస్‌లలో అవకాశాలు కల్పించబడతాయి. సినిమాపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను చాటి చెప్పాలని కోరారు . ఎంట్రీలు షార్ట్ ఫిల్మ్‌ను గూగుల్ డ్రైవ్ లింక్ ద్వారా పంపించవచ్చు. వివరాలకు 9032919072 నంబర్ కు ఫోన్ చేయవచ్చు మరియు ఇమెయిల్ : టాలెంట్ వేవ్ స్టూడియోస్ జిమెయిల్ .కంకు కూడా పంపుకోవచ్చు.ఈ సందర్భంగా శుక్రవారం సీతమ్మధారలోని లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆంధ్రా యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు పోటీల లోగోను ఆవిష్కరించారు. వివరాలు హయ్యర్ ఐటీ సొల్యూషన్స్ ఎండీ స్వర్ణలత సీ హెచ్ తెలిపారు.క్రియేటివ్ హెడ్ ఎం. శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ ఫణీంద్ర, ఏకే ఇన్ఫ్రా డైరెక్టర్ అరుణ్ కుమార్, భారత్ సెక్యూరిటీ సర్వీసెస్ ప్రతినిధి దంతేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత, బాల్య వివాహాల నివారణపై అవగాహన

**ఆనందపురం, మే 8, ప్రభాతవార్త**




భీమిలి ప్రాజెక్టు పరిధిలోని లొడగలవానిపాలెం సెక్టార్ రామవరం అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సఖి, యువ గ్రూపులకు చెందిన కిశోర బాలబాలికలకు ఆరోగ్యం, రక్తహీనత (అనీమియా) నివారణపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ పి.వి.వి. రత్నం మాట్లాడుతూ కౌమార దశలో సరైన పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా ఐరన్ అధికంగా ఉండే ఆకుకూరలు, గుడ్లు, పండ్లు వంటి ఆహార పదార్థాలను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణకు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. అనంతరం ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్‌స్టిట్యూషనల్ కేర్) దాసరి చంద్రశేఖర్ కిశోర బాలబాలికలతో పరస్పర చర్చ నిర్వహించి బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టం, చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలు, జీవన నైపుణ్యాల ప్రాముఖ్యతపై వివరించారు. విద్య, ఆరోగ్యంపై సరైన అవగాహనతోనే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నరేంద్ర, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ అంబేద్కర్, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, మార్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఏ డి పరిధిలో నేడు పవర్ కట్

**మాధవధార :మే 8, ప్రభాతవార్త**

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో శాంతి నగర్, ఎన్ ఏ డి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు,విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ 2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో శాంతి నగర్, అంబేద్కర్ నగర్,సంజీవయ్య కాలనీ, నేతాజీ కాలనీ, ఎన్ ఏ డి,శాంతి నగర్, మాధవధార, సీతన్న గార్డెన్స్, తేన్నేట్టి నగర్ శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## నారా లోకేష్ క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్‌ను విజయవంతం చెయ్యాలి- సన్యాసిరావు

**ఆరిలోవ, మే 8, ప్రభాతవార్త**



తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆధ్వర్యంలో ఆరిలోవ 13వ వార్డు పినాకిల్ గ్రౌండ్ నందు జరగనున్న నారా లోకేష్ ఆల్ ఓవర్ వైజాగ్ క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్ ను విజయవంతం చేయాలని వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం విశాఖ తూర్పు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వెలగపూడి ప్రతాపరుద్ర జన్మదినం సందర్భంగా టోర్నమెంట్ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే ప్రతీ టీం ఎంట్రీ ఫీజు 1999/ రూపాయలు ఆర్గనైజర్స్ హరి కిరణ్, పట్టా నూకరాజుకి చెల్లించి పాల్గొనాలని, అలాగే టోర్నమెంట్ విన్నర్స్ కి 70 వేల రూపాయలు, రన్నర్స్ కి 30 వేల రూపాయలు, థర్డ్ ప్రైస్ 15వేల రూపాయలు నగదుతో పాటు ట్రోఫీలు అందించబడతాయి మరిన్ని వివరాలకు ఆర్గనైజర్స్ ఫోన్ నెంబర్లు 8919260307, 9182936079 సంప్రదించాలి కోరారు.

## తుంగలంలో ఆధ్యాత్మిక శోభ.. వైభవంగా పుష్కర పట్టాభిషేక మహోత్సవాలు

**గాజువాక, మే 8,ప్రభాతవార్త**

జీవీఎంసీ 69వ వార్డు తుంగలం గ్రామంలో వెలసిన శ్రీ విజయ రాఘవస్వామి ఆలయంలో పుష్కర పట్టాభిషేక మహోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మిన్నంటాయి. భక్తిశ్రద్ధలతో కుంకుమార్చ నరెండవ రోజు వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. లలితా సహస్రనామ పఠనంతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. లోక కల్యాణార్థం నిర్వహించిన ఈ పూజల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వార్డ్ మాజీ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామివారి పుష్కర పట్టాభిషేక మహోత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.






# అనకాపల్లి జిల్లా ప్రాంత అభివృద్ధికి మరో మైలురాయి

- రాష్ట్రంలో అనకాపల్లి జిల్లాకు అగ్రస్థానం ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల






**అనకాపల్లి మే 8 : (ప్రభాతవార్త)**

రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా ప్రాంతానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అనకాపల్లి రైల్వే స్టేషన్‌లో చర్లపల్లి-అనకాపల్లి-చర్లపల్లి మధ్య నడుస్తున్న ప్రత్యేక ఏసీ రైలును రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్‌గా కొనసాగించేందుకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపిన సందర్భంగా ట్రైన్ నెం. 17054 గల ప్రతి శుక్రవారం నడిచే చర్లపల్లి ఎక్స్‌ప్రెస్ ను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ , శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్య అతిధులు గా మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి , చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్.ఎస్ రాజు , అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ శుక్రవారం సాయంత్రం పచ్చ జెండా ఊపి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్ లు మాట్లాడుతూ ఈ రైలు ప్రతి శుక్రవారం అనకాపల్లి నుంచి చెర్లపల్లి వెళ్లడానికి అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ రాష్ట్రంలో అనకాపల్లి అత్యంత ముఖ్యమైన ప్రాంతంగా అభివృద్ధి సాధిస్తూ ఈ ప్రాంతాన్ని, అనకాపల్లి జిల్లాని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని ఎన్నికల సమయంలో ఎంపీ సీఎం రమేష్ ఇచ్చిన హామీని అమలు చేస్తూ సుమారు 6 లక్షల కోట్లు తో మన అనకాపల్లి జిల్లాలోనే పరిశ్రమలు వస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. అందుకు అనుకూలంగా ఉండే విధంగా అనకాపల్లి అభివృద్ధి చెందుతుంది కాబట్టి అనకాపల్లిలో వందే భారత్ ట్రైన్ కి ఒక హాల్ట్ కూడా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, స్టేషన్ మేనేజర్ సత్య నివాస్ జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుంది- అప్పారావు

**ఎలమంచిలి, మే 08, ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని సోమలింగపాలెం గ్రామంలో డిప్యూటీ డిఇఒ పెన్నాడ అప్పారావు శుక్రవారం ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన ఇస్తున్నారని, పాఠశాలలోని మౌలిక వసతులు కూడా కల్పిస్తున్నామని అన్నారు. ప్రధానంగా పాఠశాలల్లో మంచి నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ఈ ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులను చేర్చే విధంగా సోమలింగపాలెం గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు ఈ డ్రైవ్ లో ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు పదిమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులను గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఒక్క శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సోమలింగపాలెం లో 21 అడ్మిషన్లు జరిగాయని అధికారులు తెలిపారు. ప్రైవేటు పాఠశాల నుండి విద్యార్థులు చేరడం పట్ల డిప్యూటీ డిఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు ఎస్ సూర్యప్రకాష్, పి అరుణ్ కుమార్, పాఠశాల చైర్మన్ పిఎన్ విశ్వేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు బి వి ఎస్ సాయిబాబా, పాఠశాల ఉపాధ్యాయులు మళ్ళ కాశీ విశ్వేశ్వరరావు, కే మృత్యుంజయరావు, సి ఆర్ పి కే కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

## కిశోర వికాసంఆరోగ్య మేళా ..

### అనీమియాపై అవగాహన కార్యక్రమం...

**ఎలమంచిలి, మే 08, ప్రభాతవార్త:**



శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెప్మా కార్యాలయంలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా కిషోర్ బాలికలకు ఆరోగ్యం పోషకాహారం వ్యక్తిగత పరిశుభ్రత అనీమియా నివారణ పై సైకాలజిస్ట్ డాక్టర్ సునీత బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. కిషోర్ బాలికల ఆరోగ్యం ఎలా లో పాల్గొన్న డాక్టర్ సునీత కిషోర్ బాలికలకు అవసరమైన, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలు ప్రాముఖ్యత, హిమగ్లోబిన్ స్థాయిలను పెంచుకునే విధానాల గురించి వివరించారు. మానసిక ఆరోగ్యం, జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం పై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు విజయ లలిత కుమారి, రత్నం, ప్రమీల, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలి సత్య అకాడమీ క్రీడాకారుల ప్రతిభ..

**ఎలమంచిలి, మే08, ప్రభాతవార్త**




రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారులు రెండు బంగారు పతకాలు సాధించారని టైక్వాండో కోచ్ నగి రెడ్డి సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఈనెల 5వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు విజయనగరం లోనీ రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఐదవ ఏపీ కప్ రాష్ట్రస్థాయి ఓపెన్ టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో సత్య టైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ సీనియర్ క్రీడాకారులు ఒక స్వర్ణ పతకాన్ని ,రజిత పతకాన్ని సాధించారని తెలిపారు. సీనియర్ మెన్ 80 కిలోల భాగంలో కొండల రవి బంగారు పతకం సాధించగా, 68 కిలోల భాగంలో సేనాపతి నాగేశ్వరరావుకు రజిత పతకం లభించింది అన్నారు. విజేతలను ఎల మంచిలి టైక్వాండో క్లబ్ అధ్యక్షులు కే జగదీష్ పాల్,సంఘం సభ్యులు క్రీడాకారులు అభినందించారు.

## కౌమార దశ బాలబాలికలకు కిశోర వికాస శిక్ష

**పాయకరావుపేట రూరల్, మే 8, ప్రభాతవార్త :**



అనకాపల్లి జిల్లా, నక్కపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పాయకరావుపేట మండలంలోని పెంటకోట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కౌమార దశ బాలబాలికలకు "కిశోర వికాసం వేసవి శిక్షణ" కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ రంజాన్ బీబీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రంజాన్ బీబీ మాట్లాడుతూ 1 మే 2026 నుండి 9 జూన్ 2026 వరకూ ప్రతీ శుక్రవారం, మంగళవారం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 11 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలబాలికలను కౌమార దశలో ఉన్నవారిగా గుర్తించి, వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక శిక్షణలు నిర్వహిస్తున్నామని చెప్పారు. జీవన నైపుణ్యాలు (లైఫ్ స్కిల్స్), ఆత్మ విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామ స్థాయిలో సంఘాలను ఏర్పాటు చేసి, ప్రతి మంగళవారం, శుక్రవారం బాలబాలికల సమస్యలను తెలుసుకుని వారికి సరైన మార్గదర్శనం అందిస్తున్నట్లు వివరించారు. బాలల రక్షణ, ఆరోగ్యం, విద్య, లింగ సమానత్వం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు జి శివలక్ష్మి, జె సత్యవతి, సిహెచ్ చంద్రమోళి, బాలబాలికలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలి : తహసిల్దార్ లక్ష్మీ

**బుచ్చయ్యపేట, మే 8 ప్రభాత వార్త**



రెవెన్యూ, రెవెన్యూయేతర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన "ఒక నెలఒక గ్రామంనాలుగు దఫాలుగా గ్రామ సందర్శన" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని బుచ్చయ్యపేట తహసిల్దార్ ఎం. లక్ష్మీతెలిపారు. శుక్రవారం ఆమె వివరాలు వెల్లడించారు.ఈ నెలకు మల్లాం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గత గురువారం అన్ని శాఖల అధికారులు గ్రామంలో సమావేశమై ప్రజల నుండి అర్జీలు స్వీకరించినట్లు చెప్పారు. ఈ నెలలో మిగిలిన మూడు గురువారాల్లో కూడా మల్లాం పంచాయతీలోనే అధికారులు పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటారని పేర్కొన్నారు. ప్రజల నుండి అందిన అర్జీలను చివరి వారానికి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు. న్యాయపరమైన చిక్కులు ఉన్నవి, కోర్టు కేసుల్లో పెండింగ్‌లో ఉన్నవి మినహా మిగిలిన పిటిషన్ల పరిష్కారంపై ప్రజలకు స్పష్టత ఇస్తామని చెప్పారు. సమస్యల పరిష్కార దిశగా అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజలు ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.

## ఏపీ వక్స్ బోర్డు ఆధ్వర్యంలో వక్ఫ్ ఎడ్యుకేషనల్ మిషన్ ...

### తాలీం ఏహునర్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రెహమాన్ బాబర్

**కశింకోట, మే 8, ప్రభాతవార్త;**



చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో తాల్నీ... ఏ.. హునర( వక్ఫ్ ఎడ్యుకేషనల్ మిషన్) ప్రభుత్వం ఏర్పాటు చేయడం మైనార్టీల పిల్లలకు గొప్పవరమని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రెహమాన్ బాబర్ అన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకుడదు అనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన. ఆ ఆలోచనలకు రూపం ఇస్తూ విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సూచనలతో కార్పోరేట్ విద్యను అందించి పేద ముస్లిం బిడ్డల జీవితాలను మార్చాలని కంకణం కట్టుకున్న మైనారిటీ శాఖ మంత్రి నాస్యం మొహమ్మద్ ఫరూక్ , ఏపీ వక్స్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ వక్ఫ్ ఎడ్యుకేషన్ మిషన్ ఏర్పాటు చేసి టేలెంట్ టెస్ట్ ఏర్పాటు చేసిన సందర్భంగా బాబర్ మాట్లాడుతూ కార్పోరేట్ కళాశాలల్లో 100 ఉచిత ఇంటర్మీడియట్ రెసిడెన్షియల్ విద్యతో పాటు ఐఐటీ.. జెఈఈ,నీట్,ఎంసెట్ లకు ఉచిత శిక్షణ.హాస్టల్, భోజన సదుపాయం, పుస్తకాలు పూర్తిగా ఉచితం గా ఇవ్వడం ఇది ఒక సువర్ణ అవకాశం అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలకు 33 ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తున్నారు అన్నారు. పదవ తరగతి (202526) ఎస్ ఎస్ సి లో 450, ఆ పైన మార్కులు సాధించిన ముస్లిం విద్యార్థినీవిద్యార్థులుకు మాత్రమే. ఈ అవకాశం అన్నారు.అదే(202526) సీబీఎస్ఈ, ఐసిఎస్ఈ75, మార్కులు సాధించిన ముస్లిం విద్యార్థినీవిద్యార్థులు మాత్రమే ఐతే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నివాసులై ఉండాలి.తెల్ల రేషన్ కార్డుదారులై ఉండి లో ఇన్కమ్ గ్రూప్ కు చెంది ఉండాలన్నారు. ఓ ఎంఆర్ షీట్ ఆధారిత 75 ప్రశ్నలు ఉంటాయి.మూడు గంటలు సమయం అన్నారు. 17 మే 26 పరీక్షతేది అన్నారు. 250 మంది విద్యార్థినీవిద్యార్థులను పూర్తిగా మెరిట్ ఆధారంగా ఎంపిక చేయటం జరుగుతుంది. (202627 విద్యా సంవత్సరమునకు ముఖ్యమైన జిల్లా కేంద్రాలలో టాలెంట్ టెస్ట్ నిర్వహించబడుతుంది.దీనికి ఆఖరు తేదీ 12 మే 2026 10వ తరగతి సిలబస్ నుండి మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ నేచురల్ సైన్స్ మీద పరీక్ష జరుగుతుంది అన్నారు. 202728 విద్యా సంవత్సరం నుండి జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్లకు 500 మందికి ఉచిత రెసిడెన్షియల్ విద్య అందించబడును అన్నారు. ఈ అవకాశాన్ని అందరూ పిల్లలు,తల్లి దండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు.

## అచ్చుతాపురంలో ఓవర్‌లోడ్ లారీ పట్టివేత

**(అచ్చుతాపురం మే 8 ప్రభాతవార్త)**




అచ్చుతాపురం పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న లారీని పట్టుకున్నారు. సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఈ ఘటన వెలుగుచూసింది. పోలీసులు అనుమానం రావడంతో లారీని ఆపి పరిశీలించగా, నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో సరుకు తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి రూ.20,035 జరిమానా విధించారు. రోడ్డు భద్రతకు విఘాతం కలిగించేలా ఓవర్‌లోడ్ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**కసింకోట, మే 8, ప్రభాతవార్త;**

కసింకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని యేలేరు కాలువలో సుమారు 50-55 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని పురుష మృతదేహం తేలియాడుతూ కనిపించిందనీ కసింకోట సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియరాలేదనీ చెప్పారు. ఎవరైనా ఈ వ్యక్తిని గుర్తించినా, మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసినా, లేదా ఈ వివరాలకు సరిపోలే గల్లంతు కేసు మీ పోలీస్ స్టేషన్‌లో నమోదు అయి ఉన్నా, వెంటనే కసింకోట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి మృతుడి గుర్తింపులో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మృతుడు సుమారు సుమారు 50-55 సంవత్సరాలు కలిగి ఉన్నాడని చెప్పారు. బట్టత లమెడలో తాయత్తు ధరించి ఉన్నాడన్నారు. నల్ల రంగు వాక్‌మేట్ చెప్పులు ధరించి ఉన్నాడన్నారు. మృతుని ఆచూకీ తెలిసినవారు కసింకోడు పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సి సోమనాయుడు విజ్ఞప్తి చేశారు.

## హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డి ఎస్ డిఓ శైలజ...

**ఎలమంచిలి, మే 08, ప్రభాతవార్త:**





పట్టణంలోని గురజాడ అప్పారావు డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం జిల్లా క్రీడా ప్రాధికారి అధికారి శైలజ సందర్శించారు. ఈ సందర్భంగా మైదానంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో ముచ్చటించి శిక్షణలో మీకు మెలుకువులు నేర్పుతున్నారు అంటూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ ఎలమంచిలిలో హాకీ క్యాంప్ ఏర్పాటు చేసిన అనకాపల్లి జిల్లా హాకీ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ కన్వీనర్ కొటారు నరేష్, సభ్యులు రాంబాబు, జీవి రెడ్డి, హర్ష, స్థానిక కోచ్ లోకేష్, టైక్వాండో కోచ్ ఎన్వీఎన్ రమేష్, పిడి కొటారు దుర్గారావు, పాల్గొన్నారు

## సోమవారం గ్రామంలో కిశోర వికాసం వేసవి సెలవుల కార్యక్రమం

**కసం కోట, మే 8,ప్రభాతవార్త;**



అనకాపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బయ్యవరం సెక్టార్ పరిధిలో సోమవరం గ్రామంలో సీడీపీఓ రమణకుమారి ఆదేశాలు మేరకు కిశోర వికాసం వేసవి సెలవులు కార్యక్రమం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి 11 సం నుంచి 18 సం లోపు ఉన్న బాల, బాలికలను ఉద్దేశించి రక్తహీనత రాకుండా తీసుకోవలసిన ఆహారం మరియు పరిశుభ్రత గురించి టీనేజ్ అమ్మాయిలు, అబ్బాయిలు మొబైల్స్ ఎక్కువ వాడరాదనీ అలాగే అమ్మాయిలకు 18, అబ్బాయిలకు 21 సం నిండే వరకు వివాహం చేసుకోరాదని మాట్లాడుతూ చట్టాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఎం.నాగ శేషు, పద్మ,, నాగలక్ష్మీ, లోవ లక్ష్మి,కుమారి, లక్ష్మి కిశోర బాల, బాలికలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు పీఎంరాహత్ వరం రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్యం

**అనకాపల్లి, మే 8 (ప్రభాత వార్త):**



రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిపీఎంరాహత్ఖి పథకం ఒక గొప్ప వరమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రాణాలకు సంజీవని ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలను (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైన సమయంగా ఎస్పీ అభివర్ణించారు. సమయంలో బాధితుడికి సరైన వైద్యం అందితే ప్రాణాలు నిలిచే అవకాశం 90 శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రమాదం జరిగిన వెంటనే 100 లేదా 112 నంబర్‌కు సమాచారం అందించాలి. అలాగే 108 అంబులెన్స్ ద్వారా బాధితులను తక్షణమే ఆసుపత్రికి తరలించాలి అని ఆయన సూచించారు. పీఎం రాహత్ పథకం ద్వారా రోడ్డు ప్రమాదానికి గురైన ఎవరైనా సరే (పాదచారులు, వాహనదారులు, లేదా విదేశీయులు) గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత చికిత్స పొందే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన రోజు నుండి వరుసగా ఏడు రోజుల పాటు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా వైద్య సేవలు అందుతాయి. ఈ ప్రయోజనాన్ని పొందాలంటే ప్రమాదం జరిగిన 24 గంటల లోపు బాధితుడిని ఆసుపత్రిలో చేర్చాల్సి ఉంటుంది. ముఖ్యంగా, రోడ్డు ప్రమాదాల్లో మరణాల రేటును తగ్గించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకం, పేదధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అత్యవసర సమయంలో ప్రాణరక్షణ కల్పిస్తుంది. ప్రమాద బాధితులను కాపాడే గుడ్ సమారిటన్ (రహవీర్)లకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తోందని ఎస్పీ స్పష్టం చేశారు. బాధితులను సమయానికి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ.25,000/ నగదు బహుమతి అందజేస్తుంది. సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి చేయడం లేదా పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవు. సమాచారం అందిన 24 గంటల్లోనే పోలీసు శాఖ ప్రమాద ధృవీకరణ పూర్తి చేసి, వైద్య ఆరోగ్య ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటుంది. మానవత్వంతో స్పందించి ఒక ప్రాణాన్ని నిలబెట్టండి. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు భయం వీడి సహాయం చేయండి. పీఎంరాహత్ పథకం పట్ల ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సిబ్బంది సంక్షేమమే మా ధ్యేయం అదనపు ఎస్పి మోహన్ రావు

**అనకాపల్లి, మే 8 (ప్రభాత వార్త):**



పోలీస్ సిబ్బంది సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా ఆదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు అన్నారు. జిల్లా పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు అమలులోకి వచ్చిన ఫోన్‌ఇన్ కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు స్వయంగా ఫోన్ లైన్ ద్వారా సిబ్బంది సమస్యలను ఆలకించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకత్వానికి , క్షేత్రస్థాయి సిబ్బందికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, సిబ్బంది తమ వ్యక్తిగత లేదా వృత్తిపరమైన ఇబ్బందులను ఎటువంటి సంకోచం లేకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ఈ వేదికను రూపొందించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఫోన్ నంబర్ 93469 12011 ద్వారా అదనపు ఎస్పీతో మాట్లాడారు. సిబ్బంది ప్రధానంగా సర్వీస్ పరమైన పోస్టింగ్స్, బదిలీలు, సెలవులు , కుటుంబ ఆరోగ్య సమస్యలను వివరించారు. ప్రతి సమస్యను లోతుగా విశ్లేషించిన అదనపు ఎస్పీ వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. కానిస్టేబుల్ నుండి హోమ్ గార్డు వరకు ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించడమే మా ప్రాధాన్యత. దూర ప్రాంతాల నుండి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సిబ్బంది తమ సమస్యలను నేరుగా నాతో పంచుకోవచ్చు. ప్రతి సమస్యను గోప్యంగా ఉంచుతూ త్వరితగతిన పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లు బాల సూర్యారావు, లక్ష్మి, ఏ.వో సి.హెచ్.తిలక్ బాబు, ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రతాప్ శేషయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ యొక్క పాత్ర కీలకమైంది

### - ప్రముఖ సినీ గేయ రచయిత.పుట్టా పెంచల్ దాస్

**అనకాపల్లి మే 8 :(ప్రభాత వార్త)**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంగ్లీషు యొక్క పాత్ర కీలకమైందని ప్రముఖ సినీ నటుడు సినీ పాటల గేయ రచయిత పుట్టా పెంచల్ దాస్ అన్నారు. స్థానిక ఏపీఎంఎస్ అండ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఇంగ్లీష్ ఫ్యాకల్టీ డాక్టర్ విల్లూరి ఉమామహేశ్వరరావు రచించిన ది ఆర్ట్ ఆఫ్ ఎక్స్ప్రెషన్ ఇన్ రైటింగ్ అనే ఇంగ్లీష్ పుస్తకాన్ని అనకాపల్లి హెడ్ పోస్ట్ ఆఫీస్ పైన శుక్రవారం ఏర్పాటుచేసిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నేటి ప్రపంచీకరణలో ఇంగ్లీష్ యొక్క పాత్ర , దాని ప్రాముఖ్యత రోజు రోజుకీ గణనీయంగా పెరుగుతుండడంతో సగటు మనిషి ఇంగ్లీష్ లో మాట్లాడడంతో పాటు చక్కగా రాయడం కూడా తప్పనిసరి అన్నారు. ఇంగ్లీషులో చక్కగా మాట్లాడగలిగే వారు సైతం ఆ భాషలో ఏదైనా రాయాలి అనేసరికి సరిగ్గా రాయలేకపోతున్నారనీ, ఎందుకు అనగా ఇంగ్లీషులో మాట్లాడటం వేరు , రాయడం వేరు అనీ రెండిట్లో రాయడం అనేది చాలా కష్టమైన ప్రక్రియ అనీ ఆయన పేర్కొన్నారు. ఇంగ్లీషులో మాట్లాడటం అనేది ఒక కళ అయితే ఆ భాషలో రాయడం అనేది దానికి మించిన కళ అని ఆయన వివరిస్తూ డాక్టర్ విల్లూరి ఉమామహేశ్వరరావు రాసిన ఈ పుస్తకం ఇంగ్లీష్ లో వ్యాసాలు రాయడం, పేపర్ ఆర్టికల్స్ రాయడం కథలు రాయడం లాంటివి చక్కగా ఎలా రాయాలో అనేది రచయిత పాఠకులకు వివరించిన తీరు మామూలు వ్యక్తి సైతం చక్కగా అర్థం చేసుకొని ఆకలింపు చేసుకుంటాడు అనడంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. . ఈ పుస్తకాన్ని చదవడం ద్వారా పిల్లల దగ్గర నుండి రకరకాల రంగాలలో రాణించాలని అనుకున్న పెద్దల వరకు అందరికీ ఇంగ్లీష్ లో చక్కగా తమ ఆలోచనలను రాయడం ఎలా అనేది అర్థమవుతుందన్నారు. తనకు పుస్తకాలు చదవడం అనే అభిలాష చాలా ఎక్కువ అనీ, ఈ మధ్యకాలంలో ఆయన చదివిన పుస్తకాలలో ఈ పుస్తకం ఒక విజ్ఞాన భాండాగారం అని పేర్కొన్నారు. ఈ పుస్తక రచయిత డాక్టర్ విల్లూరి ఉమామహేశ్వరరావు ని ఆయన అభినందిస్తూ ప్రపంచవ్యాప్తంగా విడుదల అయిన ఈ పుస్తకం రచయితకి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఆయనను ప్రపంచ ముఖ్య రచయితలలో ఒకరిగా ఈ పుస్తకం నిలబెట్టగలదని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు . ఇంత అద్భుతమైన కళాఖండాన్ని రచించిన రచయిత డాక్టర్ విల్లూరి ఉమామహేశ్వరరావుని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మునగపాటి భైరవ శివకేశవనాథ్ ,వి. నూక సత్య కిషోర్, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ వై.బి పలాసరావు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పి. సుగుణాకర్, ప్రిన్సిపాల్ వై .వి .వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై హత్యాయత్నం

## బంకర్లలోకి తరలించిన రక్షణ బృందం



**మాస్కో, మే 8:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై హత్యాయత్నం జరిగినట్టు వస్తున్న వార్తలు సంచలనం రేపుతున్నాయి. ముఖ్యంగా ఉక్రెయిన్‌తో యుద్ధం జరుగుతున్న ఈ తరుణంలో, పుతిన్ తన భద్రతను అత్యంత కట్టుదిట్టం చేసుకోవడం గమనార్హం. ఈ ప్రపంచంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత కలిగిన నేతలలో పుతిన్ ఒకరు. రష్యా ఫెడరల్ ప్రొటెక్టివ్ సర్వీస్ (ఎఫ్ఎస్ఓ) ఆయనను 24 గంటలూ ఒక కవచంలా కాపాడుతుంది. మాస్కో అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, కొన్ని నెలల క్రితం నోవ్‌గోరోడ్ ప్రాంతంలోని పుతిన్ ప్రైవేట్ నివాసం వద్ద పుతిన్ పై హత్యాయత్నం జరిగింది. అయితే భద్రతా కారణాల రీత్యా ఈ విషయాన్ని బయటకు వెల్లడించలేదు. హత్యాయత్నం నేపథ్యంలో, పుతిన్ భద్రతను భారీగా పెంచారు. ఈ కుట్ర నేపథ్యంలో పుతిన్ తన బహిరంగ పర్యటనలను పూర్తిగా తగ్గించుకున్నారు. యుద్ధ పర్యవేక్షణ కోసం ఆయన ఎక్కువ సమయం అత్యాధునిక సౌకర్యాలున్న భూగర్భ బంకర్లలోనే గడుపుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. పుతిన్ ఉండే ప్రదేశాల్లో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఆధారిత పరికరాలపై పూర్తి నిషేధం విధించారు. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు నుంచి తప్పించుకోవడానికి మాస్కో నది వెంబడి భారీగా భద్రతా బలగాలను మోహరించారు. రష్యా వర్గాలు ఉక్రెయిన్‌పై ఆరోపణలు చేస్తున్నప్పటికీ, అటు అమెరికా, ఇటు ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సంస్థలు ఈ వార్తలను తోసిపుచ్చాయి. పుతిన్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకోవడం వల్ల కలిగే అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇలాంటి కుట్రలకు తాము పాల్పడలేదని వారు వాదిస్తున్నారు. గతంలో కూడా పుతిన్‌పై కనీసం ఐదు నుంచి ఆరు సార్లు హత్యాయత్నాలు జరిగినట్లు చరిత్ర చెబుతోంది. ఆయన ఉంటున్న ప్రదేశంలో మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న పరికరాలపై నిషేధం విధించారు. ఉక్రెయిన్ డ్రోన్ల ముప్పు ఎదుర్కోవడానికి ఎఫ్ఎస్ఓ ఏజెంట్లు భద్రతా తనిఖీలను విస్తరించారని, మాస్కో నది వెంబడి బలగాలను మోహరించారని పేర్కొన్నాయి దేశంలోని పలువురు ఉన్నతాధికారుల రక్షణను కూడా పెంచినట్లు సమాచారం. రష్యా అధ్యక్షుడిని నేరుగా లక్ష్యంగా చేసుకొన్నట్లు వస్తున్న వార్తలను అమెరికా, ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్‌లు తోసిపుచ్చాయి

# పుదుచ్చేరి పీఠంపై మళ్లీ రంగస్వామి



### - ఎన్‌డిఎ శాసనసభా పక్ష నేతగా ఎన్నిక- ఉప నేతగా

### ఎ.నమశ్శివాయమ్ ఏకగ్రీవం - 11న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం?

**చెన్నై, మే 8:** కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా మరోమారు ఎన్.రంగస్వామి బాధ్యతలు చేపట్టనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డియే) పుదుచ్చేరిలో అధికారాన్ని విజయవంతంగా నిలబెట్టుకున్న విషయం తెలిసిందే. నేపథ్యంలో, శుక్రవారం ఎన్‌డియే శాసనసభ పక్ష నేతగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే సమావేశంలో, హోం మంత్రి ఎ. నమశ్శివాయం ఎన్‌డియే శాసనసభ పక్ష ఉపనేతగా ఎన్నుకున్నారు. ఎన్‌డియే పరిశీలకులుగా బిజెపి అగ్రనేత, కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ హాజరయ్యారు. ఎన్‌డియే శాసనసభా పక్ష సమావేశం అనంతరం నేరుగా ఎన్.రంగస్వామి నేతృత్వంలో కూటమి నేతలు లోక్‌భవన్‌కు చేరుకుని ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశమివ్వాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాష్‌నాథన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 11వ తేదీ సోమవారం ఎన్.రంగస్వామి పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశముంది. 30 మంది సభ్యులు కలిగిన పుదుచ్చేరి అసెంబ్లీలో ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలను, బిజెపి నాలుగు స్థానాలను గెలుచుకున్నాయి. ఎఐఎడిఎంకె ఒక స్థానాన్ని గెలుచుకుంది. డిఎంకె ఐదు స్థానాలను గెలుచుకోగా, కాంగ్రెస్ ఒక స్థానాన్ని దక్కించుకుంది. తమిళనాడులో అద్భుతమైన అరంగేట్రం చేసిన టివికె కూడా రెండు స్థానాలను గెలుచుకోవడం ద్వారా తన ఖాతాను తెరిచింది. రంగస్వామి రాజకీయ ప్రస్థానం: ఎన్. రంగస్వామి పుదుచ్చేరి రాజకీయాల్లో ఒక అనుభవజ్ఞుడైన నాయకుడు. ఆయన పలుమార్లు ముఖ్యమంత్రి పదవిని అలంకరించారు. మొదట 2001 నుండి 2008 వరకు, ఆపై 2011 నుండి 2016 వరకు. 2011లో, భారత జాతీయ కాంగ్రెస్ నుండి విడిపోయిన తర్వాత, ఆయన 'ఆల్ ఇండియా ఎన్.ఆర్. కాంగ్రెస్' (ఎఐఎన్ఆర్‌సి) పార్టీని స్థాపించారు. పుదుచ్చేరిలో మారుతున్న ఎన్నికల పోకడలకు అనుగుణంగా, ఆయన రాజకీయ ప్రస్థానం అనేక దశాబ్దాల పాటు విస్తరించి ఉంది. 1970వ దశకంలో, భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందిన వి. పెతపెరుమాళ్ వంటి నాయకులు ప్రభావశీలురుగా ఉండగా, 1977 ఎన్నికల నాటికి జనతా పార్టీ ఆవిర్భావం చోటుచేసుకుంది. 1980, 1990ల కాలంలో, జనతా దళ్ వంటి పార్టీలు తమ పాత్ర పోషించాయి. ఈ క్రమంలోనే 1991 నాటికి రంగస్వామి స్వయంగా భారత జాతీయ కాంగ్రెస్ ప్రతినిధిగా రాజకీయాల్లో ప్రముఖంగా ఎదిగారు. 1996, 2001, 2006 ఎన్నికల ద్వారా పుదుచ్చేరి రాజకీయ ముఖచిత్రం నిరంతరం పరిణామం చెందుతూ వచ్చింది. 2011లో, అశోక్ ఆనంద్ వంటి నాయకత్వంలో ఎఐఎన్ఆర్‌సి పార్టీ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంది. ఆ తర్వాత, 2019లో జరిగిన ఉప ఎన్నికలో డిఎంకెకి చెందిన కె. వెంకటేశన్ విజయం సాధించారు. అనంతరం 2021లో ఎఐఎన్ఆర్‌సి పతాకంపై రంగస్వామి తిరిగి అధికారంలోకి రావడం ద్వారా పుదుచ్చేరి రాజకీయాల్లో మరొక కీలకమైన మార్పు నమోదైంది.

# ఢిల్లీ, హర్యానాల్లో ఉగ్రకుట్రలు భగ్నం

## దేవాలయం, ధాబా, మిలిటరీ క్యాంప్‌లే వీరి టార్గెట్

**న్యూఢిల్లీ, మే 8:** దేశంలో మూడు కీలకప్రాంతాల్లో దాడులుచేయాలని నిర్ణయించిన ఉగ్రమూకల కుట్రను ఢిల్లీపోలీసుల స్పెషల్‌సెల్‌హ భగ్నంచేసింది. ఢిల్లీలోని ఒక చారిత్రక దేవాలయం, ఢిల్లీ సోనిపట్ హైవేలో ఉన్న ఒక ధాబా, హర్యానాలో ఒక మిలిటరీ క్యాంప్ లక్ష్యంగా దాడులుచేసేందుకు ఐఎస్ఐ నిర్ణయించింది. ఇందుకు సంబంధించి షహజాద్‌భట్టి మాడ్యూల్ ఈ దాడులుచేసేందుకు నిర్ణయించింది. ఈసందర్భంగా తొమ్మిది మందిని అరెస్టుచేసిన పోలీసులు వీరి ఇంటరాగేషన్‌లో మొత్తం వివరాలు బయటకు వచ్చాయి. గ్యాంగ్‌బస్ట్ ఆపరేషన్ 2.0 కింద నిర్వహించిన ఆపరేషన్ వివిధ రాష్ట్రాల్లో కూడా ఏకకాలంలోజరిగింది. పాక్ ఐఎస్ఐ మద్దతున్న షహజాద్ భట్టి మాడ్యూల్‌కు చెందిన తొమ్మిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారినుంచి ఆయుధాలను కూడా స్వాధీనంచేసుకున్నారు. ఢిల్లీలో చరిత్రాత్మక దేవాలయం టార్గెట్ మొదటిదిగా ఉంది. అక్కడ నియమించిన సెక్యూరిటీ సిబ్బందిపైనా ఇపుడు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాక్‌కు చెందిన సోషల్‌మీడియా హ్యాండ్లర్లకు ఈ దేవాలయ ఫోటోలు వెళ్లాయి. ముందు అక్కడ ఉన్న పారామిలిటరీ, పోలీసులపై కాల్పులు జరపాలన్నదే టార్గెట్. అలాగే మరో రెండు కీలక ప్రాంతాల్లోను కాల్పులుజరపాలనినిర్ణయించారు. ఢిల్లీ సోనిపట్ హైవేలో ఉన్న రద్దీ ధాబా కూడా వీరి టార్గెట్‌లో ఉంది. అలాగే హర్యానాలో ఉన్న మిలిటరీ క్యాంప్‌కూడా టెర్రిస్టుల రాడార్‌లో ఉంది. అంతకుముందు ఏప్రిల్‌లోనే 21 ఏళ్ల రాజ్‌వీర్, 19 ఏళ్ల వివేక్ బంజారాలను మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌నుంచి పట్టుకొచ్చారు. ఐఎస్ః మద్దతున్న పాక్‌కు చెందిన షెహజాద్‌భట్టి గ్యాంగ్‌సభ్యులుగా వీరున్నారు. ఢిల్లీ, నేషనల్ క్యాపిటల్‌ప్రాంతంలో భారీ ఎత్తున విధ్వంసాలకు కుట్రలుచేస్తున్నట్లు ఇంటరాగేషన్‌లో తేలింది.

### పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకొన్న 1,500 నౌకలు

**వాషింగ్టన్, మే 8:** ఇరాన్, అమెరికా – ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ వల్ల పెద్ద సంఖ్యలో వాణిజ్య నౌకలు, ఆయిల్ ట్యాంకర్లు గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయాయి. వీటిలో చాలావరకు నౌకలు, ట్యాంకర్లు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయి. దాదాపు 1,500 నౌకలు ఆగిపోయినట్లు యుఎన్ ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ చీఫ్ వెల్లడించారు. వాటిలో 20,000 మంది నావికులు ఉన్నట్లు తెలిపారు. రెండు నెలలకు పైగా వారు అందులోనే చిక్కుకుపోయారన్నారు. పర్షియన్ గల్ఫ్, గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతాల్లో ఇప్పటివరకు 30 నౌకలపై దాడులు జరగ్గా.. 10 మంది సెయిలర్లు మరణించినట్లు పేర్కొన్నారు. మరిన్ని ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే కొంతకాలం పాటు గల్ఫ్ దేశాలకు నౌకలను పంపకుండా ఉండాలని ఐఎంఒ అధిపతి ప్రపంచ దేశాలకు సూచించారు. కాగా హార్ముజ్‌లో చిక్కుకుపోయిన నౌకలను సురక్షితంగా తరలించేందుకు చేపట్టిన నావికాదళ ఆపరేషన్‌ను అమెరికా తాత్కాలికంగా నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు సౌదీ అరేబియా ప్రభుత్వం నిరాకరించడంతోనే అగ్రరాజ్యం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.




## డిఆర్‌డిఓ తయారీ తారా ప్రయోగం సక్సెస్

భువనేశ్వర్, మే 8: కొత్త తరహా ఆయుధాన్ని డీఆర్డీవో పరీక్షించింది. తారా గ్లైడ్ వెపన్ సిస్టమ్ బాంబును ఒడిశా తీరంలో విజయవంతంగా పరీక్షించారు. తారా అంటే టాక్టికల్ అడ్వాన్స్‌డ్ రేంజ్ ఆగుమెంటేషన్(టీఏఆర్ఏ). ఇదొకరమైన బాంబు. స్వదేశీ పరిజ్ఞానంతో దీన్ని అభివృద్ధి చేశారు. సంప్రదాయకరమైన వార్‌హెడ్స్‌తో ఈ సిస్టమ్ ద్వారా కచ్చితమైన టార్గెట్లను ధ్వంసం చేయవచ్చు. గ్లైడింగ్ తరహాలో ఈ వెపన్ సిస్టమ్ పనిచేస్తుంది. డీఆర్డీవో, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సంయుక్తంగా ఈ పరీక్ష నిర్వహించాయి. తక్కువ ఖర్చుతో ఈ బాంబును రూపొందించారు. స్వదేశీయంగా తయారైన తొలి గ్లైడ్ వెపన్ సిస్టమ్ ఇది అని కేంద్ర రక్షణ శాఖ చెప్పింది. హైదరాబాద్‌కు చెందిన రీసర్చ్ సెంటర్ ఇమారత్ తారాను డెవలప్ చేసింది. కొన్ని డీఆర్డీవో ల్యాబ్‌లు కూడా దీంట్లో కీలక పాత్ర పోషించాయి. సంప్రదాయకర బాంబుల తరహాలో కాకుండా గ్లైడ్ వెపన్స్ ఏరోడైనమిక్ తరహా పనిచేస్తాయి. ఈ బాంబును వదిలిన తర్వాత టార్గెట్‌ను చేరేందుకు ఆ వెపన్ గ్లైడింగ్ చేస్తుంది. కొంత దూరం ఇలా ఆ బాంబు ట్రావెల్ చేయగలదు. మాడ్యులార్ రేంజ్ ఎక్స్‌టెన్షన్ కిట్‌గా దీన్ని భావిస్తున్నారు. దిశా నిర్దేశం లేని బాంబులను ఈ టెక్నాలజీ ద్వారా అనుకున్న లక్ష్యం చేరే రీతిలో గ్లైడ్ చేస్తారు.

# 11 వేల క్యారెట్లు విలువైన 2.2 కిలోల కెంపు లభ్యం!



**నాయ్‌పైథా,(మయన్మార్), మే 8:** ప్రపంచంలోనే అత్యంత నాణ్యమైన రత్నాలకు నిలయమైన మయన్మార్‌లోని మొగాక్ ప్రాంతంలో కళ్లు చెదిరే భారీ కెంపు లభ్యమైంది. ఏకంగా 11వేల క్యారెట్లు, సుమారు 2.2 కిలోలు బరువున్న ఈ పర్పుల్‌రెడ్ రంగు కెంపును చూసి రత్న శాస్త్రవేత్తలు సైతం విస్మయానికి గురవుతున్నారు. రత్నాల చరిత్రలో ఇదొక అరుదైన విశిష్టమైన ఆవిష్కరణగా ఆ దేశ సమాచార మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. 2026 అసెంబ్లీ ఎన్నికలు వన్ ఇండియాలో పూర్తి వివరాలు మయన్మార్‌లోని మాండలే నగరానికి సమీపంలో ఉన్న మొగాక్ ప్రాంతాన్ని ఖికెంపుల లోయఖి అని పిలుస్తారు. ఇక్కడ గతంలోనూ భారీ కెంపులు లభించాయి. 1996లో ఇక్కడ 21,450 క్యారెట్ల బరువున్న భారీ రూబీ దొరికినప్పటికీ, ప్రస్తుతం లభ్యమైన 11వేల క్యారెట్ల కెంపు దానికంటే ఎంతో విలువైనదని అధికారులు భావిస్తున్నారు. దీని రంగు, నాణ్యత అత్యున్నత స్థాయిలో ఉండటమే ఇందుకు కారణం. ఉదాహరణకు, 2015లో జెనీవాలో జరిగిన ఒక వేలంలో కేవలం 25.5 క్యారెట్ల బరువున్న బర్మీస్ రూబీ ఏకంగా 30.3 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 286 కోట్లు) పలికింది. ఆ లెక్కన చూస్తే, ఇప్పుడు దొరికిన 2.2 కిలోల కెంపు విలువ ఊహాకందని రీతిలో ఉండబోతోందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రత్నాలకే రారాజు నవరత్నాలలో కెంపుకు ప్రత్యేక స్థానం ఉంది. దీనిని సంస్కృతంలో రత్నరాజ్ (రత్నాలకు రాజు) అని పిలుస్తారు. కెంపు విశిష్టతలు గమనిస్తే.. ఇది కోరండం అనే ఖనిజానికి చెందిన రత్నం. ఇందులో క్రోమియం ఉండటం వల్ల దీనికి ఆకర్షణీయమైన ఎరుపు రంగు వస్తుంది. వజ్రం తర్వాత అత్యంత కఠినమైన రత్నాల్లో కెంపు ఒకటి. వీటిని ప్రధానంగా అత్యంత ఖరీదైన ఆభరణాల తయారీలో ఉపయోగిస్తారు. లేజర్ టెక్నాలజీ, అత్యాధునిక వాచీల తయారీలో కూడా కెంపులను వాడుతుంటారు. హిందూ జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, కెంపు సూర్య గ్రహానికి ప్రతీక. ఇది ధరించిన వారికి అధికారం, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం చేకూరుతాయని నమ్ముతారు. దశాబ్దాలుగా మొగాక్ ప్రాంతం ప్రపంచానికి అద్భుతమైన రత్నాలను అందిస్తోంది. 1990లో 496 క్యారెట్ల కెంపు లభ్యం. 1996లో 21,450 క్యారెట్ల భారీ కెంపు గుర్తింపు.



# హాంటా వైరస్.. చాలా సీరియస్!

### కరోనా వైరస్ కాదన్న డబ్ల్యుహెచ్ఓ

### ఆందోళన అవసరం లేదంటున్న వైద్యులు

**స్విట్జర్లాండ్, మే 8:** క్రూజ్ నౌక ఎంవి హోండియస్‌లో 'హంటా వైరస్' వల్ల మరణాలు చోటుచేసుకోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు రేకెత్తిస్తోంది. దీంతో ఇది కొవిడ్‌లా వ్యాపిస్తోందా.. మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయా అని ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) దీనిపై స్పష్టతనిచ్చింది. ఇది కొవిడ్ కాదని, ఇన్‌ఫ్లుయెంజా కూడా కాదని డబ్ల్యుహెచ్ఓ డైరెక్టర్ మరియా వాన్ కర్ఖోవ్ స్పష్టం చేశారు. ఇది చాలా భిన్నం గా వ్యాపిస్తుందన్నారు. ప్రస్తుతం ఆ నౌకలో వైరస్ లక్షణాలున్న ప్రయాణికులు గానీ, సిబ్బంది గానీ ఎవరూ లేరని మరియా పేర్కొన్నారు. ఆండిస్ వైరస్ ప్రధానంగా సన్నిహిత సంబంధాలు ఉన్నవారికి మాత్రమే వ్యాపించిందన్నారు. ఇది కరోనా వైరస్ కాదని.. చాలా కాలంగా ఉన్న ఓ విభిన్నమైన వైరస్ అని ఆమె తెలిపారు. ఒక నౌకలో పరిమిత ప్రదేశంలోనే దీన్ని గుర్తించామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సి న అవసరం లేదన్నారు. 2018-19 సమయంలో అర్జెంటీనాలో కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని సంస్థలోని మరో డైరెక్టర్ అబ్దా రెహమాన్ మహమ్మద్ పేర్కొన్నారు. వైరస్ లక్షణాలున్న ఒక వ్యక్తి సామూహిక కార్యక్రమంఓ పాల్గొనడంతో.. అక్కడ అది వ్యాపించిందన్నారు. ఇక, ఇది తీవ్రమైన ఘటనే అయినప్పటికీ.. ప్రజారోగ్యంపై దీని ప్రభావం తక్కువగానే ఉందని డబ్ల్యుహెచ్ఓ చీఫ్ టెడ్రోస్ అథనమ్ గెబ్రెయేసస్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎనిమిది కేసులు వెలుగులోకి రాగా, వారిలో ముగ్గురు మరణించినట్లు తెలిపారు. దీనిని సంబంధించి కొత్త కేసులు నమోదయ్యే అవకాశం కూడా ఉందని ఆయన హెచ్చరించారు. నమూనాలు తీసుకోకపోవడం, లక్షణాలు ఇతర ఇన్‌ఫెక్షన్‌లను పోలి ఉండటంతో.. మొదటి మరణం హంటా వైరస్ కారణంగా జరిగిందని గుర్తించలేదన్నారు. ఎంవి హోండియస్ క్రూయిజ్ నౌకలో తుర్కియేకు చెందిన ఒక ట్రావెల్ వ్లాగర్ రూహీ సెనెట్ ప్రయాణించారు. హంటా వైరస్ వ్యాప్తికి సంబంధించిన పలు విషయాలను ఆయన తన వ్లాగ్‌లో పంచుకున్నారు. ఏప్రిల్ 12న నౌకలో ప్రయాణిస్తున్న వారిలో ఒకరు మరణించారని కెప్టెన్ వెల్లడించినట్లు తెలిపారు. అయితే, అది సహజ మరణంగా అందరూ భావించారన్నారు. ఈ క్రమంలో మిగిలిన ప్రయాణికులు ఎవరూ మాస్కులు ధరించకుండా, క్వారంటైన్ పాటించకుండా కలిసి భోజనం చేయడం, సామూహిక కార్యక్రమాలకు హాజరవడం చేశారన్నారు. దీంతో వైరస్ వ్యాపించిందన్నారు. పరిస్థితి చేయి దాటిపోతుండటంతో తాను క్వారంటైన్‌లోకి వెళ్లిపోయానని, తన క్యాబిన్‌లో ఒంటరిగా భోజనం చేస్తూ ఉండిపోయానని వెల్లడించారు. కాగా.. ఏప్రిల్ 24న తాను క్రూజ్ నౌక నుంచి దిగిపోయినట్లు పేర్కొన్నారు.

### పదిశాతం సుంకాలు చట్టబద్ధం కానేకాదు!

## అమెరికా అంతర్జాతీయ వాణిజ్య న్యాయస్థానం తీర్పు



**వాషింగ్టన్, మే 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వాణిజ్య న్యాయస్థానంలో గట్టి షాక్ తగిలింది. ఆయన ప్రపంచ వ్యాప్తంగా వివిధ వస్తువులపై విధించిన 10 శాతం సుంకాలను యూఎస్ అంతర్జాతీయ వాణిజ్య న్యాయ స్థానం కొట్టివేసింది. ఈ సుంకాలు చట్ట ప్రకారం సమంజసం కావని కీలక తీర్పు వెలువరించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వచ్చిన ఈ సుంకాలను సవాల్ చేస్తూ పలు చిన్న వ్యాపార సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. వాటి వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం 21 మెజారిటీతో పిటిషనర్లకు అనుకూలంగా తీర్పును వెలువరించింది. వాణిజ్య చెల్లింపుల లోటును సరిదిద్దడానికి 1974 నాటి వాణిజ్య చట్టాన్ని ఉపయోగించడం సరైన చర్య కాదని కోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. గతంలో 2025లో అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన సుంకాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆ తీర్పును తప్పించుకునేందుకే ట్రంప్ మరో చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఈ కొత్త సుంకాలను విధించారని పిటిషనర్లు తమ వాదనలు వినిపించారు. వాణిజ్య చెల్లింపుల్లో తీవ్ర లోటును సరిదిద్దడానికి 150 రోజుల వరకు సుంకాలను విధించేందుకు వీలు కల్పించే 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122ను ట్రంప్ ఉపయోగించారు. అయితే, ప్రస్తుత వాణిజ్య లోటుకు ఆ చట్టాన్ని వర్తింపజేయడం సరికాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో చిన్న వ్యాపార సంస్థలకు పెద్ద ఊరట లభించినట్లయింది.

# హార్ముజ్ పర్యవేక్షణకు పర్షియన్ గల్ఫ్ జలసంధి అథారిటీ ఏర్పాటు!

**టెహ్రాన్, మే 8:** హార్ముజ్ జలసంధి పర్యవేక్షణకు గాను ఇరాన్ కొత్తగా పర్షియన్ గల్ఫ్‌స్ట్రెయిట్ అథారిటీ అనే కొతనత ఏజెన్సీని నియమించింది. ఈ ఏజెన్సీ ఆధ్వర్యంలోనే జలసంధిలో రోజువారి కార్యకలాపాలు పర్యవేక్షణ జరుగుతుంది. పిజిఎస్ఎగా పిలిచే ఈ ఏజెన్సీ జలసంధిగుండా వెళ్లే నౌకల ప్రయాణ ప్రణాళికలు కూడా పర్యవేక్షిస్తుంది. నౌక సమాచారంపూర్తి వివరాలు సేకరించిన తర్వాతనే సురక్షిత ప్రయాణానికి అనుమతిస్తుంది. జలసంధినుంచి ఉచితంగా రవాణానుంచి ఇపుడు టోల్‌వసూలు ప్రయాణంగా మారుతోంది. ట్రాన్సిట్‌ఫీజుగా పిలిచే ఈ రుసుం వల్ల ఇంధనరవాణా, ఇతర ఉత్పత్తుల రవాణా వ్యయం మరింత భారం అవుతుంది. అలాగే అంతర్జాతీయ మార్కెట్లపైనా ఈ ప్రభావం ఉంటుంది. దీనివల్ల భూతలంపై యూరేసియన్ వాణిజ్య కూటమి ఆవిర్భవించే అవకాశాలు కూడా ఏర్పడుతున్నట్లు కొన్ని దేశాలు వాదిస్తున్నాయి. హార్ముజ్ కాకుండా ఇతర రూట్లలో తమతమ గమ్యస్థానాలుచేరుకునే వ్యవస్థలపై ఈ కూటమి చర్చిస్తున్నట్లు సమాచారం. ఐఆర్‌జిసి ఈ జలసంధిలో భద్రతా ఏర్పాట్లు చూస్తుంది. తమ నిబంధనలు ప్రయాణ మార్గదర్శకాలు నిక్కచ్చిగా పాటించేనౌకలు సురక్షితంగా జలసంధి మీదుగా గమ్యస్థానాలకువెళతాయని అన్నారు. ఇకపై ఈఏజెన్సీ ఇచ్చే 40 ప్రశ్నలపై వివరణాత్మక స్పందనలు తెలపాల్సి ఉంటుంది. కార్గో వివరాలు, యాజమాన్యం వివరాలు, క్రూ జాతీయతలపైనా ఈప్రశ్నలుంటాయి. హార్ముజ్ జలసంధి ఇరాన్, ఒమన్ దేశాలమధ్యలో ఉంది. ఈ ఇరుకైన జలసంధి ప్రపంచ దేశాలకు ఇంధన రవాణాలో కీలకంగా కొనసాగుతోంది. ఐఆర్‌జిసి ఇంఉదకు సంబంధించి అన్ని నౌకలు కూడా తమ గుర్తింపు నంబర్లనున ఈమెయిల్‌చేయాలని, పెర్షియ్‌గల్ఫ్‌జలసంధి అథారిటీకి నౌకల చివరి పేర్లు కూడా ఈమెయిల్‌చేయాల్సి ఉంటుంది.

# కర్ణాటకలో కట్టుబాట్లను కాదని అక్కాతమ్ముళ్ల వివాహం!



**చిక్‌బళ్లాపూర్, మే 8:** కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ జిల్లాలో ఓ వింత ప్రేమకథ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరికొన్ని గంటల్లో పెళ్లి పీటలు ఎక్కాల్సి న వధువు, వరుసకు తమ్ముడయ్యే సొంత పిన్ని కొడుకుతో లేచిపోయి పెళ్లి చేసుకోవడమే కాకుండా, తమకు రక్షణ కల్పించాలంటూ పోలీస్ స్టేషన్ మెట్లెక్కడం సంచలనం రేపింది. మూడేళ్ల ప్రేమ కోసం కట్టుబాట్లను, రక్తసంబంధాన్ని కాదనుకుని ఈ జంట తీసుకున్న నిర్ణయం స్థానికంగా పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. దేవనహళ్లికి చెందిన శశికళ, హోస్కోట్‌కు చెందిన ప్రవీణ్ గత మూడేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరి తల్లులు స్వయానా అక్కాచెల్లెళ్లు కావడంతో వరుసకు శశికళ అక్క, ప్రవీణ్ తమ్ముడు అవుతారు. ఈ క్రమంలో శశికళ తల్లిదండ్రులు ఆమెకు వేరే యువకుడితో వివాహం నిశ్చయించి, పెళ్లి పత్రికలు కూడా పంచారు. వివాహానికి అన్ని ఏర్పాట్లు పూర్తికాగా, పెళ్లికి కొన్ని గంటల ముందు శశికళ తన ప్రియుడు ప్రవీణ్‌తో కలిసి ఇంటి నుంచి పారిపోయింది. అనంతరం అంగట్ట ప్రాంతంలోని ఓ శివాలయంలో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత తమకు తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని భయపడిన ఈ నూతన దంపతులు, రక్షణ కోరుతూ చిక్కబళ్లాపూర్ ఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. శశికళ తల్లిదండ్రులు కూడా అక్కడికి రావడంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో హైడ్రామా చోటుచేసుకుంది. సొంత చెల్లెలి కొడుకునే పెళ్లి చేసుకున్నావా వరుసకు తమ్ముడయ్యే వాడితో ఎలా కాపురం చేస్తావు నీకు జన్మనిచ్చినందుకు నడిరోడ్డుపై మా పరువు తీశావు" అంటూ శశికళ తల్లి గుండెలవిసేలా రోదించింది. అయినప్పటికీ శశికల తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. నాకు నా భర్త ప్రవీణే సర్వస్వం. నేను తల్లిదండ్రులతో వెళ్లను, అతనితోనే నా జీవితమని పోలీసుల ముందే స్పష్టం చేయడంతో పోలీసులు కూడా విస్తుపోయారు.

# అమెరికా నౌకలపై ఇరాన్ దాడులు

**వాషింగ్టన్, మే 8:** హార్ముజ్ జలసంధిలో తమ నౌకాదళానికి చెందిన మూడు నౌకలపై ఇరాన్ దాడులు చేసిందని, వాటిని అడ్డుకున్నట్లు అమెరికా మిలిటరీ పేర్కొన్నది. నౌకలపై దాడులకు పాల్పడిన ఇరానీ మిలిటరీ కేంద్రాలను టార్గెట్ చేసినట్లు అమెరికా దళాలు చెప్పాయి. ప్రస్తుతం నెల రోజుల నుంచి ఇరాన్, అమెరికా మధ్య సీజ్‌ఫైర్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. అమెరికా సెంట్రల్ కమాండ్ ఈ ఘటన పట్ల సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. ఇరానీ దళాల నుంచి అకస్మాత్తుగా దాడులు జరగడం వల్ల ఆత్మరక్షణలో భాగంగా వాటిని అడ్డుకున్నట్లు సెంట్రల్ కమాండ్ చెప్పింది. అయితే ఈ దాడుల్లో నౌకలకు ఎటువంటి నష్టం జరగలేదని, కానీ అమెరికా దళాలను రక్షించేందుకు నిత్యం అప్రమత్తతంతో ఉంటామని మిలిటరీ చెప్పింది. ఇరానీ కేంద్రాలపై దాడి చేసినా ప్రస్తుతం కాల్పుల విరమణ కొనసాగుతూనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా తెలిపారు. మా నౌకలపై దాడి చేయాలని చూశారు, కానీ మేం వాళ్లను టార్గెట్ చేశామని ట్రంప్ అన్నారు. హార్ముజ్‌లోని ఖేసమ్ ద్వీపంలో శత్రు దేశాన్ని ఎదుర్కొన్నట్లు ఇరాన్ ప్రకటించింది. పర్షియన్ గల్ఫ్‌లో ఇరాన్ ఆధీనంలో ఉన్న అతిపెద్ద ద్వీపం అది. అక్కడ సుమారు లక్షన్నర మంది జీవిస్తున్నారు. ఆ దీవిలో వాటర్ డీసాలినేషన్ ప్లాంట్ కూడా ఉన్నది. పశ్చిమ టెహ్రాన్‌లోని బందర్ అబ్బాస్ పోర్టు వద్ద భారీ పేలుళ్ల శబ్ధాలు వినిపించాయి.



## ఇండోనేసియాలో బద్దలైన అగ్నిపర్వతం

### 20 మంది గల్లంతు

**జకార్తా,మే 8:** ఇండోనేసియాలోని మలుకులో ఇవాళ మోంట్ డుకోనో అగ్నిపర్వతం బద్దలైంది. ఈ ఘటనలో 20 మంది పర్వతారోహకులు గల్లంతైనట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. వారిలో ముగ్గురు మృతి చెందినట్లు తెలిపారు. అగ్నిపర్వతం విస్ఫోటనం చెందిన సమయంలో పలువురు విదేశీయులతో సహా మొత్తం 20 మంది పర్వతారోహకులు ఆ పర్వతంపై ఉన్నారని చెప్పారు. వారిలో ఏడుగురిని సురక్షితంగా కిందకు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, విస్ఫోటనం కొనసాగుతున్నందున మృత దేహాలను పర్వతం నుంచి ఇంకా వెలికి తీయలేదని అన్నారు. ఇదిలావుంటే బద్దలైన అగ్నిపర్వతం నుంచి దాదాపు 18 కిలోమీటర్ల ఎత్తువరకు దట్టంగా బూడిద ఎగసిపడి సమీప గ్రామాలను కప్పివేసిందని వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హాజార్డ్ మిటిగేషన్ అధికారులు వెల్లడించారు. దాంతో రెస్క్యూ సిబ్బంది సమీప గ్రామాలను ఖాళీ చేయించి, అక్కడి నివాసితులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మోంట్ డుకోనో అగ్నిపర్వతం మార్చి 29 నుంచి క్రియాశీలకంగా ఉండటంతో ఎప్పుడైనా బద్దలయ్యే అవకాశం ఉందని ఇప్పటికే తాము హెచ్చరికలు జారీ చేసారు.

9skl13:9skl13.qxd 08-05-2026 22:58 Page 1



## ఏఎస్‌పల్లి పాఠశాలకు అదనపు భవనం



కంచిలి, మే 8 ప్రభాతవార్త : కొల్లూరు పంచాయతీ ఎస్ పల్లిలో గల పాఠశాలకు అదనపు భవనం మంజూరైనట్లు ఐటిడిపి మండల అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి ప్రకటన ద్వారా పేర్కొన్నారు. గత నెలలో సమగ్ర శిక్ష అభియాన్ అర్జీ పెట్టడంతో ఫీల్డ్ ఇంజనీర్ రవికుమార్ పాఠశాల వద్దకు వచ్చి పరిశీలించి 51 మంది పిల్లలు బడిలో చదవడం వల్ల ఫేజ్ టు లో మనబడి మన భవిష్యత్తు పథకం ద్వారా ఒక భవనం మంజూరు అయినట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరంల పాఠశాలలో అత్యధికంగా విద్యార్థులు చేరికలు పెరుగుతుండడంతో మంజూరుకు కోరడంతో దీనిపై ఏఈ మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదిక పంపి మరో భవనం మంజూరయ్యేటట్లు చూస్తామని తెలిపారు. మంజూరు చేసినందుకు ఇచ్చాపురం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బాబు, కంచిలి మండలం టిడిపి అధ్యక్షులు మాదిన రామారావుకు ఏ ఎస్ పల్లి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం : బోయిన



కోటబొమ్మాళి, మే 8, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. సోమవారం ఆయన ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కరించారు. అలాగే ఉత్తమ ఫలితాలు సాధించిన శారద, గోవిందరాజులు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని కష్టపడుతున్నారని అందుకు మనమంతా సహకరించి మన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు బోయిన రమేష్, ఎంఈవోలు గోవింద్, డి.గోవిందరావు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన సత్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌తో సమస్యల పరిష్కారం : కూన



ఆమదాలవలస, మే 8 ప్రభాతవార్త: ప్రజా దర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతివారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఇండస్ట్రియట్ ఏరియా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతుల ను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్మన్ కె.వి. రాజ్యలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, ఎండ అప్పలనాయుడు, కూన ఆంజనేయులు, టిడిపి నాయకులు, క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నక్యాంటీన్‌కు రూ.10 వేలు వితరణ



కోటబొమ్మాళి, మే 8 : జలుమూరు మండలం కొమనాపల్లి గ్రామానికి చెందిన ముద్దాడ విజయనాయక్, హిమబిందు కుమారుడు విశాంత్ నాయుడు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక అన్నక్యాంటీన్‌కు రూ.10,116 వితరణగా అందజేశారు. ఈ మొత్తంను అన్న క్యాంటీన్ నిర్వాహకులు లాడి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విశాంత్ నాయుడు కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## క్రీడలతో మానసికోల్లాసం : ఎంఈవో



ఆముదాలవలస, మే 8, ప్రభాతవార్త : క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కే.అప్పల రాములు అన్నారు. శుక్రవారం ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న చిరంజీవి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ 3వ రోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్రికెట్ పోటీల్లో గెలుపు, ఓటమిలు సమానంగా భావించాలని క్రీడాకారులకు సూచించారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు పునాదిగా మారుతుందని భావించి పట్టుదలతో పోటీల్లో పాల్గొని విజయం సాధించాలన్నారు. అనం తరం క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాతపట్నం, ఆముదాలవలస మెట్టక్కివలస క్రికెట్ క్లబ్ మధ్య క్రికెట్ నిర్వహించారు. పాతపట్నం క్రికెట్ టీం టాస్ గెలిచి బ్యాటింగ్ చేయడంతో 20 ఓవర్లకు 152 పరుగులు చేయగా తర్వాత వచ్చిన మెట్టక్కివలస క్రికెట్ క్లబ్ సభ్యులు 153 పరుగులు చేసి విజయం సాధించారు. దీంతో ఆముదాలవలస మెట్టక్కివలస టీం గెలిచినట్లు క్రికెట్ నిర్వహణ కమిటీ సభ్యులు ప్రకటించారు. కార్యక్రమంలో టి20 క్రికెట్ నిర్వాహకులు తమ్మినేని విద్యాసాగర్, చిరంజీవి మెమోరియల్ క్రికెట్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులపై నమ్మకం పెంచేందుకు టీచర్ల కృషి



కంచిలి, మే 8 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంత విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కాకుండా చూడాలనే బాధ్యతతో మకరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు చేపట్టిన చేరికల ప్రచారం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. మండల విద్యాశాఖ అధికారి సప్పటి శివరాం ప్రసాద్ సూచనల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతాడ అప్పలరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం మకరాంపురం పంచాయతీ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు, క్రీడా ప్రోత్సాహం, అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయుల బోధన వంటి అంశాలను వివరించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కిశోర వికాసం.. బాలల స్వీయ అవగాహన కార్యక్రమం



వీరఘట్టం, మే 8, ప్రభాతవార్త : బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో బాలికల సమగ్ర అభివృద్ధి కోసం కిశోరి వికాసం పేరిట మే 1 నుండి జూన్ 11 వరకు ప్రత్యేక వేసవి శిబిరంలో భాగంగా శుక్రవారం మండలంలోని తలవరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ టి.కనకదుర్గ ఆధ్వర్యంలో కిశోర్ వికాసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాలకొండ సిడిపిఓ రంగ లక్ష్మి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోర్ వికాసం అనేది విద్య ప్రాముఖ్యత, ఆరోగ్యం, పోషకాహారంపై అవగాహన, ఋతు పరిశుభ్రత, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం పై శిక్షణ పిఓ సిఎస్ఓ, చట్టం, బాల్య వివాహాల నివారణ, టీనేజ్ ప్రెగ్నెన్సీ పై మార్గదర్శకత్వం మాదక ద్రవ్యాల నివారణ, సైబర్ భద్రతపై అవగాహన జీవనోపాధి అవకాశాలు, కెరీర్ కౌన్సెలింగ్, ఆర్థిక నిర్వహణపై కృప మండలంలో ఉన్నటువంటి కిశోరి బాలబాలికలు మరియు బాలురు అందరికీ ఈ సమ్మర్ స్పెషల్ ప్రత్యేక ప్రోగ్రాంలో శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కిశోర వికాసం కార్యక్రమం అన్ని గ్రామాల్లో జరుగుతున్నట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ వీరఘట్టం సూపర్వైజర్ విసమ్మ మాట్లాడుతూ బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. బాలల సంరక్షణ విభాగం ఔట్‌రీచ్ వర్కర్ రావాడ హరికృష్ణ, వన్ స్టాప్ సెంటర్ కౌన్సిలర్ పల్లవి, లీగల్ అడ్వకేట్ కవిత, పంచాయతీ సెక్రటరీ, మహిళా పోలీస్, అంగన్వాడీ వర్కర్స్, విలేజ్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ. 50 వేలు విరాళం



పాతపట్నం, మే 8 ప్రభాతవార్త : మండలంలోని సింగుపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయ ప్రతిష్ట వేడుకల్లో సూడా చైర్మన్ కొరికాన రవికుమార్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పీసిని చంద్రమోహన్ పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన సందర్భంగా వీరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం 50 వేల రూపాయల విరాళాన్ని గ్రామస్థులకు రవికుమార్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకుమ పూజ



ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త : స్థానిక కోదండ రామ స్వామి దేవాలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. దేవతా మూర్తులు విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా లక్ష కుంకుమ పూజ నిర్వహించారు. 108 మంది ఈ పూజల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



కవిటి, మే 8 ప్రభాతవార్త : కవిటి మండలం బి గొనపపుట్టుక ఉన్నత పాఠశాల ఆవరణలో వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని ఇన్‌చార్జ్ హెచ్ఎం బల్లెడ బాబురావు ప్రారంభించారు. ఈ శిబిరానికి శిక్షకులుగా స్థానిక పిఈటి శ్రీకాకుళం జిల్లా జిల్లా వాలీబాల్ జాయింట్ సెక్రెటరీ బి.రమేష్ వ్యవహరిస్తారు. ప్రతిరోజు ఉదయం సాయంకాలం జరిగే ఈ శిబిరాన్ని పదో తరగతిలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని బాబురావు అన్నారు. ఈ శిబిరం మే 31 వరకు కొనసాగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షకులు రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కిశోర వికాసంపై అవగాహన సదస్సు



పాతపట్నం, మే 8 ప్రభాతవార్త: తెంబూరు అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌమార దశలోని బాలికల ఆరోగ్యం, విద్య మరియు సామాజిక అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. కిశోర బాలికల్లో రక్తహీనత సమస్య లేకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బాలికలందరూ తప్పనిసరిగా చదువుకోవాలని, విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలియజేశారు. మగపిల్లలకు యువ గ్రూపులు ఏర్పాటు చేసి, మద్యపానం మరియు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఇలాంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఐసిపిఎస్ సోషల్ వర్కర్ జనార్ధన్, సూపర్ వైజర్ జి.అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ట మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, మే 8 ప్రభాతవార్త : సింగుపురం గ్రామంలో శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టా మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. దేవుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీ బలానికి మూల స్తంభాలు



పాతపట్నం, మే 8 ప్రభాతవార్త : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన క్యాడర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని కార్యకర్తలతో మాట్లాడారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలమని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చేర్చాలని సూచించారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త ప్రజల మధ్య విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల మద్దతే పార్టీకి ప్రాణమని, కార్యకర్తలే ఆ బలానికి ఆధారమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రజా దర్బార్ నిర్వహించి 45 వినతులను స్వీకరించి, వాటిని 15 రోజుల్లోగా పరిష్కరించేదు కృషి చేయాలని ఎమ్మెల్యే గోవిందరావు అధికారులను ఆదేశించారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కొత్తూరు, మే 8 ప్రభాతవార్త : స్థానిక కొత్తూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల సన్నాహాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జయంతి వేడుకలను పురస్కరించుకుని, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పోస్టర్‌ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తుల సమక్షంలో వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. హనుమాన్ జయంతి రోజున స్వామివారికి విశేష పూజలు, శాస్త్రోక్తమైన అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులందరికీ అన్నదాన కార్యక్రమంతో పాటు, భక్తి భావాన్ని చాటిచెప్పేలా భజన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం భక్తులకు ప్రసాద పంపిణీ జరిగింది. గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, విజయవంతంగా నిర్వహించాలని నిర్ణయించారు.

## రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు : ఏవో



ఆమదాలవలస, మే 7 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు రాయితీపై అందించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి మెట్ట మోహనరావు ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కట్టె జనుము పిల్లే పెసర జీలుగ విత్తనాలను రైతులకు 50శాతం రాయితీపై అందించనున్నట్టు చెప్పారు. విత్తనాలను సమీప రైతు సేవ కేంద్రాల్లో ఏఈఓల వద్ద అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ప్రభుత్వం, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ రాయితీపై అందిస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జీలుగ విత్తనాలు 10 కేజీలు ప్యాకెట్ రాయితీపై 800కు రైతులు పొందవచ్చు అన్నారు. అలాగే కట్టే జనుము విత్తనాలు 10 కేజీల బ్యాగ్ రాయితీతో 770 రూపాయలకు లభిస్తుందన్నారు. పిల్లి పెసర 8 కేజీల బ్యాగు 784 రూపాయలకు పొందవచ్చు అన్నారు. విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాల వద్ద గాని, వ్యవసాయ అధికారులు గాని సంప్రదించాలని వ్యవసాయ అధికారి మోహనరావు తెలిపారు.

## వైభవంగా అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట



ఇచ్ఛాపురం, మే 8 ప్రభాతవార్త : స్థానిక తారకేశ్వర స్వామి ఆలయం ఆవర ణలో నిర్మించిన అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రతిష్ట వైభవంగా జరిగింది. దుక్క తిరుపతి రెడ్డి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ సతీమణి నీలోత్పల ఈ పూజల్లో పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.

## పాఠశాలలో నమోదుశాతం పెంచండి



సంతబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో ప్రగతిని ప్రజలలోకి తీసుకెళ్లి పిల్లలు నమోదు శాతం పెంచాలని ఎంఈఓ చిన్నవాడు, అర్జునుడు అన్నారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలో శుక్రవారం ప్రచార రథాలు ద్వారా బడి పిలుస్తోంది నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాభోదన జరుగుతుందని, దానికి అనుగుణంగా ఫలితాలు కూడా వస్తున్నాయన్నారు. ఈ ప్రగతిని ప్రతి గ్రామంలోని ఉపాధ్యాయులు ప్రజలలోకి తీసుకొని వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు, సిఆర్ఎంటిలు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలు, 5ఏళ్ళ దాటిన పిల్లలు, ప్రైవేట్ పాఠశాలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలు ఆకర్షించి నమోదు కార్యక్రమాన్ని అందరి సహకారముతో చేపట్టారు.

## కల్తీ లేని ఆహార పదార్థాలు విక్రయించాలి



పాతపట్నం, మే 8 ప్రభాతవార్త : కల్తీ లేని ఆహార పదార్థాలు విక్రయించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని తెంబూరు గ్రామంలో జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి కిరాణా షాపులు, పాన్ షాపులను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా కల్తీ లేని ఆహార పదార్థాలు విక్రయించాలని, నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని షాపు యాజమాన్లను సూచించారు. అనంతరం ఫుడ్ ఐటమ్ పైన ఉండే ముగింపు తేదీలను ప్రతి షాప్‌కు వెళ్లి పరిశీలించారు.

# శ్రీకాకుళం వార్త



## పారదర్శకంగా రీ సర్వే చేపట్టాలి : జేసీ



వీరఘట్టం, మే 8 ప్రభాతవార్త : మండలంలోని వీరఘట్టం గ్రామంలో జరుగుతున్న రీసర్వే జీటీ పనులు, రైతుల ఈకేవైసీ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ రీసర్వే పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతుల భూ వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని, ఈకేవైసీ ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని రైతులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే, ఈకేవైసీ కార్యక్రమాలకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఏ.సాయి కామేశ్వరరావు వీఆర్వోలు వీఆర్ఏలు సంబంధిత రెవెన్యూ శాఖ సిబ్బంది, సర్వే సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ఐటీలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



రాజాం,మే 8 ప్రభాతవార్త : రాజాం, జిఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్సిటీ) మరియు ఐఐటీ గువాహటి నానో టెక్నాలజీ సెంటర్ సంయుక్తంగా నిర్వహించిన ఫ్రంటియర్స్ ఇన్ ఫిజికల్ అండ్ కెమికల్ సైన్సెస్ ఇన్నోవేషన్స్ ఇన్ అడ్వాన్స్డ్ మెటీరియల్స్ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ శుక్రవారం జి ఎం ఆర్ ఐ టి డీమ్డ్ యూనివర్సిటీలో ఘనంగా ముగిసింది. మే 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించిన కార్యక్రమంలో ఐఐటీ గోవాహటి తరపున కన్వీనర్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ పీ.పాము ప్రసంగిస్తూ నానో పదార్థాలు, శక్తి నిల్వ వ్యవస్థలు, కాటలిటిక్ పదార్థాలు, హైడ్రోజన్ నిల్వ, కార్బన్ సంగ్రహణ మరియు తిన్‌ఫిల్మ్ సాంకేతికతలలో అభివృద్ధి చెందుతున్న ధోరణులపై జరిగిన పరిశోధనా చర్చలు, ఈ ఎఫ్ డి పీ లో పాల్గొన్నవారికి ఎంత గానో ఉపయోగ పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ఎఫ్ డి పి మన శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా, అంతర శాఖీయ ఆలోచన, సహకార పరిశోధన మరియు విజ్ఞానశాస్త్రం, సాంకేతికతలో సమకాలీన సవాళ్లను పరిష్కరించే వినూత్న దృక్కోణాలను ప్రోత్సహించింది. కార్యక్రమ విజయవంతంగా ముగిసిన సందర్భంగా యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ జే.గిరీష్ , ఎగ్జిక్యూటివ్ డీన్ సైన్స్ అండ్ టెక్నాలజీ డాక్టర్. సిఎల్‌వీఆర్‌ఎస్‌వి ప్రసాద్ లు ఎఫ్ డి పి నిర్వహణ కమిటీకి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ డి పీ నిర్వహణ కమిటీ సభ్యులు డా. కె.కోటేశ్వరరావు, డా బి.విశ్వనా థం, డా డి.తేజేశ్వరరావు, డా.వి.ఢిల్లేశ్వరరావు, డా. ఎన్.సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాజాంలో ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం



రాజాం, మే 8 ప్రభాతవార్త : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాజాం శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ నందు యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు సర్ జీన్ హెన్రీ డ్యునెంట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ బృంద సభ్యులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాజాం శాఖ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత పెంకి చైతన్య కుమార్ మాట్లాడుతూ హెన్రీ డ్యునెంట్ గారి స్ఫూర్తితో రాజాం ప్రాంతంలో రెడ్ క్రాస్ ద్వారా చేసిన రక్తదానం, నేత్రదానం, అవయవదానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు పంపిణీ, ప్రకృతి విపత్తుల సమయంలో నిరాశ్రయులకు సహాయ సహకారాలు, పాఠశాల మరియు కళాశాలలో జూనియర్ రెడ్ క్రాస్,యూత్ రెడ్ క్రాస్ విభాగాల ఏర్పాటు మొదలగు కార్యక్రమాల గురించి వివరిస్తూ రానున్న రోజుల్లో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేయటంలో అందరూ ముందడుగు వేయాలని సమాజంలో సాటి వారికి సాయపడే దృక్పథాన్ని అలవరుచుకోవాలని ఈ సందర్భంగా తెలియచేశారు. విశాఖపట్నం రెడ్‌క్రాస్ ప్రతినిధి మహదాశ్రమం నర్సరాజు, బి.వి అచ్యుత కుమార్, పెంకి గౌరీశ్వరరావు, పోలాకి ఈశ్వరరావు, ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ బి.భాస్కర రావు, టి.ఒ యన్ లక్ష్మణరావు, మండల చైతన్య, కోళ్ళ యశస్సు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలి: తహసీల్దార్



కోటబొమ్మాళి, మే 8 ప్రభాతవార్త: గ్రామాల్లో రెవెన్యూ సమస్యలపై ప్రజలు సహకరించాలని స్థానిక తాసిల్దార్ సి.హెచ్.ఎస్.వి.కే. ప్రసాద్ రావు కోరారు. శుక్రవారం ఆయన మండలం హరిచంద్రపురం గ్రామంలో ఉద్యోగ విరమణ చేసిన సైనిక ఉద్యోగికి కేటాయించిన భూమికి సంబంధించి సమస్యను, అనంతరం, చిన్న హరిచంద్రపురం గ్రామ పరిధిలో వంశధార కాలువ గట్టు విషయమై వచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువర్గాలను ఒకచోట పెట్టి సమస్యను పరిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే చిట్టివలసలో దళితులకు సంబంధించి భూ సమస్యపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే కురుడు పంచాయతీ పరిధిలో సమస్యలపై గ్రామస్తులు ఇటీవల శ్రీకాకుళంలో దళితవాడల్లో ఎస్సీ కమిషన్ పర్యటించిన సందర్భంగా ఇచ్చిన ఫిర్యాదులు మేరకు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఆ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి బొకర నరేష్, ఎంపిటిసి చుక్క లోకనాథం, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నివగాం అయ్యప్ప ఆలయ కమిటీకి 'సిరిపురం' విరాళం



కొత్తూరు, మే 8 ప్రభాతవార్త : నివగాంలో జరగనున్న శ్రీ విజయ గణపతి, శ్రీ షిరిడి సాయిబాబాల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం, శ్రీ అయ్యప్ప ఆలయ 5వ వార్షికోత్సవ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ వేడుకల నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం గ్రామాన్ని సందర్శించి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. ఆలయాల్లో జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్న ఆయన, ఉత్సవాల నిర్వహణకు తన వంతుగా విరాళాన్ని అందజేసి దైవకార్యంలో భాగస్వాములయ్యారు. అనంతరం పక్కనే వెలసిన శ్రీశ్రీశ్రీ ఉమారుద్ర కేదారేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనతో పాటు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భీమారావు, జిల్లా అధికార ప్రతినిధి బైపల్లి పరమేశ్వరరావు, కొత్తూరు మండల అధ్యక్షులు బురడా భాస్కరరావు, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లం నాయుడు పాల్గొన్నారు.

ఫ్యాషన్ ఫ్యాషన్

# మెరిసె.. మెరిసె ఫ్యాషన్లు విరిసె





ప్రపంచ 'ఫ్యాషన్ వేదిక 'మెట్ గాలా' కోసం ఏటా ఆధునిక యువతరం ఎదురు చూస్తుంటారు. గత కొద్దికాలంగా తెలుగువాళ్లు కూడా ఆధునికత 'ఫాషన్‌వేర్'తో ఆ వేదికనై మెరుస్తున్నారు. అత్యంత ప్రతిష్ఠాకరంగా భావించే 'మెట్‌గాలా' ఈవెంట్‌లో సినీతారలు, సెలెబ్రిటీలు ఫ్యాషన్ ఆభరణాలు, అందంచిందించే వస్త్రాల తళుకు బెళుకులతో అలరిస్తుంటారు. న్యూయార్క్‌లోని మెట్రో మ్యూజియం ఆఫ్ ఆర్ట్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో జైపూర్ రాజవంశీకురాలు రాకుమారి గౌరవకుమారి, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ప్రారిశ్రామికవేత్త మేఘకృష్ణారెడ్డి శ్రీమతి సుధారెడ్డి, ముఖేష్ అంబానీ వారసురాలు ఇషా అంబానీ, నటాషా పూనెవాలా, సిమోన్ ఆష్లీ వగైరా ఎంతో మంది పాల్గొన్నారు. ఎంతోమంది మగవాళ్లు కూడా ఆడంబరాలు, ఆభరణాలు ధరించి ధగధగలాడారు. హైదరాబాద్ చెందిన శ్రీమతిసుధారెడ్డి మాచిలీపట్నం కలంకారీ పద్ధతిలో సహజసౌందర్యాన్ని మిణుకు మిణుకు మనింపించే చేనేత వస్త్రాన్ని ధరించారు. ఆమె మెడలో ధరించిన కంఠభరణం విలు ఎంతో తెలుసా. 15 మిలియన్ డాలర్లు. భారతీయ కరెన్సీలో 142.8కోట్లు. విక్టోరియన్ ఫినిషింగ్‌తో రోజ్‌కట్ డైమండ్స్‌లో రూపొందిన నెక్లెస్. దీనికి మధ్యలో 550 క్యారెట్ల లోతైన నీలిరంగు టాంజెనైట్ లాకెట్ ప్రధానాకర్షణగా కన్పిస్తోంది. ప్రముఖ స్టైలిస్ట్ మారియల్ హెనిన్ రూపకల్పన చేశారుప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా రూపొందించిన డ్రెస్‌లో ఆమె వీక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. 'ట్రీ ఆఫ్ లైఫ్' థీమ్‌తో పాలపిట్ట, జమ్మిచెట్టు కల్ప వృక్షం. తంగేడు వంటి అంశాల ప్రతిపదికగా డిజైన్‌ను రూపొందించారు. ఇషా అంబాని ప్రముఖ డిజైనర్ గౌరవ్‌గుప్తా రూపొందించిన గోల్డెన్ టిష్యూ సిల్క్ చీరను చూసి ఎంతోమంది వీక్షకులు ఆశ్చర్యంగా చూసారు. మరో విశేషమేమిటంటే దాదాపు 1800 క్యారెట్ల వజ్రాలను ఆమె ధరించిన ఈ బ్లౌజ్ పొదిగారు. భారతీయ వస్త్ర, వజ్రవైదూర్ల కళా కౌశలాన్ని ప్రతిబింబించే విధంగా రూపొందించడం విశేషం ఏమైతేనేం ఎందరో భారతీయసుందరాంగుల వస్త్ర విన్యాసాలను కళాత్మక ఆభరణాల వన్నెచిన్నెలతో 'మెటాగాలా' అద్భుతాలు అందించింది.





# మామిడి పండు ఇడ్లీలు



వేసవిలో మాత్రమే లభించే మామిడి వీటి కోసం ఏడాదంతా ఎదురుచూస్తుంటా. అయితే వీటిని నేరుగా, జ్యూస్ చేసుకొని తీసుకోవడం కాకుండా.. వీటితో నోరూరించే ఇడ్లీలు కూడా తయారుచేసుకోవచ్చు. **కావాల్సినవి :.** మామిడి పండు గుజ్జు - రెండు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్ స్పూన్లు , ఇడ్లీ రవ్వ పొడి- అర కప్పు, యాలకుల పొడి- అర టీస్పూను, మిరియాల పొడి- పావు టీ స్పూను, పెరుగు -అర కప్పు, పాలు - అర కప్పు, ఉప్పు- రుచికి తగినంత, జీడిపప్పు-గార్నిష్‌కి సరిపడా. **తయారీ :** బాణలిలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి. ఒక పెద్ద బౌల్‌లో మామిడి పండు గుజ్జు, చక్కెర పొడి, ఉప్పు, పెరుగు యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపు కోవాలి. ఈ మిశ్రమాన్ని రెండుగంటలపాటు నానబెట్టాలి. రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి.వ ఇడ్లీ పాత్రకు నెయ్యి రాసుకుని పండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పు పలుకులను ఇడ్లీ పిండిపైన గార్నిష్ చేసుకోవాలి. 6. 20 నిమిషాల పాటు సాధారణ మంటపై ఇడ్లీలను ఉడకనిస్తే రుచికి రుచి. ◻

# ఆరోగ్య భాగ్యం చియా విత్తనాలు

ఇటీవలి కాలంలో వాటి అధిక పోషక, ఔషధ విలువల కారణంగా చియా విత్తనాల వాడకం విపరీతంగా పెరిగిందనే చెప్పాలి. చియా విత్తనాలు సాధారణంగా చాలా చిన్నవిగా అండాకారంలో 2 మి.మీ. పొడవు 1-1.5 మి.మీ. వెడల్పు మరియు 1మి.మి. కంటే తక్కువ మందంతో ఉంటాయి. ఇవి నలుపు మరియు తెలుపు రంగుల్లో లభ్యమవుతాయి. నల్ల గింజలతో పోలిస్తే తెల్ల గింజలు పెద్దవిగా, మందంగా మరియు వెడల్పుగా ఉంటాయి. అయితే తెల్లవాటికన్నా నల్ల చియా గింజల్లోనే ప్రోటీన్స్ ఫైబర్ శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిలోని పోషకగుణాలు, ఔషధ విలువల ఆధారగా ప్రపంచంలోనే అత్యంత గుర్తింపు పొందిన ఆహారాల్లో ఒకటిగా మారాయి., చియా అనే పదం స్పానిష్ పదం చియాన్ నుండి వచ్చింది. దీని అర్థం నూనెగలది. మాయన్ భాషలో 'చియా' అంటే బలం అని అర్థం అలాగే చియాబాన్ అనే పదం అంటే బలపరిచేది అని అర్థం. ఇవి సాల్వియా హిస్పానికా అనే పుదీనా జాతి మొక్క నుండి లభించే అత్యంత పోషకమైన, చిన్న పరిమాణంలో ఉండే నలుపు/తెలుపు చియాలాగా కనిపించినప్పటికి వాటి ఆకృతిలో తేడా ఉంటుంది. ఈ మొక్క సాధారణంగా 1-15 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. దీని కాండం చతురస్రాకారంలో ఉంటుంది. దీని ఆకులు కాండానికి ఎదురెదుగా ముదురు ఆకుపచ్చ రంగులో ఈటె లేదా రంపపు ఆకారంలో ఉండి జంటలుగా పెరుగుతాయి. ఈ మొక్క చివరన చిన్న చిన్న ఊదా, నీలం లేదా తెల్లని పువ్వులు 3-4 మి.మీ చిన్నవిగా ఉంటాయి. వీటి పూలు ఎండిపోయిన తర్వాత, వాటిలో చిన్న అండాకారంలో ఉండే విత్తనాలు ఏర్పడతాయి. ఇవి దక్షిణ ఆఫ్రికా మధ్య అమెరికా, ఆగ్నేయాసియాల్లో సంబంధం కల్గి ఉంటాయి. వీటిని 3500 బిసి నుండి అజెక్‌లు మాయన్లు పండించేవారు. యుద్ధవీరులు, సుదూర ప్రయాణాలు చేసేవారు శక్తికోసం వీటిని ప్రధాన ఆహారం ఆ తీసుకునేవారు. అంతేగాకుండా పురాతన కాలంలో వీటిని కరెన్సీగా , దేవతలకి నైవేద్యంగా సమర్పించేవారు. 16వ శతాబ్దంలో స్పానిష్ అక్రమణ సమయంలో, స్థానిక సంస్కృతుల్ని రూపు మాపే ప్రయత్నంలో భాగంగా చియాసాగుని లేకపోవడం విశేషం. 20వ శతాబ్దంలో వీటి అద్భుతమైన పోషక విలువల్ని శాస్త్రవేత్తలు గుర్తించడంతో ఇవి వెలుగులోకి రావడం గమనర్హం. వీటిని అద్భుత విత్తనాలు, సూపర్ విత్తనాలు. సూపర్‌ఫుడ్,మాయాజాలం, ఓర్పు గల పరుగువీరుల ఆహారం అని పిలుస్తారు ఎందుకంటే ఇవి నిర్దిష్ట వ్యాధులు, రుగ్మతలకి చికిత్స చేయడానికి వాటిని నివారించడానికి సహాయపడే ముఖ్యమైన పోషకాలని చెప్పవచ్చు. దీంతో యూరోప్‌లో చియా విత్తనాల్ని ఒక నూతన ఆహారంగా పరిగణిస్తారు. వీటిని డైరక్ట్‌గా తీసుకోరాదు. వీటిని నానబెట్టి తీసుకోవాలి. నానబెట్టినపుడు దీని బరువుకి 12 రెట్లు వరకు ద్రవాన్ని పీల్చుకొని ఒక ప్రత్యేకమైన జెల్ వంటి ఆకృతిని ఇవ్వడం విశేషం. చియా విత్తనాల నుండి తయారు చేసే నూనె నేడు మార్కెట్లో అత్యంత విలువైన నూనెల్లో ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా మెక్సికో, ఆస్ట్రేలియా, బొలీలియా, కొలంబియా, పెరూ, అర్జెంటీనా, అమెరికా ఐరోపాలో వీటిని విస్తృతంగా పండిస్తారు. దీన్ని బీన్స్ తర్వాత రెండవ ప్రధాన పంటగా పండించడం విశేషం. ఇవిసాల్వియా ప్రజాతికి చెందినవి. **ఆరోగ్యప్రయోజనాలు:** చియాగింజలకి ద్రవాల్ని శోషించుకునే సామర్థ్యం కారణంగా, ఇవి అధిక కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తపోటుని తగ్గించడమే కాకుండా వాపుల్ని తగ్గించడానికి సహాయపడతాయి. వీటిలోని అధిక ఫైబర్ ప్రోటీన్స్ వల్ల ఎక్కువసేపు కడుపునిండిన ట్లుండి అధిక ఆకలిని తగ్గించి, చిరుతిళ్ళనితిన డాన్ని నివారి స్తాయి. అంతే కాకుండా బరువుని తగ్గిస్తాయి.



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

# కళ్లు మూస్తే గుర్తొస్తుంది



మనలో చాలా మంది ఏదో ధ్యాసలో పడి కొన్ని విషయాలను మర్చిపోతుంటాం. తిరిగి ఎంత ప్రయత్నించినా గుర్తు రాదు. అయితే 15 నిమిసాలు కల్లు మూసుకోండి. అదే గుర్తొస్తుంది. ఎల అంటారా.. లీగల్ అండన నక్రిమినాలజీ సైకాలజీ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం కొన్ని నేరాలు జరిగినప్పుడు దానికి సంబం ధించిన ప్రత్యేక్ష సాక్షులు ఏదైనా విషయం మర్చిపోతే దానిని గుర్తు చేసుకోవ డానికి ఒక సారి కళ్లు మూసు కుంటారట. అప్పుడు మరింత సమాచారాన్ని గుర్తు తెచ్చుకుంటారని పరిశోధనల్లో తేలింది. కాబట్టి, ఇకపై ఏదైనామర్చి పోయినప్పుడు ప్రశాంతంగా కళ్లు మూసుకొని ఆలోచించండిచాలు. ఠక్కున గుర్తొచ్చేస్తాయి. *

# రాజయోగం

వేగవంత మైన ఈ ఆధునీకం మైన కాలంలో ఆనందము పరమానందము అంటే.. ప్రాణాయమము శారీకరంగా చేస్తూ, శ్రీ పార్వతీ పరమేశ్వరులను ప్రత్యక్ష దైవాలైన తల్లిదండ్రులను లేదా సూర్య భగవానుడినీ లేదా పితృదేవతలను మానసీకంగా ఏకాగ్రతతో ధ్యానించండి ప్రతీరోజూ, ప్రతీ ఒక్కరూ, ఒకే ఒక్క 1నుండి-21 నిమిషకాలములో వెంటనే ప్రారంభించి, ధ్యానం చేసి చూడండి చాలు. మనో నియంత్రణా, శారీరక దృఢత్వం, సంపూర్ణమయైన ఆయురార్యోగానే, పరిపూర్ణమైన, శాశ్వతమైన, ఆనందకరమైన జీవితాన్ని గడిపే అదృష్టం తెలిసి కలసి వస్తుంది, ఈ భూప్రపంచ మానవాళికి మన మానవులకు సకల జీవరాశిలో సామాన్య మానవుల నుంచి, సర్వం సహామేధో మానవుల వరకు మన అందరికీ అందించిన అత్యంత దగ్గరి, అతిసులభతర మహర్షుల రాజయోగ మార్గం అది.

- గండికోట యతిరాజులు

# తెర

# 'పెద్ది' ఫైనల్ ఎడిట్ లాక్డ్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రూరల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'పెద్ది'తో వెండితెరపై సంచలనం సృష్టించడానికి సిద్ధమవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు బుచ్చి బాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటైన ఖిపెద్దిఖి ఫైనల్ ఎడిట్‌ను మేకర్స్ లాక్ చేశారు. దీంతో ఈ సినిమాకు సంబంధించిన ఫైనల్ కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. షార్ప్, ఎమోషనల్ డెప్త్ తీసుకురావడంలో పేరుపొందిన జాతీయ అవార్డు గ్రహీత, ఎడిటర్ నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. బుచ్చి బాబు సానా గ్రేట్ విజన్ తో ఖిపెద్దిఖి ఎమోషన్, యాక్షన్, గ్రాండియర్ తో నిండిన ఒక భారీ సినిమాటిక్ అనుభూతిని అందించబోతుంది. ఈ సినిమా కోసం రామ్‌చరణ్ కంప్లీట్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్‌లో ఆయన మేకోవర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టు కుంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. టెక్నికల్‌గా పెద్ది అత్యున్నత స్థాయిలో తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

# 'అనకాపల్లి' నుంచి 'లబ్బరు బొమ్మ' సాంగ్ రిలీజ్

భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి' నుంచి



'లబ్బరు బొమ్మ' సాంగ్ రిలీజ్..భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కంద్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న రా అండ్ రస్టిక్ చిత్రం అనకాపల్లి. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కంద్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కి ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్‌ను, పాటల్ని రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు.తాజాగా 'అనకాపల్లి' నుంచి అదిరిపోయే మాస్ సాంగ్ ను రిలీజ్ చేశారు. లబ్బరు బొమ్మ అంటూ సాగే ఈ ఐటం సాంగ్ అదిరిపోయిందని చెప్పుకోవచ్చు. ఇందులో తారక్ పొన్నప్ప స్టెప్పులు, నందినీ రాయ్ అందాలు ప్రేక్షకుల్ని కట్టి పడేసేలా ఉన్నాయి. ఇక రాంబాబు గోశాల సాహిత్యం ఎంతో ఫన్నీగా ఉండటంతో పాటుగా దేవ్ జండ్ క్యాచీ ట్యూన్ ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఇక శ్రీ కృష్ణ, సాహితీ చాగంటి గాత్రం మరింత స్పెషల్ అట్రాక్షన్ అని చెప్పుకోవచ్చు. యశ్ మాస్టర్ కొరియోగ్రఫీతో ఈ పాట మరింత ప్రత్యేకంగా మారింది. ఇప్పటికే 'అమ్మోరు దిగినాది' అనే పాట యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది.ఇక ఈ లబ్బరు బొమ్మ కూడా చార్ట్ బస్టర్‌గా నిలిచేలా ఉంది. మాస్ ఆడియెన్స్‌కి నచ్చే యాక్షన్ సీక్వెన్స్, యూత్ మెచ్చే లవ్ ట్రాక్, ఫ్యామిలీ ఆడియెన్స్‌కి కనెక్ట్ అయ్యే ఎమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అనకాపల్లి. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కంద్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీలో విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కి ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన టీజర్‌ను, పాటల్ని రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు.తాజాగా 'అనకాపల్లి' నుంచి అదిరిపోయే మాస్ సాంగ్‌ను రిలీజ్ చేశారు

# దుల్కర్ 'ఐ యామ్ గేమ్' ఆగస్టులో రిలీజ్



దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న 'ఐ యామ్ గేమ్' ప్రస్తుతం ప్రేక్షకుల్లో భారీ అంచనాలు క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా మారింది. దక్షి ణ భారత దేశంలోని 100కి పైగా లొకేషన్లలో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.తాజాగా దుల్కర్ సల్మాన్ ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. తన కెరీర్‌లో ఇప్పటివరకు చేసిన సినిమాల్లో ఐ యామ్ గేమ్"నే అత్యంత స్టైలిష్ ఫిల్మ్ అని తెలిపారు. సినిమాలో తన పాత్రతో పాటు మొత్తం వరల్డ్‌ని చాలా మోడర్న్, స్టైలిష్‌గా డిజైన్ చేశారని చెప్పారు. దర్శకుడు నహాస్ హిదాయత్ ప్రత్యేకంగా తనని ఓ కొత్త స్టైలిష్ అవతార్‌లో చూపించాలని భావించారని, అదే ఈ ప్రాజెక్ట్‌కు హైలెట్ గా మారిందని తెలిపారు.బ్లాక్‌బస్టర్ 'ఆర్‌డీఎక్స్' తర్వాత నహాస్ హిదాయత్ తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను 2026 ఆగస్టులో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న ఈ చిత్రం, మలయాళ సినీ పరిశ్రమలో కూడా అత్యంత పెద్ద రిలీజ్‌లలో ఒకటిగా నిలవనుంది.

వే ఫారర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. షహబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ కథా రచన అందించారు. 'లోకా' వంటి మెగా బ్లాక్‌బస్టర్ తర్వాత వే ఫారర్ ఫిలిమ్స్ నుంచి వస్తున్న తదుపరి చిత్రం ఇదే.

# 'దేత్తడి' సెకండ్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభం



రౌడీ బాయ్స్, లవ్ మీ సినిమాలతో పాపులరైన యంగ్ ట్యాలెంటెడ్ ఆశిష్ హీరోగా, సక్సెస్‌ఫుల్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'దేత్తడి'. ఈ ప్రాజెక్ట్ తో దర్శకుడిగా ఆదిత్య రావు గంగసాని పరిచయం అవుతు న్నారు. హైదరాబాద్ కల్చర్ బ్యాక్‌డ్రాప్‌లో కొత్త స్టోరీని ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటిటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్, గ్లింప్స్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ సెకండ్ షూటింగ్ షెడ్యూల్ ప్రారంభించారు. ఆశిష్ తో పాటు కీలక నటీనటులు ఈ షెడ్యూల్ లో పాల్గొంటున్నారు.'దేత్తడి" సినిమాలో హై ఎమోషన్‌తో పాటు కొత్తగా చూపించే కల్చరర్ బ్యాక్‌డ్రాప్ స్టోరీ ఉండబోతోంది.ఆశిష్ పూర్తిగా మాస్ లుక్‌లో కనిపించడమే కాకుండా, ఒరిజినల్ హైదరాబాద్ స్లాంగ్‌లో డైలాగ్స్ చెప్పబోతున్నారు. ఈ సినిమాకు మ్యూజిక్ జునైద్ కుమార్ అందిస్తున్నారు. ప్రసన్న కుమార్ బెజవాడ స్క్రీన్‌ప్లే, డైలాగ్స్‌తో పాటు క్రియేటివ్ హెడ్‌గా కూడా పని చేస్తున్నారు.

# జూన్ 13న శిల్పకళా వేదికలో 'టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట'



వేదం ఆర్ట్ ఆధ్వర్యంలో జూన్ 13న, శిల్పకళావేదిక హైదరాబాద్‌లో సంగీత ప్రియులకు మరపురాని సంగీత వేడుకగా నిలవనున్న 'టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట" కాన్సర్ట్‌కు సంబంధించిన మీడియా సమావేశం.ప్రముఖ గాయని సునీత ఉపద్రష్ట ముఖ్య అతిథిగా హాజరై మీడియాతో ముచ్చటించారు. కాన్సర్ట్ ప్రత్యేకతలు, సంగీత కాన్సెప్ట్, ప్రేక్షకులకు అందించబోయే అద్భుతమైన సంగీత అనుభూతి గురించి ఆమె ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ కాన్సర్ట్‌లో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వనున్న ప్రముఖ గాయకుడు శ్రీ కృష్ణ ధనుజయ్ కూడా మీడియా సమావేశంలో పాల్గొని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ, తరతరాల సంగీతాన్ని ఒకే వేదికపై ప్రేక్షకులకు అందించే ఈ ప్రత్యేక కాన్సర్ట్‌లో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 'టైమ్‌లెస్' ద్వారా స్వర్ణయుగం లోని చిరస్మరణీయ గీతాలతో పాటు నేటి ప్రేక్షకులు అభిమానించే మెలోడీలను కూడా అందించనున్నట్లు తెలిపారు. కాన్సర్ట్ నిర్వాహ కులు మాట్లాడుతూ, అమెరికా భారతదేశంలో భారీ స్థాయి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన వేదం ఆర్ట్స్ సంస్థ హైదరాబాద లో తమ ప్రతిష్టాత్మక కార్యక్రమంగా 'టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట'ను తీసుకురావడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు సంగీత ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన స్వరాలలో ఒకరిగా సునీతకు ఉన్న ప్రత్యేక స్థానంతో ఈ అనుబంధం తమకు ఎంతో విశేషమని తెలిపారు. సంగీతం, జ్ఞాపకాలు, భావోద్వేగాలను ఒకే వేదికపైకి తీసుకురానున్న ఈ కాన్సర్ట్ హైదరాబాద్‌లో అత్యంత గుర్తుండిపోయే సంగీత సాయంత్రాలలో ఒకటిగా నిలవనుంది.' టైమ్‌లెస్ విత్ సునీత ఉపద్రష్ట" కాన్సర్ట్ టికెట్లు ప్రస్తుతం బుక్ మై షోలో అందుబాటులోఉన్నాయి.

# 'పవర్‌పేట' పవర్‌ఫుల్ గ్లింప్స్ రిలీజ్



విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నేతృత్వంలోని ప్రముఖ బ్యానర్ 70 ఎంటర్‌టైన్‌మెంట్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో రాబోతుంది. బలమైన కథనంతో కూడిన సినిమాలకు మద్దతు ఇవ్వడంలో పేరుపొందిన ఈ నిర్మాణ సంస్థ తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తుండగా, రచయిత నుంచి దర్శకుడిగా మారిన కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పుట్టినరోజు సందర్భంగా, పవర్‌పేట చిత్ర నిర్మాతలు ఆకట్టుకునే గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ థియేటర్‌లో ఫస్ట్ డే ఫస్ట్ షో హంగామాతో హై వోల్టేజ్ మూడ్‌లో ప్రారంభమవుతుంది. అభిమానుల అరుపులు, సంబరాల మధ్య హీరో ఎంట్రీ, సిగరెట్ తాగుతూ సింహం గురించి పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పడం అలరించింది ఆ తర్వాత ఆ నేల స్వభావం, దానికి శక్తినిచ్చే మనుషుల గురించి చెబుతూ తన పాత్ర ఇంటెన్స్ చూపించారు. థియేటర్ స్క్రీన్‌పై బాణాసంచా విసిరే సీన్‌తో గ్లింప్స్ మరింత మాస్ ఫీల్‌ను అందించింది.

9vzm15:9vzm15.qxd 09-05-2026 00:33 Page 1



విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## వీధి దీపాల సమస్య పరిష్కరించండి



గరివిడి, మే 8, ప్రభాత వార్త: కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీ లో గత కొంత కాలంగా నెలకొన్న వీది దీపాలు సమస్య తక్షణమే పరిష్కరించాలని కోరుతూ చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావుకి పంచాయతీ వాసులు విన్న వించారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు చీపురుపల్లి ఎఎంసి డైరెక్టర్ గొట్టిముక్కల సత్తిరాజు,మండల టిడిపి కార్యదర్శి సీరపు శ్రీను, పట్టణ టిడిపి నాయకుడు దుక్క రామకృష్ణ,సత్యం తదితరులు వినతిపత్రం సమర్పించారు. కొండ పాలెం పంచాయతీ లో నాసిరకం విద్యుత్తు బల్బులు వేయడం వారం రోజుల్లోనే బల్బులు కాలిపోయి పంచాయతీ చీకటి మయం అవుతోందని వారు ఎమ్మెల్యే కి వివరించారు. గత టిడిపి హయాంలో పంచాయతీ లో 1140 ఎల్ ఈ డి బల్బులు అన్ని కాలనీల్లో గల విద్యుత్తు స్థంబాలకు అమర్చారని వారన్నారు. ప్రస్తుతం నాసి రకం బల్బులు అమర్చి చేతులు దులుపు కోవడంతో పంచాయతీ నిత్యం గాఢాంధకారం లోకి వెళ్ళి ప్రమాదాలు జరిగే పరిస్థితి, ఆపై కుక్కలు కాటు వేసే దుస్థితి నెలకొందని వారు ఆవేదన చెందారు. తక్షణమే ఎల్ ఈ డి బల్బులు మంజూరు చేయాలని వారు ఎమ్మెల్యే కిమిడి కు వారు కోరారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు సారేపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబా ఆలయ ప్రతిష్ట పూజలు



దత్తిరాజేరు, మే 8, ప్రభాత వార్త: మండల పరిధిలో గల మరడ్నా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ మందిర ప్రతిష్ట మహోత్సవపూజలు శుక్రవారం చేశారు పురోహితులు రవి గురు స్వామి మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు జరిపారుఆలయ నిర్వాహకులువేముల తిరుమల గణేష్ లక్ష్మి శ్రీను నీరజాక్షి నారాయణరావు రవణమ్మ దంపతులకు ప్రతిష్ట పూజలు ఘనంగా చేశారు ప్రతిష్ట మహోత్సవానికి భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు హోమాలు విగ్రహ ఊరేగింపు విశేష పూజలు జరిపారు దాతలు సహాయసహకారము మరియు గ్రామస్తులు ఆర్థిక సహకారంతో షిరిడి సాయిబాబా మందిరం పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు గుగ్గులపునారాయణరావు అన్నారు శనివారం శిరిడి సాయి బాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిపి అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని యావన్మంది భక్తులు వచ్చి శిరిడి సాయిబాబా దివ్య ఆశీస్సులు పొందాలని బాబా వారి కరుణాకటాక్షం మనందరిపై ఉండాలని మీ అందరూసకుటుంబ సమేతంగా వచ్చి స్వామి వారి ప్రతిష్ట మహోత్సవకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి : సీడీపీవో



గరివిడి, మే8, ప్రభాత వార్త: బాల్య వివాహాలు కి దూరంగా ఉండాలని బాలికలకు ఐసిడిఎస్ సి డి పి ఓ ఎన్. ఆరుద్ర తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం లో పెళ్లిళ్లు చేయకూడదని పేర్కొన్నారు. బాల్య వివాహాలు వలన అనేక అవరోధాలు ఎదురవుతాయని ఆమె స్పష్టం చేశారు. బాలికలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఉత్పన్నమయ్యే అనర్థాలు ఆమె వివరించారు.చిన్న వయసులోనే పెళ్లి జరిగితే జీవితం అంతా రోగాలు తో సహవాసం చేసే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు.మే 1 నుండి జూన్ 11 వరకు వేసవి సెలవుల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్య , ఆరోగ్యం,వృత్తి నైపుణ్యత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం మండలం లోని కోదూరు రిక్షా కాలనీ లోగల అంగన్వాడీ కేంద్రంలో బాల బాలికలకు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరుద్ర మాట్లాడుతూ కిషోర్ బాలికలు రక్త హీనతకు గురికాకుండా ఉండేందుకు గాను ఏ విధమైన బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలో వివరించారు. స్పర్శపై కూడా ఆమె అనేక అంశాలను పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ మల్లాజ్యోషుల జ్యోతి, అంగన్వాడీ టీచర్ కుప్పిలి జగన్మోహిని పాల్గొన్నారు.

## ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



దత్తిరాజేరు, మే 8, ప్రభాతవార్త : రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే షాపు డీలర్ల పై చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహాయక సంచాలకులు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మానాపురం సంతోటలో కొల్ల నరసింహ స్వామి సన్స్ ప్రైవేట్ ఎరువుల దుకాణం షాపును మండల వ్యవసాయ అధికారి కే. గోవిందమ్మతో కలిసి షాపును తనిఖీ చేశారు. ముందుగా స్టాక్ రికార్డులను పరిశీలించి తదుపరి గొడవల్లో ఉన్న యూరియా కాంప్లెక్స్ ఎరువులు పరిశీలించారు. ఎరువులను నిర్ణీత ధరకే రైతులకు అమ్మాలని మండల వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో ఎరువుల అమ్మకం జరపాలన్నారు రైతులకు తప్పనిసరిగా రసీదు రాసి ఇవ్వాలన్నారు.

## ఎస్‌బీఐ ఉద్యోగుల సమ్మె



బొబ్బిలి, మే 8 ప్రభాతవార్త : ఆల్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్ పిలుపుమేరకు ఈనెల 25, 26 తేదీల్లో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా నేడు బొబ్బిలి రీజన్లో వివిధ స్టేట్ బ్యాంకుల శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ సమ్మె నిర్వహించారు. బొబ్బిలి ప్రధాన శాఖ వద్ద మోన దీక్ష కార్యక్రమం చేపట్టడం జరిగిందని బొబ్బిలి రీజనల్ సెక్రెటరీ పి రాజేశ్వ రరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెసెంజర్ మరియు ఆర్మీ గార్డ్ నియామకాలు జరపాలని స్టాఫ్ ప్రమోషన్ సంబంధించి ప్రోగ్రెషన్ స్కీం అమలు పరచాలని పాత పెన్షన్ స్కీం విధానాన్ని పునరుద్ధరించాలని కొత్త పెన్షన్ విధానంలో ఫండ్ మేనేజ్మెంట్ ఆప్షన్ లో మార్పు కొరకు 2019 వ సంవత్సరం తర్వాత జరిగిన స్టాఫ్ నియమాకాల్లో అంతర్ సర్కిల్ బదిలీల నిబంధనలో మార్పులు తీసుకొని రావాలని ఉద్యోగస్తుల మెడికల్ స్కీం విధానంలో మార్పులు తీసుకు రావాలని వివిధ స్థాయిలో ఉద్యోగస్తుల ఖాళీలను భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు ఈనెల 25 26వ తేదీల్లో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఖాతాదారులకు విజ్ఞప్తి చేస్తున్నమన్నారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సంఘాలతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన : టౌన్ సీఐ



సాలూరు, మే8, ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో 24 గంటల్లో ఎన్నో కేసులు చేదించడమే కాకుండా ప్రజలకు అలాగే ప్రత్యేకంగా మహిళలు భద్రతకు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి తన మార్క్ చూపెడుతున్న యంగ్ డైనమిక్ టౌన్ సీఐ అప్ప లనాయుడుకు జనాలు హ్యాట్సాఫ్ చెప్తున్నారు.అదే విధంగా బుధవారం సీఐ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలు ఇంకా మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన నిర్వహించారు. అందులో భాగంగా ఆర్టీసీ కాంప్లెక్స్ లో మహిళలకు పలు సూచనలు చేస్తూ రాత్రి నిర్మానుష్య ప్రాంతాలలో ఒంటరిగా ప్రయాణించరాదని ఇంకా వేధింపులకు గురైయితే పోలీసులకు ఇంకా కుటుంబ సభ్యులకు వెంటనే సమాచారం అందించాలన్నారు.అలాగే అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నెంబర్లకు డైల్ చేసి పరిస్థితి తెలియజేయాలన్నారు.అంతే కాకుండా స్పెషల్ డ్రైవ్ లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని అలాగే ట్రిపుల్ డ్రైవింగ్,ఓవర్ స్పీడ్ వెళ్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే ఆటోలలో అనుమతి కన్నా ఎక్కువ మందిని ప్రయాణికులను ఎక్కించరాదని ఇంకా ఓవర్ లోడ్‌తో వెళ్తే యాక్సిడెంట్లు ఎక్కువ జరిగే ప్రమాదం ఉందని అందుకే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణ ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## థామస్‌పేటలో కిశోరి వికాసం కార్యక్రమం




నెల్లిమర్ల, మే 8, ప్రభాతవార్త : నెల్లిమర్ల సెక్టార్ పరిధిలో థామస్ పేట 1, 2 అంగన్వాడి కేంద్రాలలో1118 సంవత్సరముల లోపు సఖి గ్రూప్స్, 1118 సంవత్సరముల లోపు యువ గ్రూపు కిశోరీలకి ప్రతి మంగళవారం, శుక్రవారం అవగాహన కల్పించడం జరుగుతుంది. అందులో భాగంగా శుక్రవారం రక్తహీనత గురించి, రక్తహీనత లక్షణాలు, రక్తహీనత వలన కలిగిన సమస్యలు పోషకాహారం గురించి, బాల్యవివాహాలు, ఫోక్స్ చట్టాలు, మత్తు పదార్థాలు విద్య గురించి సెక్టార్ సూపర్వైజర్ టి త్రినాధ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాల బాలికలు, అంగన్వాడీ టీచర్స్ ఎస్.సరస్వతి, హెల్పర్స్ నాగమణి, కుమారి ఆశలు పాల్గొన్నారు.

## బాధితుడికి బీమా చెక్కు అందజేత



నెల్లిమర్ల, మే 8, ప్రభాతవార్త : మండలంలోని సీతారామునిపేట గ్రామానికి చెందిన కిలారి రాజా రావుకు నెల్లిమర్ల స్టేట్ బ్యాంక్ మేనేజర్ సత్యనారా యణ శుక్రవారం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కు సంబంధించి రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. నెల్లిమర్ల స్టేట్ బ్యాంకులో పీఎం సురక్ష భీమ యోజన పథకంలో రాజారావు కుమారుడు కిలారి కిషోర్ గతంలో చేరారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కిషోర్ మరణించడంతో భీమా సొమ్ము 2 లక్షల రూపాయలు చెక్కును కిషోర్ తండ్రి రాజారావుకు బ్యాంకు మేనేజర్ అం దజేశారు. భీమ సొమ్ము అందజేతలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు శ్రీకాంత్ , జనా సంధ్య , నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ డైరెక్టర్ ఆంజనేయులుకు బ్యాంకు మేనేజర్ సత్యనారాయణకు లబ్ధిదారుడు కిషోర్ కుటుంబీకులు ధన్యవాదాలు తెలిపారు.

## క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ముగ్గురు అరెస్టు



లక్క వరపు కోట, మే 8 ప్రభాత వార్త : మండలంలోని ఘనివాడ గ్రామ సమీపంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులు ఎల్ కోట పోలీసులు పట్టుకోవడం జరిగింది అని ఎస్ ఐ జె రామకృష్ణ విలేకర్ల కి తెలిపారు పట్టు బడిన ముగ్గురు లక్క వరపు కోట మండలం చెందిన వ్యక్తులు గా గుర్తించామని ఎస్ ఐ తెలిపారు , విశాఖపట్నం కి చెందిన మరో మగ్గురు పరారీ లో ఉన్నట్లు తెలిపారు పట్టు బడిన వ్యక్తులు నుండి 47,000 రూపాయలు డబ్బులు మరియు 2 మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకుని వారిపై ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ కింద కేసు నమోదు చెయ్యడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు . ఎవరైనా సరే బెట్టింగ్ జూదం లేదంటే ఇతర చట్ట విరుద్ధమైన ఆటలు ఆడుతున్నట్లు తెలిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఎస్ ఐ హెచ్చరించారు .

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



భోగాపురం, మే 8,(ప్రభాతవార్త): నిరంతరం ప్రజల పక్షాన పోరాడి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు నెల్లిమర్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకంనాగమాధవి అన్నారు.నెల్లిమర్ల ప్రజల సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం మండలంలోని ముంజేరు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగమాధవి ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పలు సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించారు. నియోజకవర్గంలోని పలు మండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు.గ్రామాల్లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాల మార్పిడి, దెబ్బతిన్న సి.సి రోడ్ల మరమ్మతులు, తాగునీటి సమస్యలు,"అన్నదాత సుఖీభవ పథకంలో సాంకేతిక ఇబ్బందులు, అర్హులైన వారికి పెన్షన్ల మంజూరులో జాప్యం వంటి అంశాలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కూడా కోరారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడం ప్రజాప్రతినిధిగా నా బాధ్యత అని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాగ మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి ముఖ్య నాయకులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## షాపుల్లోకి దూసుకెళ్లిన బొలేరో వాహనం ... ఒకరి మృతి



కొమరాడ, మే 8 ప్రభాతవార్త : మండల కేంద్రంలో రహదారికి పక్కన ఉన్న షాపుల్లోకి శుక్రవారం మధ్యాహ్నం పార్వతీపురం వైపు నుంచి వస్తున్న బొలెరో వ్యాన్ దూసుకుపోవడంతో ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పార్వతీపురం నుంచి కూనేరు వైపు వెళుతున్న బొలోరో వ్యాన్ వేగంగా వచ్చి రహదారి ప్రక్కన ఉన్న షాపుల్లోకి దూసుకుపోయింది. షాపులు వద్ద నిలుచుని ఉన్న మరడాన చిన్నం నాయుడు, బాబి, జోసఫ్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో చిన్నమనాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. బాబి జోసెఫ్ లను 108 ద్వారా స్థానికులు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. బాబీ తలపై తీవ్ర గాయాలయ్యాయి. అంతేకాకుండా కాలు కూడా విరిగినట్లు చెప్తున్నారు. జోసెఫ్‌కు కూడా తీవ్ర గాయాలయ్యాయి. జరిగిన ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 12 న చీపురుపల్లిలో భారీ బైక్ ర్యాలీ



చీపురుపల్లి, మే 8, ప్రభాతవార్త : హనుమాన్ జయంతి సందర్భంగా మే 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు చీపురుపల్లి మూడు రోడ్లు జంక్షన్ నుండి భారీ బైక్ ర్యాలీ విశ్వ హిందూ పరిషత్ , భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం నాడు ప్రకటించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, హిందూ సమాజ ఐక్యతను చాటిచెప్పే విధంగా నిర్వహించనున్న ఈ ర్యాలీలో పరిసర గ్రామాల హిందూ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యులు , హిందూ కార్యకర్తలు సర్వసిద్ధి భాస్కరరావు, పి.వి. రామయ్య, ఇప్పిలి కృష్ణ, గీతా ప్రకాష్, నంద స్వామి, ఆర్య సమాజం అప్పలనాయుడు, మన్నెపూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించండి... దళితులకు న్యాయం చేయండి



చీపురుపల్లి, మే 8 ప్రభాత వార్త : నియోజకవర్గ పరిధిలోని దళితులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించి ఆక్రమణలు తొలగించి దళితులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ రావాడ సీతారాం అధికారులకు కోరారు. శుక్రవారం నాడు చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని నడిపల్లి కొమరం పదారిపేట చీపురుపల్లి పట్టణ ప్రధాన కేంద్రాల్లో ఆయన పర్యటన చేశారు. ప్రత్యేకించి చీపురుపల్లి పట్టణ పరిధిలోని సర్వే నెంబర్ 138 లో ఎకరా ఆరు సెంట్లు భూమికి సంబంధించి జరిగిన ఆక్రమణమైన తనకు ఫిర్యాదు అందిందని దీనిపై సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకొని ఆక్రమణకు గురైన భూములను దళిత సంఘాలకు అప్పు చెప్పాలని సూచించారు. పట్టణ పరిధిలోని ఎకరా 6 సెంట్లు భూముల్లో దళితుల సామాజిక భవనం గ్రంథాలయం ఏర్పాటు చేయుటకు దళిత సంఘాల వినతి మేరకు నిధులు మంజూరు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయనవారించారు. శుక్రవారం నాడు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాసిల్దార్ డి ధర్మరాజుతో పాటు చీపురుపల్లి ఎస్సై ఎల్. దామోదర్ రావు పాల్గొనగా స్థానిక దళిత నాయకులు అద్దూరి రామకృష్ణ మంగళగిరి శ్రీనివాసరావు రేగాన రామారావు మహిళా ప్రతినిధులు సబ్బి సోనియా, తదితరులు పాల్గొని దళితుల పక్షాన న్యాయం చేయమని అధికారులకు కోరారు.

## కల్వర్టు పనులకు ఎమ్మెల్సీ శంకుస్థాపన



శృంగవరపుకోట,మే8, ప్రభాతవార్త.. మండలంలోని తిమిడి గ్రామంలో గంగిరెడ్డి కాలనీలో రెండు లక్షలతో కల్వర్టు, రామాలయం వద్ద లక్ష రూపాయలతో కాలువ పనులు సం బంధించి మండల పరిషత్ నిధులతో చేపట్ట నున్న నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరావు,వైస్ ఎంపీపీ సుధారాణి,తిమిడి మాజీ సర్పంచ్ త్రినాధమ్మ,ఎస్.కోట మాజీ సర్పంచ్ సంతోషికుమారి,ఎంపీటీసీ ధర్మారావు పలువురు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : కర్రోతు




భోగాపురం, మే 8, (ప్రభాత వార్త) : ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం మండలం లోని పోలిపల్లి గ్రామంలోని తన నివాసం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు ప్రధానంగా భూ సమస్యలు, సీసీ రోడ్లు, కాలువలు, విద్యుత్ సమస్యలతో పాటు గత ప్రభుత్వంలో రీ సర్వే వల్ల జరిగిన పొరపాట్లపై దరఖాస్తులు వచ్చాయని, అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ఉపాధి కోల్పోయిన బాధితులు తమ గోడును వెల్లబోసుకున్నారని, అర్హులైన ప్రతివారికి న్యాయం చేస్తామని, అలాగే నియోజకవర్గంలో సమస్యలపై అధికారంతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రూ.3.52 లక్షల ఆర్థిక సాయం అందజేత: వివిధ రకాల అనారోగ్య కారణాలతో వైద్యం చేయించుకున్న బాధితులకు అండగా నిలుస్తూ, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పూసపాటిరేగ, నెల్లిమర్ల, భోగాపురం మండలాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.3.52, 370ల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, టిడిపి నాయకులు మహంతి శంకర్రావు, లెంక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యువత జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి : చింతల



రామభద్రపురం, మే 8 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాల్లో యువత జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని తేదాపా రాష్ట్ర మాజీ కార్య నిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలోని శుక్రవారం యువతకు సొంత డబ్బులతో క్రికెట్ కిట్లను అందజేశారు వేసవికాలంలోనే ఆటలాడుతూ క్రికెట్లో మంచి పట్టు సాధించాలని ఆయన కోరారు నిరుపేదలైన క్రీడాకారులకు తన వంతు క్రీడ సామాగ్రి అందించి ఆదుకుంటానని ఆయన అన్నారు ప్రభుత్వం యువత మంచికి క్రీడాకారులుగా ఎదగడానికి పెద్దపీట వేస్తుందని ఆయన అన్నారు. సమావేశంలో మండల తెదేపా నాయకులు పెదిరెడ్ల మహేష్ నడిపెల్లి నాగేశ్వరరావు పూడి రామ నాయుడు ఎం కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు,

## బాల్య వివాహాల నివారణకు కృషిచేయాలి : సీడీపీవో



దత్తిరాజేరు మే 8 ప్రభాతవార్త బాల్య వివాహాలు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిడిపిఓ ఎం రాజేశ్వరి అన్నారు మండలంలోని మరణం గ్రామంలో కిషోర్ వికాసం సమ్మర్ క్యాంపియన్ ప్రోగ్రాం బాల్యబాల మీద స్కిల్ డెవలప్మెంట్ రక్తం శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం యువ గ్రూపు సఖి గ్రూపులతో ర్యాలీ చేపట్టమన్నారు జూన్ 11 వరకు రాసి సెలవులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా విద్య ఆరోగ్యం వృత్తి నైపుణ్యత తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన కలిగే నష్టాలు వివరించారు. చిన్న వయసులోనే వివాహాలు జరిగితే ఆరోగ్యపరంగా పుట్టబోయే పిల్లలు అనారోగ్యాలు గురవుతారని కిషోర్ బాలికలు రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు. సూపర్వైజర్ శకుంతల వన్ స్టాప్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## నిర్ణయాలు సమర్థవంతంగా అమలుచేయాలి : కలెక్టర్

విజయనగరం, మే 8, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో తీసుకున్న నిర్ణయాలను జిల్లాలో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు."అవేర్ (తిజూతిళిని) డేటా లేక్ వినియోగాన్ని పెంచుతూ, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా చేరవేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 58,289 సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తూ రాష్ట్రంలో నాలుగో స్థానం సాధించామని తెలిపారు. అలాగే డిజిటల్ సేవలపై 1,89,921 మందికి శిక్షణలు ఇచ్చి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచామని వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పీజీఆర్ఎస్ పరిష్కారాల్లో ప్రజల సంతృప్తి స్థాయి 94 శాతం రేటుతో రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల భావన పెంచేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌లో జిల్లా గత కలెక్టర్ల సదస్సుతో పోలిస్తే 71 శాతం నుంచి 75.3 శాతానికి పెరిగి రాష్ట్రంలో ఏడో స్థానం సాధించిందని, వృద్ధిరేటులో రెండో స్థానంలో నిలిచిందని కలెక్టర్ వివరించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ భవనాల వివరాల సేకరణకు పంచాయతీరాజ్ శాఖను నోడల్ ఏజెన్సీగా నియమిస్తున్నట్లు తెలిపారు. క్రీడలను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి పోటీల నిర్వహణకు సిద్ధం కావాలని సూచించారు. సంక్షేమ రంగంలో ఎంజేపీ పాఠశాలలకు భూముల గుర్తింపు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద జలధార, పశుగ్రాస అభివృద్ధి, పాఠశాలల ప్రహరీల నిర్మాణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గృహ నిర్మాణాల్లో ఆగస్టు నాటికి 50 శాతం, డిసెంబర్ నాటికి 100 శాతం లక్ష్యాలు పూర్తి చేయాలని సూచించారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, పీపీబీ పంపిణీని జూన్ నాటికి 90 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ తొలి దశను జూలై 31 నాటికి పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 22ఏ(1) కేసులను జూలై 15లోపు పరిష్కరించాలని తెలిపారు. రీసర్వే ప్రక్రియను మార్చి 2027 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, మైనింగ్ ఎన్ఓసీలను ఏడు రోజుల్లో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు.

09-05pg10exHMNWJQEKLV.qxd:09-05pg10exHMNWJQEKLV.qxd 1/1/02 6:42 AM Page 1



# ఐపీఎల్‌లో గేమ్ ఛేంజర్లు

# తెలుగు తేజాలు





**సన్‌రైజర్స్ హైదరాబాద్... పేరులోనే హైదరాబాద్ ఉన్నా పూర్తిగా ఓన్ చేసుకోలేని పరిస్థితి తెలుగు రాష్ట్రాలది. ఈ జట్టులో నితీష్ కుమార్ రెడ్డి ఒక్కడే తెలంగాణ వాడు. అలాగే పలువురు తెలుగు క్రికెటర్లు వివిధ జట్లకు ఆడుతూ సత్తా చాటుతున్నారు. వారిలో ముఖ్యులు హైదరాబాదీకు చెందిన తిలక్ వర్మ, మహ్మద్ సిరాజ్. ఇంకా కొందరు ప్లేయర్లు ఐపీఎల్‌లో ఉన్నా వారికి ఆ జట్ల తరుపున ఆడే ఛాన్స్ రావడం లేదు. వీరిలో కొందరు భారీ విలువ కలిగిన కాంట్రాక్టులను దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఈ ఆటగాళ్ల తమదైన ముద్ర వేస్తున్నారు.ఈ ఐపీఎల్ సీజన్‌లో తెలుగు తేజాలు గేమ్ ఛేంజర్లుగా అవిర్భవిస్తున్నారు.**

(వార్త క్రీడా విభాగం)

ఐపీఎల్‌లో తెలుగు కుర్రాళ్లు సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా నితీష్ కుమార్ రెడ్డి సూపర్ ఆల్‌రౌండర్‌గా మారాడు. నితీష్ (ఆంధ్ర)ను సన్‌రైజర్స్ హైదరాబాద్ 6 కోట్లకు అట్టిపెట్టుకుంది. దానికి తగినట్టే ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో కీలకంగా రాణిస్తూ జట్టుకు విజయాలు అందిస్తున్నాడు. రెండు విభాగాలకు బలం తీసుకొస్తున్న నితీష్ ఆల్‌రౌండర్ పదానికి అసలైన అర్థం చెబుతున్నాడు. హేమాహేమీలు ఉన్న ఈ జట్టులో నితీష్ ఓ గేమ్ ఛేంజర్‌గా మారి జట్టును విజయ తీరాల వైపు నడిపిస్తున్నాడు. ఈ సీజన్‌లో నితీష్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నిలకడైన ఆటతీరుతో ఆకట్టుకుంటున్నాడు. నితీష్ 10మ్యాచ్‌ల్లో 166.9 స్ట్రయిక్ రేట్‌తో 222 పరుగులు సాధించాడు. అందులో ఓ అర్ధసెంచరీ ఉంది. ఇక పవర్ ప్లేలో వికెట్లు అందిస్తున్నాడు. ఓ మ్యాచ్‌లో రెండు వికెట్లు సహా కీలక సమయాల్లో మొత్తం ఏడు వికెట్లు పడగొట్టాడు. ఓ మ్యాచ్‌కు నితీష్ దూరమైతే సన్‌రైజర్స్ బ్యాటింగ్ కుప్పకూలింది. ఇది ఒక్కటి చాలు ఆరెంజ్ ఆర్మీ టీమ్ మిడిల్ ఆర్డర్‌కు ఎంతటి మూలస్తంభంగా ఉన్నాడో చాటిచెప్పడానికి.

**సెంచరీ హీరో తిలక్**

నిలకడైన మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ అయిన తిలక్‌వర్మ(తెలంగాణ)ను ముంబై ఇండియన్స్ 8 కోట్లకు అట్టిపెట్టుకుంది. టీట్వంటీ ప్రపంచకప్ అందించడంలో తనదైన రోల్ పోషించిన తిలక్ వర్మ ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోతున్నాడు. గుజరాత్ టైటాన్స్‌పై సెంచరీతో ఆహ్మదాబాద్‌లో మెరిసి ముంబైకు ఒంటిచేత్తో విజయాన్ని అందించాడు. 50లోపే సగం వికెట్లు కోల్పోయిన ఆ మ్యాచ్‌లో 45 బంతుల్లోనే 8 ఫోర్లు, ఏడు సిక్స్‌లతో అదరగొట్టాడు. మరో మ్యాచ్‌లో చెన్నైపై 37 రన్స్ చేశాడు. ఈ రెండు మ్యాచ్‌లు మినహాయిస్తే తిలక్ మిగతా మ్యాచ్‌ల్లో తన స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించలేకపోయాడు. 2025 సీజన్‌లో343 రన్స్, 2024 సీజన్‌లో 416 రన్స్ సాధించాడు.



**హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ సిరాజ్**

టీమిండియాలో ఓపెనింగ్ బౌలరైన మహ్మద్ సిరాజ్(హైదరాబాద్)ను 12.25 కోట్లకు గుజరాత్ టైటాన్స్ అట్టిపెట్టుకుంది. గుజరాత్ టీమ్ నమ్మకాన్ని నిలబెట్టేలా సిరాజ్ బౌలింగ్‌లో చెలరేగుతున్నాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో బ్యాట్స్‌మెన్ గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాడు. జెట్ స్పీడ్‌తో తీసుకువచ్చే సిరాజ్ ఇన్ స్వింగ్, అవుట్ స్వింగ్, యార్కర్లను ఆడడం బ్యాట్స్‌మెన్‌కు కష్టతరంగా మారుతోంది. ఆరంభంలోనే గుజరాత్‌కు వికెట్ పడగొడుతూ బ్రేక్ త్రూలు అందిస్తున్న సిరాజ్.. ఇప్పటివరకు పది మ్యాచ్‌ల్లో 8 ఎకానమీతో 11 వికెట్లు పడగొట్టాడు. గత సీజన్‌లో గుజరాత్‌కే ఆడిన సిరాజ్ 16 వికెట్లు తీసుకుని ప్లే ఆఫ్‌కు చేర్చాడు. అంతకుముందు ఆర్సీబీకి ఆడాడు.

**ఛాన్స్ దక్కని తెలుగు ప్లేయర్లు**

ఈ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పలువురు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్లేయర్లు ఆయా జట్లలో ఉన్నా ఆడే ఛాన్స్ రావడం లేదు. అందులో సత్యనారాయణ రాజు(ఆంధ్ర) గత ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్‌కు 30 లక్షల బేస్ ప్రైస్‌కు వెళ్లాడు. ఓ రెండు మ్యాచ్‌ల్లో ఆడే అవకాశం వచ్చినా పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. రెండు మ్యాచ్‌ల్లో ఒకే ఒక వికెట్ తీసుకున్నాడు. ఈసారి అయితే తుది జట్టులో ఆడే అవకాశమే రాలేదు. షేక్ రషీద్(ఆంధ్ర) సీఎస్‌కే జట్టులో ఉన్నాడు. 2025 సీజన్‌లో అయిదు మ్యాచ్‌లు ఆడాడు. మొత్తం 71 పరుగులు చేశాడు. ఈసారి రషీద్‌కు ఆడే ఛాన్స్ రాలేదు. ఇక పైల అవినాష్ (ఆంధ్ర)ను పంజాబ్ కింగ్స్ ఎంపిక చేసుకుంది. త్రిపుర్ణ విజయ్(ఆంధ్ర)ఢిల్లీ క్యాపిటల్స్‌తో కాంట్రాక్టును దక్కించుకున్నాడు. ఎర్ర పృథ్వీరాజ్ (ఆంధ్ర)ను ఈ సీజన్ కోసం గుజరాత్ టైటాన్స్ 30 లక్షలకు కొనుగోలు చేసింది. పేరాల అమన్ రావు (తెలంగాణ)తో 2026 సీజన్ కోసం రాజస్థాన్ రాయల్స్ 30 లక్షలకు ఒప్పందం చేసుకుంది. వీరెవరికి ఆడే అవకాశం రాలేదు.



## అపోలో స్పోర్ట్స్ ఇంజురీస్ సెంటర్ ప్రారంభం

**హైదరాబాద్, మే 8(క్రీడా ప్రతినిధి):** క్రీడా గాయాల చికిత్స కోసం అత్యాధునిక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను అపోలో హాస్పిటల్స్ ప్రారంభించింది. ప్రొఫెషనల్ క్రీడాకారులు మాత్రమే కాకుండా ఫిటనెస్‌పై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ క్రీడా గాయాల చికిత్సను సమగ్రంగా అందించేందుకు ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఒకే చోట అడ్వాన్స్‌డ్ డయాగ్నస్టిక్, శస్త్రచికిత్స, రీహాబిలిటేషన్ సేవలను అందించే విధంగా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు సభ్యులు కొత్తగా ప్రారంభించిన స్పోర్ట్స్ ఇంజూరీస్ సెంటర్‌ను సందర్శించారు. కెప్టెన్ పాట్ కమిన్స్‌తో పాటు ప్రజుల్ హింగే, సాకిబ్ హుస్సేన్‌కు ఈ కేంద్రంలోని అత్యాధునిక సదుపాయాలు, చికిత్సా విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆటగాళ్లు మాట్లాడుతూ.. క్రీడాకారుల రికవరీ, పనితీరును మెరుగుపరచడంలో ఈ సదుపాయాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

## ఫైనల్లో భారత్ ఆర్చర్లు

**షాంఘై:** భారత ఆర్చరీ మహిళల టీమ్ సంచలనం సృష్టించింది.ప్రపంచకప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నమెంట్‌లో ఫైనల్లోకి దూసుకెళ్లింది. దీపిక కుమారి, అంకిత, కుంకుమ్‌లతో కూడిన భారత్.. ఒలింపిక్స్ స్వర్ణ విజేత దక్షిణ కొరియాను సెమీస్‌లో బోల్తా కొట్టించింది. 58-55, 56-56, 58-56 స్కోరుతో ఓడించి ఫైనల్లోకి దూసుకెళ్లింది.ఫైనల్లో చైనాతో భారత్ తలపడుతుంది. తొలి రౌండ్‌లో భారత్ 6-2(53-56, 57-54, 55-54, 55-51) స్కోరుతో ఉజ్బెకిస్తాన్ జట్టుపై, క్వార్టర్ ఫైనల్లో 5-4(53-54, 54-49, 58-56, 55-56, 28-25) స్కోరుతో వియత్నాం జట్టుపై విజయం సాధించింది. మరోవైపు పురుషుల రికర్వ్ టీమ్‌విభాగంలో ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, యశ్‌దీప్‌లతో కూడిన భారత జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. తొలి రౌండ్‌లో బై పొందిన భారత జట్టు రెండో రౌండ్‌లో 2-6 స్కోరుతో బంగ్లాదేశ్ జట్టు చేతిలో ఓడింది.

## సెంచరీతో చెలరేగిన ఫిన్

# కోల్‌కతా నాలుగో విక్టరీ



**ఢిల్లీ:** ఆరంభంలో వరుస ఓటములు పొందినా... ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ జైత్రయాత్ర కొనసాగిస్తోంది. మరుసగా నాలుగో విజయాన్ని అందుకుని ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ ఉంచిన 143 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేకేఆర్ 14.2 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి అందుకుంది. లక్ష్యచేధనలో రహానే(13), రఘువంశీ(1) రూపంలో తొందరగానే వికెట్లు కోల్పోయినా... కామెరూన్(27 బంతుల్లో 33) అండగా ఓపెనర్ అలెన్ ఫిన్ విరుచుకుపడ్డారు. ఢిల్లీ బౌలర్లపై చెలరేగుతూ కేవలం 47 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. అతని స్కోరులో 5 ఫోర్లు, పది సిక్స్‌లు ఉన్నాయి. అలాగే మూడో వికెట్‌కు 116పరుగులు జోడించి కోల్‌కతాకు విజయాన్ని అందించాడు. ఈ నాలుగో విక్టరీతో మొత్తం9పాయింట్లతో కోల్‌కతా తన స్థానాన్ని మెరుగుపర్చుకుంది.

టాస్ ఓడి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ ఇన్నింగ్స్‌కు ఓపెనర్లు రాహుల్(14 బంతుల్లో 23), నిస్సాంక(29 బంతుల్లో 50) అయిదు ఓవర్లలోనే 49 పరుగుల ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. ఈ దశలో రాహుల్‌ను కార్తీక్ త్యాగి బోల్తా కొట్టించాడు. ఆతర్వాత నుంచి వికెట్ల వేగం పుంజుకుంది. మరో ఎండ్‌లో నితీష్ రాణా(8)ను గ్రీన్, సమీజర్ రిజ్వీ(3)ను నరైన్ అవుట్ చేశారు.టాప్ ఆర్డర్ కుప్పకూలటంతో ఢిల్లీ పీకల్లోతు కష్టాల్లో పడింది.11వ ఓవర్లో హాఫ్ సెంచరీ చేసిన నిస్సాంక, ట్రిస్టన్ స్టబ్(2) వెంటవెంటనే అనుకుల్ రాయ్ అవుట్ చేసి మరింత దెబ్బతీశాడు. నిస్సాంక ఔటయ్యాక ఢిల్లీ పూర్తిగా ఢీలా పడిపోయింది. 15 ఓవర్లకు ఢిల్లీ స్కోర్ 5 వికెట్ల నష్టానికి 98 రన్స్ చేయగలిగింది. స్లాగ్ ఓవర్లలో అశుతోష్ (28 బంతుల్లో 39) దాటిగా ఆడడంతో ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 142 రన్స్ సాధించగలిగింది. ఢిల్లీ బౌలర్లలో అనుకుల్ రాయ్, కార్తీక్ త్యాగి రెండేసి వికెట్లు తీసుకున్నారు. వైభవ్ అరోరా, సునీల్ నరైన్, క్యామెరాన్ గ్రీన్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో ఢిల్లీ ప్లేఆఫ్ ఆశలు మరింత క్లిష్టంగా మారాయి. 11 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో ఉంది. మరోవైపు కోల్‌కతా నైట్‌రైడర్స్ ప్లే ఆఫ్ రేసులోకి దూసుకొచ్చింది. ఇంకా నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కనీసం మూడు మ్యాచ్‌ల్లో నెగ్గినా ప్లే ఆఫ్ ఛాన్సెస్ ఉంటాయి.

# వారాంతంలో నష్టాల్లో సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, మే 8:** దేశీయ మార్కెట్లు వారాంతంలో నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో ఇరాన్ అమెరికా మధ్య ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమనడంతో భారత మార్కెట్లపై ప్రతికూల ప్రభావం పడింది. దేశీయ సూచీలు నష్టాల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అలాగే నాలుగో త్రైమాసిక ఫలితాల ప్రకటనలకు ముందు ఇన్వెస్టర్లు అమ్మకాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఎస్‌బీఐ సహా కీలక బ్యాంకింగ్ షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు ఇచ్చాయి. ఈరోజు ఉదయం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్ 77,631 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది.

ఒక దశలో సూచీలు స్వల్ప లాభాల్లో కదలాడాయి. ఆ తర్వాత పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం వంటి వార్తలతో నష్టాల్లోకి జారుకున్నాయి. నాలుగో త్రైమాసిక ఫలితాల్లో కంపెనీలు అంచనాలను అందుకోలేవన్న సంకేతాలూ ఇన్వెస్టర్లను అప్రమత్తం చేయడంతో చివరకు సెన్సెక్స్ 516 పాయింట్ల మేర నష్టపోయింది. దీంతో సెన్సెక్స్ 77,328 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 150 పాయింట్లు నష్టపోయి 24,176 వద్ద ముగిసింది. ఇక డాలర్ తో రూపాయి మారకం విలువ కాస్త కోలుకుని 94.47 వద్ద ట్రేడ్ అయింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 50 ఇండెక్స్‌లో టైటాన్ కంపెనీ, అపోలో హాస్పిటల్, ఏషియన్ పెయింట్స్, టాటా న్యూమర్ ప్రోడక్ట్స్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభపడ్డాయి. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగంలోని స్టాక్స్ నష్టాలతో ముగిసాయి. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లుభారీగా నష్టపోయింది. 6.66 శాతం మేర నష్టంతో రూ.1019 వద్ద ముగిసింది. ఆ తర్వాత కోల్ ఇండియా స్టాక్ 2.20 శాతం పడిపోయి రూ.456 వద్ద ముగిసింది. బ్యాంకింగ్ రంగంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.91 శాతం నష్టంతో రూ.780 వద్ద ముగియగా యాక్సిస్ బ్యాంక్ స్టాక్ 1.89 శాతం నష్టంతో రూ. 1268 వద్ద స్థిరపడింది. బజాజ్ ఫైనాన్స్ షేరు 1.79 శాతం పడిపోయి రూ.955 వద్ద స్థిరపడింది.

బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.05శాతందిగజారింది. అదే స్మాల్‌క్యాప్‌సూచీ 0.15శాతం పెరిగింది. బిఎస్ఇలో 2608 కంపెనీలు పెరిగితే 2148 షేర్లు క్షీణించాయి. 206 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ రూ.1,52,757కిచేరింది. పదేళ్ల అమెరికా బాండ్లు 4.368శాతం ఏట్‌తో ఉన్నాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురుజులై సెటిల్‌మెంట్ల ధరలు 0.57 సెంట్లుపెరిగి బ్యారెల్‌కు 100.63 డాలర్లుగా కొనసాగింది.

## రూ.800 కోట్లకు తగ్గిన స్విగ్గీ నష్టాలు



**ముంబయి, మే 8:** ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ నాలుగో త్రైమాసికంలో కొంతవరకూ నష్టాలను తగ్గించుకోగలిగింది. గత ఏడాది ఇదే కాలంలోరూ.1081 కోట్లు ఉన్న నష్టాలు ఈఏడాది రూ.800 కోట్లకు తగ్గాయి. క్విక్ కామర్స్ విభాగంలో మంచి వృద్ధి ఉందని, ఇన్‌స్టామార్ట్ కూడా నష్టాల తగ్గింపులోకీలకంగా పనిచేసిందన్నాఉ. మొత్తం రాబడులు రూ.6383 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదేకాలంలో కేవలం రూ.4410 కోట్లు మాత్రమే ఆర్జించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ నికరంగా రూ.6148 కోట్లు రాబడులు ఆర్జించింది. 2025లో మొత్తం నష్టం 3117కోట్లు వస్తే మొత్తం పూర్తి సంవత్సరానికి 2026లో 4154 కోట్లు చవిచూసింది.పూర్తికాలానికి గాను రాబడులు రూ.23,053 కోట్లు ఉంది. అదే గత ఏడాదిచూస్తే కేవలం రూ.15,227 కోట్లవరకూ ఉంటుంది. తమ ఫుడ్‌డెలివరీ బిజినెస్ 15 త్రైమాసికాల్లో అత్యధికంగా వృద్ధిని నమోదుచేసింది. స్థూల ఆర్డర్ విలువలు 22.6శాతం వార్షికవృద్ధితో ఉందని, ఎబిడిటా కూడా 39.8శాతంపెరిగి రూ.297 కోట్లకు చేరిందని వివరించింది. స్థూల ఆర్డర్ విలువలు రూ.7881 కోట్లు వరకూ ఉన్నట్లు తెలిపింది. కంపెనీ నెలవారీ కస్టమర్లు 27.2శాతంపెరిగి 25.2 మిలియన్లకు చేరిందని వివరించింది. గడచిన నాలుగేళ్లతోపోలిస్తే ఫుడ్ డెలివరీ భారీ వృద్ధిని నమోదుచేసిందని కంపెనీ ఎండి సిఇఒ శ్రీహర్ష మాజేటి వెల్లడించారు.2027లో కూడా కంపెనీ నష్టాలు మరింతగా తగ్గి లాభాల్లోకి రాగలమని త్రైమాసికం వారీగా వృద్ధినమోదవుతుందని, కొత్త ఆర్డర్లు, కస్టమర్లు కూడా పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థిక ఫలితాల్లో బ్రేక్‌ఈవెన్ సాధిస్తామన్నారు.

## ఎస్‌బిఐ నికరలాభం 19,864 కోట్లు




**ముంబయి, మే 8:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ నాలుగో త్రైమాసికంలో ఏకీకృత నికరలాభం రూ.19684 కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. రానిబాకీల్లో భారీగా తగ్గుదల నమోదు చేయడంవల్లనే నికర లాభాలు పెరిగాయి. గత ఏడాది ఇదేకాలంలో రూ. 18,643కోట్లు లాభాలు ఆర్జిస్తే ఈ ఏడాది 5.6శాతం పెరిగాయి. మొత్తం రాబడులు మాత్రం కొంతమేర తగ్గాయి. రూ.1,40,412 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో రూ.1,43,876కోట్లు అని ప్రకటించింది. ఈత్రైమాసికంలో బ్యాంకు వడ్డీ రూపేణా రాబడులు రూ.1,23,098కోట్లు ఆర్జించిందని తెలిపింది. అలాగే ఏడాది క్రితం ఇదేకాలంలో రూ.1,19,666కోట్లు ఆర్జించింది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.49 శాతానికి తగ్గాయి. అలాగేనికర నిరర్థక ఆస్తులు కూడా మొత్తం అడ్వాన్సుల్లో 0.47నుంచి 0.39శాతానికి తగ్గాయి. ఎస్‌బిఐ పూర్తి ఆర్థికసంవత్సరానికి గాను లాభాల్లో 13శాతం వృద్ధిని నమోదుచేసింది. రూ.70,901 కోట్ల నుంచి రూ.80,032 కోట్లకు పెంచుకోగలిగింది. నికర లాభాలు పెరగడంతో బ్యాంకుప్రతివాటాకు రూ.17.35 చొప్పున డివిడెండ్‌ప్రకటించింది. ప్రతి ఒక రూపాయి ముఖవిలువ ఉన్న షేరుకు ఈ డివిడెండ్ వర్తిస్తుంది. అర్హత కలిగిన వాటాదారులకు ఈ డివిడెండ్ ఈనెల 16 నుంచి అందుతుంది. డివిడెండ్ చెల్లింపు తేదీని మాత్రం జూన్ నాల్గవ తేదీగా ప్రకటించింది. నికరలాభాలు పెరిగినప్పటికీ బ్యాంకు షేర్లు ఆరుశాతం దిగువన అంటే రూ.1027.5గా బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. బ్యాంకు రిటైల్, వ్యక్తిగత రుణాలు, బంగారం తనఖా రుణాల్లో అడ్వాన్సులు భారీగా కేటాయించినట్లుప్రకటించింది. ఎంఎస్ఎంఇ రంగానికి కూడా రూ.80 వేల కోట్లకుపైగా రుణపరపతి అందించినట్లు ప్రకటించింది. కేంద్రం ప్రకటించిన రుణపరపతి హామీ పథకం కింద 40శాతం ఎంఎస్ఎంఇలు ఇప్పటివరకూ లబ్ధిపొందేందుకు అర్హత సాధించాయని కూడా తెలిపింది.

## ఎంఎస్ఎంఇ రంగానికి ఎస్‌బిఐ

# 80వేల కోట్ల రుణపరపతి



**ముంబయి, మే 8:** పశ్చిమాసియా ఉద్రిక్తతల్లో దెబ్బతిన్న సూక్ష్మచిన్నమధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంకు రూ.75 వేలనుంచి 80వేల కోట్లవరకూ రుణపరపతిని అందించినట్లు బ్యాంకు ఛైర్మన్ సిఎష్ షెట్టి తెలిపారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన అత్యవసర రుణలైన్ గ్యారంటీ స్కీం 5.0 కింద ఈ సాయం అందుకున్నట్లు శెట్టి తెలిపారు. ఈ రుణాలకు ఎగువపరిమితి కూడా ఉందని చెపుతూ సుమారు 30 నుంచి 40శాతం మంది ఈ స్కీం ఇప్పటివరకూ వినియోగించుకున్నట్లు తెలిపారు. తమ రికార్డుల ప్రకారం అర్హులైన ఎంఎస్ఎంఇ యజమానులకు ఇసిఎల్‌జిఎస్ 5.0 ప్రకారం రుణపరపతి అందుతుందని అన్నారు. సుమారు 80 వేల కోట్లు ఈ సాయం పొందవచ్చని అంచనావేసిన సిఎస్‌శెట్టి ప్రభుత్వం 2.55 లక్షలకోట్లుగా ఈ స్కీం పరిధిని నిర్ణయించిందన్నారు. అయితే బ్యాంకు మాత్రం 30 నుంచి 40శాతం ఎంఎస్ఎంఇలు మాత్రమే ఈసౌకర్యం వినియోగించుకుంటాయన్నారు.ఇండియన్ బ్యాంక్స్ అసోసియషన్‌కు ఛైర్‌పర్సన్‌కూడా అయిన శెట్టి ఈ స్కీం అమలుకోసం బ్యాంకర్లు, ప్రభుత్వ సంస్థలు వివిధ ఏజెన్సీలను సమన్వయం చేసుకుంటూ ముందుకువెళుతున్నాయన్నారు. ఎఐ, మైథోస్ వంటి వాటి రిస్కులను కూడా అధిగమించే ప్రణాళికలపై శెట్టి బ్యాంకర్లతో భేటీ అయ్యారు. రిటైల్ విభాగంలో రుణాల వృద్ధి ఉందని, హోమ్‌లోన్, వ్యక్తిగత రుణాలు, బంగారం రుణాల్లో కూడా వృద్ధి ఉందన్నారు. 2027 ఆర్థిక సంవత్సరంలో కూడా ఈదే తీరు ఉంటుందని, 13-15 శాతం వార్షిక రుణవృదిద ఉంటుందని ఆయన తెలిపారు. బంగారం ధరలు పెరుగుతుండటంతో రుణగ్రస్తులు ఎక్కువ విలువలతో రుణాలు పొందుతున్నారని,బంగారం తనఖారుణాలకు ఎక్కువ గిరాకీ ఉందన్నారు. డిపాజిట్లు కూడా 2027లో 11నుంచి 12శాతంపెంచే లక్ష్యంతో ఉన్నా మన్నారు. నికరవడ్డీ మార్జిన్‌కూడా కొత్త ఏడాదిలో 3శాతంగావృద్ధినమోదవుతుందన్నారు.



## భారత్‌లో అడోబ్ కొత్త కార్యాలయం

**ముంబయి, మే 8:** అమెరికన్ సాఫ్ట్‌వేర్ సంస్థ అడోబ్ భారత్‌లో కార్యకలాపాలను విస్తరించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఆవిష్కరణలపై దృష్టి సారిస్తున్న ఈ టెక్ దిగ్గజం, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో శుక్రవారం కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. నోయిడా సెక్టార్ 129లో ఏర్పాటు చేసిన ఈ కొత్త ఆఫీసు, భారత్‌లో అడోబ్‌కు ఏడో కార్యాలయం కాగా, ఉత్తరప్రదేశ్‌లో మూడోది.ప్రస్తుతం ఈ క్యాంపస్‌లో ఇంజినీరింగ్, కస్టమర్ విభాగాలకు చెందిన 700 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నట్లు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఏఐ టెక్నాలజీ ప్రపంచాన్ని మారుస్తున్న ఈ తరుణంలో, ఆవిష్కరణలను పునర్నిర్వచించడంలో అడోబ్ ముందుంది. భారత్ నుంచి ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న మా లక్ష్యంలో ఈ కొత్త ఆఫీస్ ప్రారంభం ఒక ముఖ్యమైన మైలురాయి అని అడోబ్ ఇండియా కంట్రీ మేనేజర్ అభిగ్యాన్ మోదీ తెలిపారు. మారుతున్న టెక్నాలజీ రంగంలో ఉద్యోగులు మరింత సమర్థవంతంగా కలిసి పనిచేసేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుందని అడోబ్ ఇండియా ఎంప్లాయీ ఎక్స్‌పీరియన్స్ హెడ్ స్వాతి రుస్తాగీ అన్నారు. 1997లో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన అడోబ్‌కు,ప్రస్తుతం దేశవ్యాప్తంగా 8వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.అమెరికా తర్వాత అత్యధిక ఉద్యోగులున్న దేశం భారత్ కావడం విశేషం.కంపెనీ గ్లోబల్ ఇన్నొవేషన్‌లో మూడింట ఒక వంతు వాటా భారత్ నుంచే వస్తోంది. ఏఐ నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఫైర్‌ఫ్లై, ఫొటోషాప్ వంటి టూల్స్‌ను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నట్లు అడోబ్ ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించింది.

## ఎఐ క్లౌడ్‌షేర్‌లో 1100 మందికి ఉద్వాసన

**న్యూఢిల్లీ,మే 8:** సైబర్ సెక్యూరిటీ సంస్థ క్లౌడ్‌ఫ్లేర్ సంచలన నిర్ణయం తీసుకుంది. "ఏజెంటెక్ ఏఐ" యుగానికి సిద్ధమయ్యే క్రమంలో భాగంగా, ప్రపంచవ్యాప్తంగా 1,100 మందికి పైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇది కంపెనీ మొత్తం సిబ్బందిలో 20 శాతానికి సమానం. కంపెనీ మొదటి త్రైమాసిక ఆదాయ వివరాలు వెల్లడించిన అనంతరం, ఉద్యోగులకు ఈ విషయం తెలియజేసింది. ఇది ఖర్చుల నియంత్రణ కోసం తీసుకున్న నిర్ణయం కాదని, ఏఐ యుగంలో కంపెనీని పునర్నిర్మించేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు క్లౌడ్‌ఫ్లేర్ సహ వ్యవస్థాపకులు మాథ్యూ ప్రిన్స్, మిషెల్ జాట్లిన్ ఉద్యోగులకు పంపిన మెమోలో స్పష్టం చేశారు. గత మూడు నెలల్లోనే కంపెనీలో ఏఐ వినియోగం 600 శాతానికి పైగా పెరిగిందని వారు తెలిపారు. ఇంజినీరింగ్, హెచ్‌ఆర్, ఫైనాన్స్‌తో సహా అన్ని విభాగాల్లో వేలకొద్దీ ఏఐ ఏజెంట్ సెషన్లు నడుస్తున్నాయని, అందుకే కంపెనీ నిర్మాణాన్ని మార్చాల్సి వస్తోందని వివరించారు. ప్రస్తుతానికి ఈ తొలగింపుల ప్రక్రియ ఒక్కసారికే పరిమితమని, భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి కోతలు ఉండవని యాజమాన్యం హామీ ఇచ్చింది. పదే పదే చిన్న కోతలు విధించడం వల్ల ఉద్యోగుల్లో అనిశ్చితి నెలకొంటుందని, అందుకే ఒకేసారి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.